
# నల్లగొండ వార్త



నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం 20, మే 2025 16 పేజీలు


# పుష్కర స్నానంతో.. పుణ్యం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఏడు డిపోల నుండి ప్రత్యేక బస్సులు

భారతదేశంలో 12 ముఖ్యమైన నదులు

12 ఏళ్లకు ఒకసారి పుష్కరాలు

బృహస్పతి ఆయా రాశులలో ప్రవేశించినప్పుడు రానున్న పుష్కరాలు

ప్రత్యేక బస్సుల సౌకర్యాన్ని వినియోగించుకోవాలంటున్న ఆర్టీసీ అధికారులు

**ప్రభాత వార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** జలం ప్రాణకోటి సమస్తం మనుగడకు ఆధారం. జలం పుట్టిన తర్వాతే జీవకోటి ఉద్భవించింది. జల ఆధారాల వెంటనే మొదటగా నాగరికత విస్తరించింది. జలాన్ని దేవత రూపాల నిచ్చి తల్లిగా ఆరాధించటం హిందూ సాంప్రదాయం. నది స్నానాలు, కోనేటి స్నానాలు, సముద్ర స్నానాలు, మంగళ స్నానాలు అనేవి హిందూ సాంప్రదా యం నీటితో ముడిపడి ఉంది. తీర్థయాత్రలు పుణ్యక్షేత్రాల దర్శనాలు నీటితో ముడిపడి ఉన్నాయి. శ్రాద్ధ కర్మలు పిండ ప్రదానాలు తర్పణాలు జలంతోనే ముడిపడి ఉన్నాయి. నదీ తీరంలో పితృ కర్మలాచరించడం మోక్షదాయకమని పెద్దలు చెప్తుంటారు. పితరులను ఉద్ధరించడానికి భాగీరథుడు గంగానదిని భూమిపైకి తీసుకువచ్చాడని పురాణాలు చెబుతున్నాయి.

నది స్నానాలలో పుష్కర స్నానము పుణ్యప్రదమని హిందువుల విశ్వాసం. తైతరియా ఉపనిషత్తు బ్రహ్మ నుండి ఆకాశం, ఆకాశము నుండి వాయువు, వాయువు నుండి జలం, జలం నుండి భూమి, భూమి నుండి ఔషధలు, ఔషధల నుండి అన్నం, అన్నం నుండి జీవుడు పుట్టాయని వివరిస్తుంది. ఈ విధంగా జీవరాశులకు ప్రధానమైన జలం స్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు అని అంటారు.

## సరస్వతి పుష్కరాలకు తరలుతున్న ప్రజలు



2లో..



# పదేండ్ల బీజేపీ పాలనలో.. పేదలకు ఒరిగిందేమీ లేదు

ఒకే ఎన్నిక విధానం నిరంకుశమైనది

సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

**భువనగిరి రూరల్ మే 19 ప్రభాతవార్త**

బీజేపీ నిరంకుశ విధానం విడనాడి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సాధన స్కూలులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతీ విషయం లో నియంతృత్వ వైఖరి అవలంబిస్తుందని అన్నారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో ఆదివారం హైదరాబాద్ లో అవగాహన సభ పెట్టారని దానికి కేంద్ర మంత్రి ఆన్లైన్‌లో హాజరయ్యారని అన్నారు. రాజరికపు పరిపాలన దిశగా బీజేపీ అడుగులేస్తోందని విమర్శించారు. ఒకే దేశం ఒకే ఎన్నిక అంశం పై జరిగే నష్టాన్ని ఆయనవెళ్ళడించారు.



# మింగిన బియ్యాన్ని.. కక్కించాల్సిందే

విచారణ జరిపేందుకు రంగంలోకి దిగిన సివిల్ సప్లై శాఖ మేనేజర్

తొవ్విన కొద్ది వెలుగులోకి బియ్యం నిల్వల అక్రమాలు

అక్రమార్కుల గుండెల్లో పరుగెడుతున్న రైళ్లు

శాఖా పరమైన చర్యలకు సిఫార్సు

సస్పెన్షన్ వేటుకు రంగం సిద్ధం

## స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిన జిల్లా కలెక్టర్

**భువనగిరి, ప్రభాతవార్త**

అధికారుల కళ్లు కప్పి సివిల్ సప్లై గోదాంలోనే బియ్యాన్ని మింగిన అక్రమార్కుల నుంచి కక్కించాల్సిందేనని జిల్లా కలెక్టర్ వి.హన్మంతరావు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు విశ్వసనీయంగా తెలిసింది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని 17 మండలాల్లో 421 గ్రామ పంచాయతీల్లో గల 515 రేషన్ షాపులకు రేషన్ బియ్యంను భువనగిరి, ఆలేరు, మోత్కూరు, రామన్నపేట, చౌటుప్పల్ ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా ప్రభుత్వం సరఫరా చేస్తుంది. ఇట్టి బియ్యాన్ని జిల్లా పరిధిలో ఐదు ఎంఎల్ఎస్ పాయింట్ల ద్వారా రేషన్ బియ్యంను రేషన్ షాపులకు ఎగుమతి సాగిస్తుంది. స్టేజ్-1 కాంట్రాక్టర్ నుంచి ఎంఎల్ఎస్ పాయింట్లకు దిగుమతి చేసుకునే రేషన్ బియ్యం నిల్వలను

# పుష్కర స్నానంతో పుణ్యం

(మొదటి పేజీ తరువాయి..)

12 సంవత్సరాలకు ఒకసారి పుష్కరాలు వస్తాయి. ప్రస్తుతము జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరంలో సరస్వతీ పుష్కరాలు జరుగుతున్నాయి. భక్తులు పెద్ద సంఖ్యలో పుష్కరాలకు తరలి వెళ్తున్నారు. గంగానది, నర్మదా నది, సరస్వతీ నది, యమునా నది, గోదావరి నది, కృష్ణానది, కావేరి నది, భీమా నది, పుష్కర వాహిని, రాద్యసాగనది, తుంగభద్రా నది, సింధూ నది, ప్రాణహిత నది లలో 12 సంవత్సరాలకు ఒకసారి పుష్కరాలు వస్తాయి. పుష్కర స్నానము ఆచరిస్తే ఎంతో పుణ్య ఫలితము వస్తుందని హిందువుల నమ్మకం. భారతదేశంలో 12 ముఖ్యమైన నదులకు 12 సంవత్సరాలకు ఒకసారి పుష్కరాలు వస్తాయి. బృహస్పతి ఆయా రాశులలో ప్రవేశించినప్పుడు ఆయా నదులకు పుష్కరాలు వస్తాయి. పుష్కర కాలము సాధారణంగా ఒక సంవత్సరం పాటు ఉంటుంది. పుష్కర కాలంలోనే మొదటి 12 రోజులను ఆది పుష్కరమని చివరి 12 రోజులను అంత్య పుష్కరమని అంటారు. మొదటి, చివరి 12 రోజులు మరింత ప్రత్యేకమైనవి. ఈ నేపథ్యంలోనే తెలంగాణ రాష్ట్రంలోని కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున భక్తులు వెళ్లి వస్తున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు బస్సు డిపోల నుండి పుష్కరాలకు భక్తులు వెళ్లేందుకు గాను ఆర్టీసీ అధికారులు బస్సు సౌకర్యము కల్పించారు. ఈనెల 15 నుంచి 26 వరకు కాళేశ్వరం పుష్కరాలు నిర్వహిస్తున్నందున ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు ఆర్టీసీ అధికారులు తెలిపారు. భక్తుల, ప్రయాణికుల సౌకర్యార్థము ఈ ఈనెల 18 నుండి బస్సులను నడుపుతున్నట్లు పేర్కొన్నారు. నల్లగొండ డిపో డీలక్స్ బస్సు కు పెద్దలకు వెయ్యి రూపాయలు, పిల్లలకు 600 రూపాయలు బస్సు చార్జీ నిర్ణయించారు. మిర్యాలగూడ డిపో సూపర్ లగ్జరీ బస్సులకు పెద్దలకు 1500 రూపాయలు, పిల్లలకు ఎనిమిది వందల రూపాయలు బస్సు చార్జీ నిర్ణయించారు. దేవరకొండ డిపో డీలక్స్ బస్సు కు పెద్దలకు 1500 రూపాయలు పిల్లలకు 800 రూపాయలు బస్సు చార్జింగ్ నిర్ణయించారు. సూర్యాపేట డిపో డీలక్స్ బస్సు కు పెద్దలకు 1100 రూపాయలు పిల్లలకు 600 రూపాయలు చార్జింగ్ నిర్ణయించారు. కోదాడ డిపో సూపర్ లగ్జరీ బస్సుకు పెద్దలకు 1200 రూపాయలు పిల్లలకు 700 రూపాయలు బస్సు చార్జి నిర్ణయించారు. యాదగిరిగుట్ట డిపో ఎక్స్ప్రెస్ బస్సు కు పెద్దలకు 900 రూపాయలు పిల్లలకు 500 రూపాయలు చార్జి నిర్ణయించారు. నార్కెట్ పల్లి బస్సు డిపో డీలక్స్ కు పెద్దలకు 1000 రూపాయలు పిల్లలకు 600 రూపాయలు చార్జి నిర్ణయించారు. ఈ మేరకు ఫోన్ నెంబర్స్ కూడా అందుబాటులో ఉంచారు. ఆయా డిపోలకు ఫోన్ చేసి టికెట్స్ బుక్ చేసుకోవచ్చు. అంతేకాకుండా పుష్కర స్నానాలకు ఆర్టీసీ బస్సుల్లో వెళ్లే ప్రయాణికులు ఇతర పుణ్యక్షేత్రాలు సందర్శించేలా అధికారులు ప్రణాళికలను రూపొందించి అందుకు అనుగుణంగా బస్సులు నడుపుతున్నారు. ఆర్టీసీ బస్సుల్లో వెళ్లేవారు సరస్వతి పుష్కర స్నానం తో పాటు కాళేశ్వరం, ముక్తేశ్వర స్వామి దర్శనం రామప్ప వేయి స్తంభాల, భద్రకాళి ఆలయాలను దర్శించుకోవచ్చు. 30 మంది ప్రయాణికులు ఉంటే ఒక ప్రత్యేక బస్సును నడుపుతున్నారు. ఎక్కువగా ఉంటే రెండో బస్సు కూడా ఏర్పాటు చేస్తున్నారు. అద్దె ప్రాతిపదికన కూడా బస్సులను పంపనున్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని ఏడు డిపోల నుండి ప్రయాణికులు కోరిన మీదట బస్సులను నడుపుతున్నారు. ప్రయాణికుల సంఖ్య ఎక్కువగా ఉంటే అవసరమైతే ఒక్కొక్క డిపో నుంచి రెండు నుంచి మూడు బస్సులను సైతం నడుపుతున్నారు. ప్రయాణికుల రద్దీబట్టి బస్సుల సంఖ్య పెంచుతున్నారు. ప్రయాణికులు సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆర్టీసీ అధికారులు కోరుతున్నారు. 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే పుష్కరాలు కావడంతో తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల ప్రజలు సరస్వతి పుష్కరాలకు వెళ్లి స్నానాలను ఆచరించి భక్తి భావాన్ని చాటుకోవడంతోపాటు పుణ్య ఫలితాలను పొందుతున్నారు.



# పది ఏండ్ల బిజెపి పాలనలో పేదలకు ఒరిగిందేమీ లేదు

(మొదటి పేజీ తరువాయి..)

పహల్గాం ఉగ్రదాడి విషయం లో బీజేపీ విధానం తానే పాలక వర్గం, తానే ప్రతిపక్షంగా వ్యవహరిస్తున్న తీరును ఆయన ఎండగట్టారు. ఉగ్రదాడీ విషయంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాల్సిన సమయంలో ప్రతిపక్ష కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్ లాంటి పార్టీల నుండి హాజరయ్యే ప్రతినిధులను బీజేపీ నిర్ణయిస్తుండం ఏంటని వారు ప్రశ్నించారు. బీజేపీ సర్కారు వైఫల్యం కారణంగానే ఉగ్ర దాడి జరిగిందని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రాల ప్రజల ఆరోగ్య ప్రయోజనాలు కాపాడే ఎయిమ్స్ లో సరైన వసతులు లేవని బీబీనగర్ ఎయిమ్స్ ను ఆయన స్వయానా సందర్శించినట్లు తెలియజేసారు. శానిటేషన్ రోగులకు సౌకర్యాలు కల్పించడంలో విఫలం అయ్యారని స్థానిక కేంద్ర మంత్రులు ఎయిమ్స్ ను పట్టించుకోక పోవడం విచారకరం అన్నారు. ఈ మీడియా సమావేశంలో సీపీఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎస్ వీరయ్య, మాజీ ఎమ్మెల్సీ చేరుపల్లి సీతారాములు సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను.. క్షుణ్ణంగా పరిశీలించాలి

ప్రభాతవార్త, నడిగూడెం, (సూర్యాపేట)

ప్రజావాణిలో వచ్చే ప్రతి దరఖాస్తు క్షుణ్ణంగా పరిశీలించి ఖచ్చితమైన సమాధానం అర్జీదారులకి తెలపాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి లో జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొని ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తుల పై అధికారులు ఒక కార్యాచరణ రూపొందించుకొని ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలకి సంబంధించిన భూముల వివరాలను రెవిన్యూ రికార్డులలో తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని అధికారులకి సూచించారు. మే 22 నుండి 29 వరకు ప్రతి రోజు ఉదయం 9 :00 గంటల నుండి 12:00 గంటల వరకు ఇంటర్ మీడియేట్ మొదటి సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలు అలాగే ప్రతి రోజు మధ్యాహ్నం 2:30 గంటల నుండి సాయంత్రం 5:30 గంటల వరకు రెండవ సంవత్సరం సప్లమెంటరీ పరీక్షలను అధికారులు సమన్వయం చేసుకుంటూ పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు. సూర్యాపేట మండలంలో 8 పరీక్ష కేంద్రాలు, కోదాడ మండలంలో 5, హుజూర్ నగర్ లో 1, తిరుమలగిరి మండలం 1 , నడిగూడెం మండలం లో 1 , తుంగతుర్తి లో 1 , నేరేడు చర్ల మండలం లో 1, మఠంపల్లిలో 1, ఆత్మకూరు (ఎస్ )లో 1 మొత్తం జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో 8758 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలు వ్రాయనున్నట్లు తెలిపారు. పరీక్షలు జరిగే ప్రదేశంలో తహసీల్దార్ 144 సెక్షన్ విధించాలని, పరీక్ష కేంద్రాలకి దగ్గర్లో జిరాక్స్ సెంటర్ లు మూసి వేపించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్త్ ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖ అధికారులకి సూచించారు. ఆర్ టి సీ అధికారులు పరీక్ష కేంద్రాలకి ఒక గంట ముందుగానే విద్యార్థులు చేరుకునేలా బస్సులు ఏర్పాటు చేయాలని, వైద్య ఆరోగ్య శాఖ వారు ప్రతి సెంటర్ లో హెల్త్ క్యాంపు నిర్వహించాలని, విద్యుత్ నిరంతరాయంగా సరఫరా చేయాలని సూచించారు. విద్య సంస్థలకి వేసవి సెలవులు ఉన్నందున పాఠశాల ఆవరణ, టాయిలెట్స్ పరిశుభ్రం చేపించాలని, త్రాగునీటి వసతి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇంటర్ సప్లమెంటరీ పరీక్షలలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్ చేయకుండా పటిష్ఠంగా నిర్వహించాలని విద్యార్థులు బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఆకాంక్షించారు. ప్రజావాణి కార్యక్రమంలో భూ సమస్య లకి సంబంధించి 27 ధరఖాస్తులు జిల్లా సంక్షేమ అధికారికి 3 ధరఖాస్తులు, జిల్లా పౌర సరఫరాల అధికారికి 3 దరఖాస్తులు, మిగిలిన 30 అర్జీలు వివిధ శాఖలకి సంబంధించి వచ్చాయని మొత్తం 63 ధరఖాస్తులు వచ్చాయని అర్జీలను సంబంధిత అధికారులకి పరిష్కరించుట కొరకు పంపటం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో డి ఆర్ డి ఓ వివి అప్పారావు, డి ఐ ఈ ఓ భాను నాయక్, డి ఈ ఓ అశోక్, డి యం హెచ్ ఓ కోటాచలం, సిపిఓ కిషన్, సంక్షేమ అధికారులు శంకర్, దయానంద రాణి, శ్రీనివాస్ నాయక్, జగదీశ్వర్ రెడ్డి, పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సుపరిటెండెంట్లు సాయి గౌడ్, శ్రీలత రెడ్డి, వినోద్ కుమార్, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వాహనాల పన్నులు వెంటనే చెల్లించాలి

## వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం

**కొత్తగూడెం, మే 19 ప్రభాతవార్త:**

జిల్లాలో ఉన్న వాహనాలన్నిటికీ పన్నులు విధిగా చెల్లించాలని వరంగల్ డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం అన్నారు. సోమవారం కొత్తగూడెం రవాణా శాఖ కార్యాలయ పరిశీలనకు విచ్చేసిన వరంగల్ డిప్యూటీ రవాణా శాఖ కమిషనర్ పురుషోత్తం మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలు నిర్దేశిత సమయంలో విధిగా పన్నులు చెల్లించాలని లేనియెడల అపరాధ రుసుము విధిస్తామని తెలిపారు. ప్రైవేటు విద్యాసంస్థలు విద్యా సంవత్సరం ఆరంభం నాటికి బస్సుల ఫిట్నెస్ మరియు పన్నుల చెల్లింపులు పూర్తి చేయాలని తెలిపారు. మున్సిపల్ వాహనాలు విధిగా రోడ్డు పన్ను చెల్లించాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వ వాహనాలన్నింటికీ నిర్దేశిత సమయంలో పన్నులు చెల్లించుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి వెంకటరమణ, కొత్తగూడెం ఎం వి ఐ మనోహర్, ఎంవిఐ నిర్మలారెడ్డి, భద్రాచలం ఎం వి ఐ వెంకట పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మింగిన బియ్యాన్ని కక్కించాల్సిందే..

(మొదటి పేజీ తరువాయి..)


భారీ వ్యత్యాసాలు చూపుతూ రూ.లక్షలు విలువచేసే ప్రజా పంపిణీ బియ్యంను పక్కదారి పట్టించారు. భువనగిరి ఎంఎల్ఎస్ పాయింట్లో గత నెల మొదటి వారంలో రూ.10 లక్షల రేషన్ బియ్యంను మింగినట్లు సదరు గోదాం ఇంచార్జీ నిర్వాహకుడిని సస్పెన్షన్ చేసిన సంఘటన మరువకముందే ఇదే జిల్లా పరిధిలోని ఆలేరు ఎంఎల్ఎస్ పాయింట్లో మరో రూ.10 లక్షల విలువచేసే రేషన్ బియ్యంను స్వహా చేసిన అక్రమార్కులపై కొరఢా ఝులిపించేందుకు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ పర్యవేక్షణలో జిల్లా సివిల్ సప్లై మేనేజర్ ప్రత్యేక దృష్టి సారించి ప్రత్యేక అధికారితో విచారణ జరుపడంతో అనేక అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. ప్రస్తుతం గోదాంలో నిల్వ ఉన్న బియ్యం నిల్వలకు, రికార్డుల్లో పొందుపర్చిన బియ్యం నిల్వల వివరాలకు భారీ వ్యత్యాసాలు ఉన్నాయని ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ గోదాంలో నిల్వ ఉన్న బియ్యంను తూకాలు వేస్తే రూ.లక్షల విలువచేసే బియ్యం బాగోతాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదని ఆ శాఖా ఉన్నతాధికారులే బహాటంగా చర్చించుకుంటున్నారు. ఇదిలా ఉంటే నూతనంగా ఇటీవల సివిల్ సప్లై మేనేజర్గా బాధ్యతలు స్వీకరించిన దాచెపల్లి హరిక్రిష్ణ ఎంఎల్ఎస్ పాయింట్లల్లో నిల్వలు ఉన్న స్టాకు వ్యత్యాసాల్లో ఎటువంటి తేడాలు ఉన్నాయి అన్న అనుమానం వస్తే చాలు తక్షణమే సమస్యను జిల్లా జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమగ్ర విచారణ జరిపేందుకు రంగంలోకి దిగుతుండటంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. కలెక్టరేట్కు కూతవెట్టు దూరంలోని ఎంఎల్ఎస్ పాయింట్లో రూ.లక్షల విలువచేసే బియ్యం పక్కదారి పట్టిన సంఘటనపై జిల్లా కలెక్టర్ కూపీ లాగేందుకు విచారణకు ఆదేశించినట్టు తెలుస్తుంది. మింగిన బియ్యం నిల్వలను కక్కించేందుకు బాధ్యులపై శాఖా పరమైన చర్యలు తీసుకునేలా కలెక్టర్ సివిల్ సప్లై ఉన్నతాధికారులకు సిఫారస్సు చేశారు. భువనగిరి, ఆలేరు గోదాముల్లో స్టాకు రికార్డుల్లో పేర్కొన్న నిల్వలను క్షేత్ర స్థాయిలో గోదాముల్లో ఉన్న స్టాకును తూకం వేస్తే మరిన్ని అక్రమాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు లేకపోలేదు. జిల్లా సివిల్ సప్లై శాఖ వ్యవస్థకే మచ్చ తెచ్చేలా వ్యవహరిస్తున్న బాధ్యులకు ఏ స్థాయిలోనైనా ఉపేక్షించకుండా సివిల్ సప్లై శాఖ మేనేజర్ కొరఢా ఝులిపేందుకు అడుగులు వేస్తుండటంతో కొంత మంది అధికారులు జీర్ణించుకోలేకపోతున్నారు.

ఇప్పటికైనా ఎంఎల్ఎస్ పాయింట్ల పరిధిలో నిల్వ ఉన్న స్టాకు వివరాలతో పాటు రేషన్ బియ్యంను పక్కదారి పట్టిస్తూ అధికారులకు రెడ్ హాండెడ్గా పట్టుబడిన అక్రమార్కుల నుంచి స్వాధీనం చేసుకున్న సీజ్ చేసిన బియ్యంపై ప్రత్యేక నిఘా పెట్టి స్టాకు వివరాలపై విచారణ జరిపేందుకు జిల్లా అధికారులు నిమగ్నమయ్యారు.

# కుటుంబ కలహాలతో వివాహిత ఆత్మహత్య

*ఆత్మకూరు(ఎం) మే 19 ప్రభాతవార్త:*

కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై బావిలో దూకి వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం చోటు చేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... ఆత్మకూరు(ఎం) మండలం మొరిపిరాల గ్రామానికి చెందిన కటికే రాములు, మారమ్మ దంపతులకు ముగ్గురు కుమారులు. చిన్న కుమారుడు కటికే కృష్ణకు జనగామ జిల్లా రఘునాథపల్లి మండలం కంచనపల్లి గ్రామానికి



చెందిన కేమేడి భైరయ్య, జయలక్ష్మి దంపతుల రెండవ కుమార్తె సంధ్యతో ఏడాదిన్నర క్రితం వివాహమైంది. వివాహానికి ముందు కృష్ణ హైదరాబాదులోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో పనిచేసేవాడు. వివాహం తర్వాత గ్రామంలోనే వ్యవసాయం చేసుకుంటూ ఉన్నాడు. ఆరు నెలల నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. దీంతో జీవితంపై విరక్తి చెందిన సంధ్య ఆదివారం సాయంత్రం ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో సిద్దాపురం రోడ్డు ప్రక్కన



వ్యవసాయ బావిలో దూకింది. చుట్టుపక్కల వ్యవసాయ బావుల దగ్గర ఉన్న రైతులు గమనించి పోలీసులకు సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని ఎస్సై కృష్ణయ్య పోలీస్ సిబ్బందితో కలిసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. బావి గట్టుపై ఆధార కార్డు, చెప్పులు ఉండడాన్ని గమనించి బావిలో దూకినట్టు నిర్ధారణ చేసుకుని, బావిలో నీరు చాలా ఉండడంతో ఫైర్ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకుని రాత్రి 11:30 గంటల వరకు కూడా సంధ్య ఆచూకీ లభించలేదు. ఫైర్ సిబ్బందితో మోటార్ల సహాయంతో వ్యవసాయ బావి నుంచి నీటిని తోడుతూ సోమవారం తెల్లవారు జామున సంధ్య మృతదేహాన్ని వెలికి తీశారు. దీనితో సోమవారం ఉదయం సంధ్య మృతదేహం కనిపించడంతో మృతదేహాన్ని బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై కృష్ణయ్య తెలిపారు. సంఘటన స్థలంలో పోలీసులకు మృతురాలు తనను భర్త కృష్ణతో పాటు అత్త ,మామ, బావ, తోటి కోడలు వేధిస్తున్నారని, దొంగతనం చేశావంటూ తన భర్త కృష్ణ ఆత్మకూర్ స్టేషన్ లో కేసు పెట్టాడని యువతి సూసైడ్ నోట్ లో తెలిపింది. చోరీ చేసినట్టు ఒప్పుకోవాలని పోలీసులు తనను ఒత్తిడి చేసి ఇబ్బందులు పెట్టడంతోనే ఆత్మహత్య చేసుకున్నట్లు పేర్కొంది. పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ సమస్యకు పరిష్కారం దొరకకపోవడంతో తాను ఆత్మహత్య చేసుకుంటున్నట్లు సంధ్య సూసైడ్ నోట్ లో రాసినట్టు తెలిసింది. మృతురాలి కుటుంబానికి న్యాయం చేయాలని కుటుంబ సభ్యులు



బంధువులు గ్రామస్తులు పోలీస్ స్టేషన్లో ఆందోళన చేశారు. మృతికి కారణమైన వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు సిఐ వెంకటేశ్వర్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి కి గాయాలు

*నాగారం మే 19 ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదం లో వ్యక్తి కి గాయా లైన సంఘటన సోమ వారం నాగారం బంగ్లా గ్రామ శివారులోని సూర్యాపేట జనగాం 365 బి జాతీయ రహదారి పై చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం సూర్యాపేట జిల్లా ఆత్మకూరు మండలం ఇస్తలపురం గ్రామానికి చెందిన మున్న ప్రవీణ్ పల్సర్ 125 బైక్ పై తిరుమలగిరి వైపు వెళ్తూ లారీ నీ వెనుక భాగంలో వేగంగా ఢీకొట్టడంతో ఎడమ కన్ను భాగంలో బలమైన గాయం అయింది. సమాచారం తెలుసు కున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తి నీ చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించినట్లు తెలిపారు.

## తాడ్వాయి సొసైటీ అవకతవకల పై బహిరంగ విచారణ

*మునగాల మే 19 ప్రభాతవార్త*

తాడువాయి సొసైటీ అవకతవకలపై ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు సొసైటీ పరిధిలోని రైతులకు బహిరంగ విచారణ నిర్వహిస్తున్నట్లు అసిస్టెంట్ రిజిస్ట్రార్ తాడువాయి సొసైటీ విచారణ అధికారి ఇందిరా తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తాడ్వాయి సహకార సంఘంలో గతంలో రుణాలు పొంది తిరిగి చెల్లించిన రైతులు జమకాని రైతులు ఏమైనా అభ్యంతరాలు ఉన్నట్లయితే రసీదుల ఆధారంగా వారి యొక్క అభ్యంతరాలు తెలపాలని అన్నారు. ఈనెల 21 న విజయరాఘవపురం, నరసింహులగూడెం, కలకోవ 22 న తాడ్వాయి, వెంకటరాంపురం, మాధవరం జగన్నాథపురం 23 న నేలమర్రి, రేపాల ఆయా గ్రామాల రైతులు విచారణ లో హాజరు కావాలన్నారు. మూడు రోజులపాటు సొసైటీ పరిధిలోని గ్రామాల రైతులు హాజరై అభ్యంతరాల తో పాటు రైతులు వారి పూర్తి సమాచారం అందించాలని తెలిపారు.

## ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి

*మోటకొండూర్ మే19 ప్రభాత వార్త*



ట్రాక్టర్ బోల్తా పడి మహిళ మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని కాటపల్లి గ్రామంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే రాయగిరి మోత్కూరు ప్రధాన రహదారి కాటపల్లి గ్రామం లోని బ్రిడ్జి దగ్గర ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బోల్తా పడి పిట్ల పద్మ 45 సంవత్సరాలు మృతి ఎస్సై నాగుల ఉపేందర్ యాదవ్ తెలిపారు. వివరాలలో మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన పిట్ల నరసింహ, పీట్ల పద్మ భార్యాభర్తలు వృత్తిలో భాగంగా గ్రానైట్ రాళ్ల ట్రాక్టర్ నెంబర్ ఎ పి 24 టి ఎ 513 ద్వారా ఖాళీ చేసి తిరుగు ప్రయాణంలో కాటపల్లి బ్రిడ్జి వద్ద అతి వేగంతో వెళ్లడంతో ఎదురుగా వచ్చే లారీని తప్పించబోయి రోడ్డు కింద గోతిలో పడిపోవడంతో ఇంజన్ పై కూర్చున్న పీట్ల పద్మ అక్కడికక్కడే మృతి చెందినట్లు, మృతురాలి కుమారుడు పీట్ల మత్స్యగిరి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉపేందర్ యాదవ్ తెలిపారు

## తాటి చెట్టు పై నుంచి పడి గీత కార్మికుడి మృతి

*హుజూర్ నగర్ టౌన్, మే 19, ప్రభాతవార్త :*

పట్టణానికి చెందిన గీత కార్మికుడు నర్సింగ్ ధనమూర్తి గౌడ్ తాటి చెట్టు పై నుండి కాలి మోకు జారి కిందపడి చనిపోయిన సంఘటన సోమవారం సాయంత్రం చోటు చేసు కుంది. ఎస్ఐ జి ముత్తయ్య, బంధువులు తెలిపిన వివరాల ప్రకారం ప్రతిరోజు మాదిరి గానే కల్లుగీత కార్మికుడు నర్సింగ్ ధనమూర్తి గౌడ్ పట్టణ పరిధిలోని కాచ వారి గూడెం రోడ్ లో ఉన్నతాటి చెట్టు ఎక్కి కల్లు గీసే క్రమంలో కాలు మోకు జారి కింద పడి మరణించినట్లు తెలిపారు. కింద పడిన ధన మూర్తిని హుజూర్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే చనిపోయినట్లు వైద్యులు ధ్రువీకరించారని తెలిపారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నట్లు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు పేద వాడైనా మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంక్షేమ సంఘం పటణ అధ్యక్షుడు వల్లపు దాసు కృష్ణగౌడ్, గౌడ యువజన సంఘం అధ్యక్షుడు బెల్లంకొండ అమర్ గౌడ్, నాయకులు సోమగాని ప్రదీప్ గౌడ్ లు కోరారు




## పాముకాటుతో యువకుడు మృతి

*హుజూర్‌నగర్ రూరల్,మే19,ప్రభాతవార్త:*



పాముకాటుతో యువకుడు మృతి చెందాడు.మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని వేపలసింగారం గ్రామానికి చెందిన గుజ్జుల కార్తీక్‌రెడ్డి(36) వరికోత మిషన్ డ్రైవర్ గా పనిచేస్తున్నాడు.నాలుగు రోజుల క్రితం మెదక్ జిల్లా కాగితంపల్లి గ్రామంలో వరిపొలం కొస్తుండగా కోతమిషన్ లో సాంకేతిక సమస్యఏర్పడింది.దీంతో సమస్య ఏక్కడ ఉందో తెలుసుకుందామని కోతమిషన్ మీద నుంచి క్రిందకు దిగి సమస్య ను సరిచెస్తుండగా గుర్తు తెలియని పాము కాటు వేసింది.ఆ సమయములో చీకటి గా ఉండటంతో కరిచిన పాము ను గుర్తించకపోవడంతో కార్తీక్‌రెడ్డి కేకలు వేయడంతో స్దానిక రైతులు మెదక్ లోని ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.మెరుగైన చికిత్స కోసం హైదరాబాదు లోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా కార్తీక్‌రెడ్డి ఆరోగ్య పరిస్తితి విషమించి ఆదివారం రాత్రి మృతి చెందాడు.కార్తీక్‌రెడ్డి మృతదేహాన్ని పలువురు సందర్శించి నివాళులు అర్పించారు.

## వడదెబ్బతో గొర్రెల కాపరి మృతి

*హుజూర్‌నగర్ రూరల్,మే19,ప్రభాతవార్త:*



వడదెబ్బ తో గొర్రెలకాపరి మృతి చెందిన ఘటన హుజూర్‌నగర్ మండలం లోని గోపాలపురం లో జరిగింది.మృతుని బంధువులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పొదిల నగేష్ (40) గొర్రెలను కాస్తుంటాడు.గొర్రెలను మేపటానికి వెళ్లినప్పుడు రెండుమూడు రోజులుగా కాస్తున్న తీవ్రమైన ఎండలకు తట్టుకోలేక తీవ్రఅస్వస్థకి గురై నాగేష్ వడదెబ్బ బారిన పడ్డాడు.సోమవారం ఉదయం హఠాత్తుగా పడిపోవడంతో హుజూర్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యుల సలహా మేరకు మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి సూర్యాపేట జిల్లా ఆసుపత్రికి తీసుకువెళ్ళి చికిత్సఅందిస్తుండగా మృతి చెందాడు.నగేష్ మరణం పట్ల గ్రామప్రముఖులు, వివిధ రాజకీయపక్షాల నాయకులు,పశువుల,మేకలకాపరులు సంతాపం వ్యక్తం చేశారు.

## విద్యుత్ ఘాతానికి పాడి గేదెలు మృతి



*నడిగూడెం, మే 19, ప్రభాతవార్త:*

మండలంలోని నారాయణపురం గ్రామంలో సోమవారము విద్యుత్ ఘాతానికి మూడు పాడి గేదెలు మృతి చెందాయి. తీగల యుగంధర్ కు చెందిన రెండు పాడి గేదెలు సైదిరెడ్డికి చెందిన ఒక పాడి గేద ఈ ప్రమాదంలో మృతి చెందాయి. ఆదివారం సాయంత్రం వీచిన ఈదురు గాలులకు గ్రామ వెలుపల వ్యవసాయ భూముల్లో విద్యుత్ తీగలు తెగిపడ్డాయి. మేత మేసేందుకు పాడి గేదెలు వ్యవసాయ భూమిలోకి వెళ్లిన నేపథ్యంలో నేలపై పడి ఉన్న విద్యుత్ తీగలు తగలడంతో గేదెలు అక్కడికక్కడే మృతి చెందాయి. వీటి విలువ 2 లక్షల రూపాయల వరకు ఉంటుందని బాధిత రైతులు తెలిపారు. విషయాన్ని పశువైద్యాధికారులకు, ఎలక్ట్రిసిటీ అధికారులకు తెలియపరచగా సంఘటన స్థలాన్ని పరిశీలించారు. జరిగిన నష్టాన్ని అంచనా వేసి పరిహారం అందజేయాలని బాధిత రైతులు కోరారు.

## ఇంచార్జ్ తహసిల్దారుగా సత్యనారాయణ

*మునగాల మే 19 ప్రభాతవార్త*

మునగాల ఇంచార్జ్ తాసిల్దారుగా సత్యనారాయణ సోమవారం విధులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో పనిచేసిన తాసిల్దార్ ఆంజనేయులు యాదాద్రి భువనగిరి జిల్లాకు బదిలీ కావడంతో తాను ఇంచార్జి బాధ్యతలు చేపడుతున్నట్లు తెలిపారు. మునగాల మండలంలో రెవిన్యూ సమస్యలకు తన వంతుగా కృషి చేయనున్నట్లు తెలిపారు.

# వీర జవాన్ మురళి నాయక్ మృతి పట్ల నివాళులు

*కోదాడ, మే 19, ప్రభాతవార్త:*

భారత్ పాకిస్తాన్ యుద్ధంలో మృతి చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి దేశానికి తీరని లోటు అని లియాఫీ అధ్యక్షులు కంజుల మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా భవనంలో ఏజెంట్ల సంఘం నాయకులు, కార్యాలయ ఉద్యోగులతో కలిసి వీరమరణం పొందిన మురళి నాయక్ చిత్రపటానికి, పహల్గాంలో ఉగ్రవాదులు జరిపిన దాడిలో మృతి చెందిన ఎల్ఐసి మేనేజర్ సుశీల్ నాధనియల్, ఏజెంట్ సంతోష్ జగదేల్ తో పాటు మృతి చెందిన వారికి రెండు నిమిషాలు మౌనం పాటించి వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురళి నాయక్ చిన్నతనంలోనే సైన్యంలో చేరి దేశం కోసం తన ప్రాణాలను త్యాగం చేశారని, నేటి యువత వారిని ఆదర్శంగా తీసుకొని వారు చూపిన బాటలో నడవాలన్నారు. మురళి నాయక్ మృతి



దేశానికి తీరని లోటన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్, కోశాధికారి సొందుమియా, సూర్యనారాయణ, నాగిరెడ్డి, మధుర వెంకటరెడ్డి, పి వెంకటాద్రి డి వో లు సైదా, రమేష్, ఏడిఎం సంజీవయ్య, విజయ శంకర్ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# సకాలంలో యూనిఫామ్ పంపిణీకి చర్యలు

*నడిగూడెం, మే 19, ప్రభాతవార్త*

:వేసవి సెలవులు అనంతరం ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభించే నాటికి విద్యార్థులకు యూనిఫామ్ పంపిణీ చేసేందుకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఆలస్యం చేయకుండా సకాలంలో ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫాం అందజేయనున్నారు. యూనిఫామ్ కుట్టించే కార్యక్రమం ముమ్మరంగా జరుగుతుంది. సమ భావన సంఘాల మహిళలకు యూనిఫామ్ కు సంబంధించి వస్త్రాలను అందజేయడంతో మహిళలు కుట్టే పనిలో నిమగ్నం అయ్యారు. వేసవి సెలవులకు ముందే విద్యార్థుల వద్ద కొలతలు తీసుకొని సిద్ధంగా ఉంచుకున్నారు. వేసవి సెలవులు పూర్తి అయ్యేలోపు యూనిఫాం కుట్టి పంపిణీకి సిద్ధంగా ఉంచేలా అధికారులు అన్ని రకాల చర్యలు చేపట్టారు. ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తున్నారు. జత యూనిఫామ్ కుడితే 75 రూపాయలు ప్రభుత్వం చెల్లిస్తుంది. సూర్యాపేట జిల్లాలో 690 ప్రాథమిక 78 ప్రాథమికోన్నత 182 ఉన్నత పాఠశాలలు ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో బాలురు 18,599 మంది, బాలికలు 19,697 మంది మొత్తం 38,296 మంది విద్యార్థులు జిల్లాలో నమోదయ్యారు. ఇప్పటివరకు 17,259 యూనిఫాం లు కుట్టినట్లు అధికారులు తెలిపారు. పట్టణ ప్రాంతంలో బాలురు 4,755 మంది, బాలికలు 5,423 మంది మొత్తం 10,178 మంది విద్యార్థులు నమోదయ్యారు. ఇప్పటివరకు 2,005 జతల యూనిఫామ్ కుట్టినట్లు అధికారులు పేర్కొన్నారు. పాఠశాలలు ప్రారంభించే నాటికి ఒక జత యూనిఫామ్ పంపిణీ చేసి ఆ తర్వాత రెండో జత యూనిఫామ్ అందించేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలి

*కోదాడ, మే 19, ప్రభాతవార్త:*

దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, అలుపెరగని యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధన కోసం యువత ముందుకు రావాలని సిపిఎం జిల్లా నాయకులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు అన్నారు . పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం ఆయన ఫోటోకు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో 1913 మే ఒకటి న ఒక ధనిక కుటుంబంలో పుట్టి , తన 13వ ఏట నుండి తన గ్రామంలో వెట్టి చాకిరి, అంటరానితనం, అసమానతలకు వ్యతిరేకంగా



పోరాటం చేశారన్నారు. 10 లక్షల ఎకరాల భూములను పేద ప్రజలకు పంచిపెట్టి వేలాది గ్రామాలలో గ్రామ సభలు పెట్టి దున్నేవాడికే భూమి కావాలని వెట్టి చాకిరి నశించాలని, భూస్వామ్య విధానం పోవాలని పేద ప్రజలను చైతన్యం చేస్తూ అనేక ఉద్యమాలు చేసిన చరిత్ర సుందరయ్యకు ఉందన్నారు. పార్లమెంటు సమావేశాలకు సైకిల్ పై వెళ్లి ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలపైన గలమెత్తే వాడన్నారు. చిన్న వయసు నుండి చనిపోయేంతవరకు అనునిత్యం సిపిఎం పార్టీ ని ముందుకు తీసుకుపోయేందుకు ఎర్రజెండా పేదలకు అండ అంటూ 40 సంవత్సరాల క్రితం తుది శ్వాస విడిచిన వారి ఆశయాన్ని మరువబోమని, వారి ఆశయ సాధన కోసం భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ముందుకు వెళుతుందని, ఈ దిశలో ప్రజలు, యువకులు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కోదాడ పట్టణ కార్యదర్శి ఎం ముత్యాలు ,టౌన్ కమిటీ సభ్యులు దాసరి శ్రీనివాస్, షేక్ బాలేమియా, షేక్ జానీ, అభ్యుదయ అకాడమీ నాయకులు మొలుగూరి సురేష్, కవిత నందిపాటి సతీష్, రామారావు, వెంకన్న ,నరసయ్య, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు సాధించాలి

*మునగాల మే 19 ప్రభాతవార్త*

దక్షిణ భారత కమ్యూనిస్టు పార్టీ నాయకుడు, స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు సాధించాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్రి.శ్రీరాములు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పుచ్చలపల్లి సుందరయ్య భవనం లో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో 40వ వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజం రాజు దోపిడీ, భూస్వాముల వెట్టిచాకిరి వ్యవస్థను ఎదిరించి దున్నే వాడికి భూమి అనే నినాదంతో రైతులను సమీకరించారని అన్నారు. రజాకార్లకు ఎదురొడ్డి,బడుగు బలహీన వర్గాలకు ఆయన గొంతుక అయ్యారని తెలిపారు. సుందరయ్య జీవితం పేదల కోసం,సమాజ సమానత్వం కోసం అంకితమైనారు అని కొనియాడారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జూలకంటి విజయలక్ష్మి , బచ్చలికూర స్వరాజ్యం,సైదా, జిల్లా నాయకులు దేవరం వెంకటరెడ్డి,మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య, వెంకటాద్రి, వినోద్, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ దిగుబడితో అధిక రాబడి

*అనంతగిరి మే 19 ప్రభాత వార్త :*

మండల పరిధిలోని శాంతినగర్ గ్రామంలో పామాయిల్ రైతులకు ఆయిల్ ఫామ్ సాగు పైన అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా కోదాడ డివిజన్ ఫామ్ ఆయిల్ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని రైతులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే రాయితీలను సద్వినియోగం చేసుకొని ఆయిల్ ఫామ్ తోటలను సాగు చేసి అధిక ఆదాయం పొందాలని వారు కోరారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కూడా ఆయిల్ ఫామ్ సాగు పైన ప్రత్యేక దృష్టి సారించారని, ఈ పంటలు సాగు చేసినట్లయితే రైతులకు మేలు జరుగుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. పతాంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ సీనియర్ ఆఫీసర్ వెంకటేష్ మరియు మట్టపల్లి నరేష్ టెక్నికల్ అసిస్టెంట్ ఆయిల్ ఫామ్ పంటలు వేసినట్లయితే తక్కువ కూలి ఖర్చులు,కోతుల బెడద లేదని, మార్కెటింగ్ సౌకర్యం ఉందని వారు అన్నారు.

ఆసక్తి ఉన్న రైతులు తమని సంప్రదించాలని సందర్భంగా వారు కోరారు. నేడు ధర పామాయిల్ ఇరవై వేల ఒక వంద రూపాయలు, ఒక ఎకరానికి పెల్లింగు సగటున 10 టన్నులు రూ.40,000 ఖర్చులు పోగా ఒక లక్ష అరవై వేల రూపాయలు సంవత్సరానికి ఒక ఎకరానికి నికర ఆదాయం వస్తుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

కావున అన్ని పంటల మీద పామాయిల్ ది బెస్ట్ క్రాప్ కాబట్టి అందరూ సాగు చేయాలని వారు కోరారు. పామాయిల్ సాగు తోటలో అంతర పంటలు వేయాలని వెంకటేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బద్దం కృష్ణారెడ్డి, రైతులు పాల్గొన్నారు.




# సుందరయ్య ఆశయాలు ఆదర్శం కావాలి

*నడిగూడెం, మే 19, ప్రభాతవార్త*



:దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత సిపిఎం వ్యవస్థాపక కార్యదర్శి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి సమ సమాజ స్థాపన కోసం పరితపించిన మహనేత సమాజమే తన పిల్లలుగా భావించి పార్టీయే తన కుటుంబం అని చాటి చెప్పిన నిస్వార్థ నాయకుడు కా.. పుచ్చలపల్లి సుందరయ్యని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ అన్నారు. కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతిని నడిగూడెం మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో సోమవారం ఘనంగా నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా ఉద్యమాల్లో మరుపురాని పాత్ర పోషించారని అన్నారు. పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎస్కె లతిబాబు, బీరవెల్లి సుధాకర్ రెడ్డి కోర్లు ప్రసాద్, కాసాని వినోద్, మళ్లీ పెళ్లి కళ్యాణ్, తిరుమలి, వీరయ్య, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలి

*నడిగూడెం, మే 19, ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేటాయిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో బీసీ మహిళలకు ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు .సోమవారం రత్నవరం గ్రామంలో జరిగిన బిసి మహిళ సమాఖ్య నియోజకవర్గ స్థాయి సమావేశంలో మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో బీసీలకు 56!! ఇళ్ళు కేటాయించాలని ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఉంటుందని వార్తలు వస్తున్నాయని, ఎట్టి పరిస్థితుల్లోనూ అర్హులకు మాత్రమే ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో రాష్ట్ర ప్రభుత్వ ఇచ్చిన హామీ మేరకు 42 శాతం సీట్లను బీసీలకు కేటాయించాలని అందులో కూడా బీసీ మహిళలకు తగు ప్రాధాన్యత ఇవ్వాలని తెలంగాణ వ్యాప్తంగా 33 జిల్లాల్లో బిసి విద్యార్థినులకు బీసీ గురుకుల డిగ్రీ కళాశాలలు ఏర్పాటు చేయాలని అన్ని గురుకుల పాఠశాలల్లోనూ గురుకుల కళాశాలలో సిబ్బందిని, బోధ నేతరసిబ్బందిని మహిళలను మాత్రమే నియమించాలని ఆయన వి జ్ఞప్తి చేశారు. సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా బీసీ మహిళా సమాఖ్య నిర్మాణం చేసేందుకు అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో క్షేత్రస్థాయిలో సభ్యత్వం చేర్పించి గ్రామ, మండల, నియోజకవర్గం ,జిల్లా నిర్మాణ కమిటీలు వేయాలని సూచించారు. సమావేశానికి మండవ నాగమణి అధ్యక్షత వహించగా, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షురాలు కొండా అన్నపూర్ణ యరసాని నాగమణి కే వెంకటమ్మ డి పద్మావతి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కోదాడ, మే 19 ,ప్రభాతవార్త :*

మండల పరిధిలోని పలు గ్రామాలలో మంగళవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని రూరల్ ఏ ఇ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్తు తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగిస్తున్నందున ఉదయం 7 గంటల నుండి 10 గంటల వరకు కూచిపూడి, తొగర్రాయి, గుడిబండ, అద్దూర్ గ్రామాల లో విద్యుత్ సరఫరాకు అంతరాయము ఉంటుంది కావున గృహ, వ్యవసాయ, వినియోగదారులు సహకరించాలన్నారు.

# బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లోకి చేరిక

*మునగాల మే 19 ప్రభాతవార్త*

మునగాల ఎస్సీ కాలనీకి చెందిన లంజపల్లి. సురేష్ బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో కి చేరినట్లు పార్టీ మండల అధ్యక్షులు కొప్పుల. జైపాల్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు చెప్పారు. కాంగ్రెస్ హయాంలోనే పేద ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈదారావు సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, సీనియర్ నాయకులు చింతకాయల .నాగరాజు , లంజపల్లి. శ్రీను ,పంది . జాన్, ఎల్ఐసి అంజిబాబు ఎల్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గలీజు రోడ్డు పట్టించుకోని సంబంధిత అధికారులు

## దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న స్థానికులు

*రామన్నపేట, మే19 ప్రభాతవార్త*

మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న రామన్నపేట నుండి కొమ్మాయిగూడెం వైపుగా వెళ్లే ఆర్ అండ్ బి రహదారి మురికి కూపంగా మారి స్థానికుల , ప్రయాణికుల పాలిట శాపంగా తయారయింది. ఈ రహదారి వెంట నిత్యం వేలాదిమంది పాదచారులు అలాగే వందలాది మంది వాహనదారులు ఈ రహదారి వెంట ప్రయాణిస్తుంటారు. నిత్యం ఈ రహదారి వెంట ప్రయాణిస్తున్న ప్రయాణికులకు గుంతల మయంగా ఉంటున్న ఈ రోడ్లలో మురుగునీరు నిల్వ ఉండడంతో ముక్కు మూసుకొని ప్రయాణించాల్సి వస్తుందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక్కడి ఇండ్ల పరిసర ప్రాంతాల్లో సరైన మురుగు నీటి మోరీలు లేకపోవడంతో ఏకంగా ఆ మురుగునీరు పబ్లిక్ ప్లేస్ అయిన రోడ్డుమీదికే రావడంతో ప్రయాణికులు,



స్థానికులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఈ రహదారిని శాశ్వతంగా మరమ్మత్తులు చేపట్టి మురుగునీరు రాకుండా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు

## పిఎసిఎస్ ఆధ్వర్యంలో మృతుడికి ఆర్థిక సహాయం అందచేత

*: ఆత్మకూరు(ఎం) మే 19 ప్రభాతవార్త:*

మండలంలోని పల్లెర్ల గ్రామానికి చెందిన మోత్కూరు పద్మమ్మ భర్త మోత్కూర్ శంకరయ్య గ్రామపంచాయతీ సిబ్బందిగా పనిచేస్తూ ఇటీవల మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఆత్మకూరు(ఎం) పిఎసిఎస్ బ్యాంక్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మృతుడి కుటుంబానికి రూ.10000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పిఎసిఎస్ బ్యాంకులో ఎవరు అయితే అప్పు తీసుకుంటారో వారు ఆ కారణంగా మరణించడంతో వారికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయాలని బ్యాంక్ ఆధ్వర్యంలో తీర్మానం చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో



ఆత్మకూరు మండల తాజా మాజీ జడ్పిటిసి కోడిత్యాల నరేందర్ గుప్తా, పిఎసిఎస్ బ్యాంక్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి, తండ నరసింహ గౌడ్, తాజా మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, బ్యాంకు సిబ్బంది బిక్షపతి, మొగిలిపాక మాజీ ఎంపీటీసీ రమేష్, సోషల్ మీడియా కన్వీనర్ సంఘపక సతీష్, సంఘపాక నరసింహ, వస్తుపుల కిష్టయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వస్తుపుల బుచ్చయ్య, మేడి యదయ్య, నర్సింహా, శ్యామవస్తుపుల సైదులు, జంగులు తదితరులు పాల్గొన్నారు.

## దేశ సైనికులకు మద్దతుగా తిరంగా యాత్ర

*భువనగిరి రూరల్ మే 19 ప్రభాతవార్త*

:దేశ రక్షణ కోసం అహర్నిశలు కష్టపడుతున్న సైనికులకు, విధి నిర్వహణలో వీరమరణం పొందిన సైనికుల గౌరవార్థం చేపడుతున్న తిరంగా యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో వాసవి క్లబ్, కిరణం జనరల్ డిస్టుబ్యూటర్ లు, ఎలక్ట్రానిక్ అసోసియేషన్ , హార్ట్ లివింగ్, న్యాయవాదులు ,ప్రజా సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నేడు తరంగ యాత్ర ర్యాలీ జిల్లా కేంద్రంలోని హనుమాన్ వాడ,శ్రీ లక్ష్మీ ్మ నరసింహ గుడి నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు . దేశ సైనికులకు మద్దతుగా ఆపరేషన్ సిందూర్ వీర విజయాన్ని స్మరించుకుంటూ ర్యాలీ కొనసాగుతుందని, ర్యాలీలో విద్యార్థులు, కుల సంఘాలు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యాత్ర జిల్లా కన్వీనర్ మాయ దశరథ, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, యాత్ర కోకన్వీనర్ చిరిగే శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం, పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి కృష్ణ చారి, మాజి పట్టణ ప్రధాన కార్యదర్శి రత్నపురం శ్రీశైలం, పట్టణ నాయకులు కొల్లుజు సతీష్, వసనర్సింగ్, కొలిచెలిమి మల్లికార్జున్, ఉష కిరణ్, బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి మంగు నర్సింహ్మారావు, రావుల సంతు తదితరులు పాల్గొన్నారు.

## తిరంగయాత్రను జయప్రదం చేయండి

*గుండాల ,మే 19 ప్రభాతవార్త*




:నేడు భువనగిరిలో జరిగే తిరంగా యాత్రను పార్టీలకతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి గుజ్జ నరసయ్య గుప్తా పిలుపునిచ్చారు. .సోమవారం ఆయన గుండాల బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ పహల్గం దాడి తర్వాత దాయాది దేశమైన పాకిస్తాన్ పై భారత సైనికుల విరోచిత పోరాటంపై సంఘీభావంగా దేశమంతట తిరంగా ర్యాలీ చేపట్టనున్న సందర్భంగా జిల్లా కేంద్రంలో నిర్వహించే తిరంగా యాత్రకు మాజీ మంత్రి. ఎంపీ ఈటెల రాజేందర్ హాజరు అవుతున్నారని ,మండల పరిధిలో ప్రతి గ్రామ నుండి ఈ యాత్రకు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు .కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ ఫలాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పార్టీ కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పింగళి విజయ రెడ్డి, మచ్చ వివాకర్ రెడ్డి, వెంపటిసురేష్, కప్పరి నాగిరెడ్డి ,ఏనుగు జితేందర్ రెడ్డి, పోచం సోమయ్య తదితరులు పాల్గొన్నారు

## తాసిల్దార్ కు మర్యాదపూర్వక స్వాగతం

### సిపిఐ కార్యదర్శి జిల్లా యాదగిరి

*వేములపల్లి,మే 19ప్రభాతవార్త*

కేంద్రానికి నూతన తాసిల్దార్ గా పదవి బాధ్యతలు చేపట్టిన హేమలతను సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు, ఆయన వెంట సిపిఐ నాయకులు జడ భీమయ్య బస్కా పరమేష్, పుట్టల కృష్ణ, మాతంగి సత్యం దాసరి లింగయ్య, జిల్లా ఆనందం ఉన్నారు



## సీసీజీని సస్పెండ్ చేసిన కలెక్టర్

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*



జాజి రెడ్డి గూడెం మండలం , తిమ్మాపురం 1 వ గ్రామ సమాఖ్య లోని వి ఓ ఏ చంద్రకళ, కమిటీ సభ్యులు శైలజ, పద్మ, హైమవతి, లింగమ్మ. తిమ్మాపురం గ్రామంలోని ఐకెపి వారు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహణ సక్రమంగా నిర్వహించకుండా, వి ఓ ఏ చంద్రకళ వ్రాసిన ట్రక్ షీట్ లో కొట్టి వేతలు, కొనుగోలు పత్రం లో తప్పులు , ట్యాబ్ ఎంట్రీ కూడా ఇతరులు చేస్తున్నట్లు గుర్తించారు.అదేవిధంగా పంపించిన ధాన్యం లో తూకంలో తేడాలు, ఉండటం తో సంబధిత సి సి జి. నగేష్ ను సస్పెండ్ చేస్తూ, వి ఓ ఏ ను ,కమిటీ సభ్యులు అందరిని తొలగిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# భువనగిరి వార్త

## పేద యువతి పెళ్లికి పుస్తె మట్టెలు అందజేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి

*రామన్నపేట మే 19 ప్రభాతవా*



మండలంలోని నీర్నెముల గ్రామానికి చెందిన నిరుపేద యువతి పెళ్లికి కాంగ్రెస్ పార్టీ జిల్లా యువ నాయకులు కందిమల్ల గోపాల్ రెడ్డి ఆర్థికంగా సాయం చేసి దాతృత్వం చాటుకున్నాడు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకులు నోముల కృష్ణ చెల్లెలు పుష్పలత అనే యువతికి పెళ్లి నిశ్చయం కాగా నిరుపేద కావడంతో విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన కందిమల్ల గోపాల్ రెడ్డి సహాయం చేసేందుకు ముందుకొచ్చాడు. సోమవారం శ్రీ సాయిరామ పంక్షన్ హాల్ లో జరిగిన వివాహంలో పాల్గొని పెళ్లి కుమార్తె పుష్పలత కు పుస్తె మెట్టెలు, పెళ్లి చీరను అందజేశారు. నిరుపేద కుటుంబానికి సహాయం చేసిన కందిమల్ల గోపాల్ రెడ్డి కి పెళ్లి కుమార్తె కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శివ,నోముల స్వామి, చిప్పలపల్లి స్వామి, నోముల శివ,చిప్పలపల్లి ఉపేందర్,సుర్వి శివ, నోముల శంకర్,నోముల అశోక్ తదితరులు పాల్గొన్నారు

## నారాయణరెడ్డి కి నివాళులర్పించిన ఎమ్మెల్యే వీరేశం

*రామన్నపేట, మే19 ప్రభాతవామ్తండలంలోని*



వెల్లంకి తాజా మాజీ ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్ రెడ్డి తండ్రి తిమ్మాప్నుర నారాయణరెడ్డి అనారోగ్య కారణాలతో మృతి చెందగా సోమవారం స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం వారి మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి వారి కుటుంబానికి తమ సంతాపం తెలిపారు .వీరితోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి,కాంగ్రెస్ పార్టి నాయకులు గంగుల రాజిరెడ్డి , జినుకల ప్రభాకర్ ,పూస బాల కిషన్ ,బత్తుల కృష్ణ గౌడ్, రచ్చ లక్ష ్మణ్ గుత నర్సిరెడ్డి ఎండి రేహాన్, జెల్లా వెంకటేశం ,ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్, కోటా సుధాకర్ ,కొమ్ము శేఖర్,తదితరులు పాల్గొన్నారు

## మృతుడి కుంటుంబానికి ఆర్ధిక సహాయం

ఆత్మకూరు (ఎం) మే 19 ప్రభాతవార్త: మండలంలోని పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జెల్లి రాజయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, కేహెచ్ఆర్ ఫౌండేషన్ అధినేత కొప్పుల హరిదీప్ రెడ్డి సహకారంతో గ్రామ శాఖ ఆధ్వర్యంలో రూ. 5,000 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ !! గ్రామ శాఖ కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ సుంకరి పర్శరాములు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపెల్లి పెంటయ్య, కొత్తపెల్లి నరసయ్య, వార్డ్ మెంబర్స్ వాడబోయిన్ సుధాకర్, టిఆర్ఎస్వి మండల సెక్రెటరీ జనరల్ గజ్జెల్లి మహేష్, సుబ్బురు కనకయ్య, కొత్తపెల్లి యాదగిరి, బత్తిని మహేష్, కాల సురేందర్, జట్ట నరసయ్య, పోకల రామచంద్ర, మిరియాల రాజయ్య, అల్లంశెట్టి కిష్టయ్య, గజ్జెల్లి నరసయ్య, గజ్వేల్ శ్రీరాములు, గజ్జెల్లి ఐలయ్య, అల్లం శెట్టి సందీప్, గజ్జెల్లి పరశురాములు, జంపాల మచ్చగిరి, కొత్తపెల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం ప్రకారం అసైన్డ్ ,ఇండ్ల స్థలాలకు హక్కులు కల్పించాలి

గట్టుప్పల్,19మే,(ప్రభాతవార్త): భూ భారతి చట్టం ప్రకారం అసైన్డ్ ,ఇండ్ల స్థలాలకు హక్కులు కల్పించాలని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి అన్నారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రంలో రైతుసంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన భూ భారతి చట్టం అవగాహ సదస్సు రైతు సంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ సాదాబైనామాలకు ఇచ్చిన గడువు డిసెంబర్ 2023 నుండి పొడిగించాలని, భూ భారతి రూల్స్ ప్రకారం షెడ్యూల్ బిలో చెప్పినట్లు వారసత్వ పట్టాలకు ఎలాంటి ఫీజు వసూలు చేయరాదన్నారు. అలాగే పార్ట్ 2కింద 18 లక్ష‌ల 48వేల ఎకరాలకు రిజిస్ట్రేషన్ సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని



కోరారు. గ్రామస్థాయిలో రెవెన్యూ ఆఫీసర్లను నియమించి, వాస్తవ భూమి సాగుదారుల పేర్లు రికార్డుల్లో నమోదు చేయాలన్నారు. రెవెన్యూ వ్యవస్థలకు త్వరితగతిన పునర్దరించాలని కోరారు. రైతాంగం పోరాటాలు, ఆందోళనలు జరుపుతున్నా భూ సమస్యలు మాత్రం పరిష్కారం కావడంలేదని ఆయన అన్నారు. ధరణి, భూ భారతి నిబంధనలను లోతుగా విశ్లేషిస్తే ఇంకా చాలా మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. గట్టుప్పల మండలంలో ఇండ్ల స్థలాలకు ఇచ్చిన పట్టా భూములను పాత పట్టాదారులకే ఇవ్వాలని, ఇండ్ల నిర్మాణాలకు 5లక్షలచొప్పున మంజూరు చేయాలని అన్నారు. మండలంలో రైతులు ఎదుర్కొం టున్న భూ సమస్యల పరిష్కారానికి త్వరితగతిన రెవెన్యూ సిబ్బందిని నియమించాలని, భూ భారతిలోని లోపాలను కూడా సరిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, రైతుసంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, కర్నాటి మల్లేశం, సాగర్ల మల్లేష్, జెర్రిపోతుల ధనుంజయ, మిర్యాల భరత్, వరికుప్పల ముత్యాలు, కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్, వేముల లింగస్వామి, కర్నాటి వెంకటేశం, పగిళ్ల యాదయ్య, పెద్దగాని నరసింహ, మునుకుబుచ్చిరెడ్డి, వఙ్బు మారయ్య, బండారి కృష్ణయ్య, ఈరటి వెంకటయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.




## నూతన తహసీల్దార్‌గా జక్కర్తి శ్రీనివాసులు

మర్రిగూడ,19మే,(ప్రభాతవార్త): మర్రిగూడ తహసీల్దార్‌గా జక్కర్తి శ్రీనివాసులు సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ పని చేసిన బి. శ్రీనివాసులు మహబూబ్ నగర్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈయన గతంలో ఇక్కడ 9 సంవత్సరాలు పనిచేసి, ఎమ్మార్వోగా పదోన్నతిపై పలు మండలాలలో విధులు నిర్వహించి, తిరిగి ఇదే మండలానికి తహసీల్దార్‌గా బదిలీపై రావడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంతో అనుభవముఉన్న శ్రీనివాసులు మర్రిగూడ మండలంలోని రెవెన్యూ తదితర అంశాలను, పెండింగ్‌లో ఉన్న పనులను తక్షణం ఉన్నతాధికారుల ఆదేశాలమేరకు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.



## ఎస్ఐ రమేష్‌కు ప్రముఖుల శుభాకాంక్షలు

కొండమల్లేపల్లి, 19మే,(ప్రభాతవార్త):



కొండమల్లేపల్లి నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టిన అజ్మీర రమేష్‌ను సోమవారం కాంగ్రెస్‌పార్టీ సీనియర్ నాయకులు శ్రీ సీతారామాంజనేయస్వామి దేవాలయ కమిటీ చైర్మన్ నాయిని మాధవరెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ఉట్కూరి వేమనరెడ్డి, జమియతే ఉలేమా హింద్ మండల అధ్యక్షుడు నజీర్ మౌలానాఖాస్మీలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పరిసర ప్రాంతాల్లో బెల్టుషాపుల నిర్వహణ విచ్చలవిడిగా నడుస్తుందని, యువత చెడుదారులు పట్టకుండా బెల్టుషాపులను నియంత్రించాలని కోరారు. పట్టణంలోని రెస్టారెంట్, హోటల్స్‌లో నాణ్యతలోపించిందని, ప్రజారోగ్య దృష్ట్యా వాటిపై నిఘా ఉంచాలని, చుట్టుపక్కల గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలని, యువత మద్యానికి బానిసలుకాకుండా, ఇతర మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా చూడాలని, దొపిడీలు, భూకబ్జాలు, చోరీలు, తదితర చట్టవ్యతిరేక చర్యలపై నిఘా వహించాలని, దేవిదంగా ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా చూడాలని వారు ఎస్ఐని కోరినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## " నాదారి రహదారి...???"



మర్రిగూడ,19మే,(ప్రభాతవార్త): తరతరాలుగా నమ్ముకున్న ఈ దారి రహదారిని ప్రయాణికులు, రైతులు కోరుకుంటున్నప్పటికీ అధికారులు మాత్రం ఒప్పుకోవడంలేదు అనేదాంట్లో సందేహంలేదు. మర్రిగూడ మండల కేంద్రంగుండా రైతు వేదిక ముందునుండి వెళ్లే ఈ రహదారి దుస్థితి కొన్నేళ్లుగా నిర్లక్ష్య దూరంలో ప్రభుత్వం అధికారులు, ప్రజా ప్రతినిధులు చూస్తున్నారేతప్ప నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే సందేహం ఏమాత్రం లేదు. వాహనచోదకులారా...నాగోదును పట్టించుకోవడానికి సంబంధిత అధికారులకు విన్నవించండి. కనీసం తాత్కాలిక మరమ్మత్తులతోనైనా ఈ రహదారిని బాగుపరిచి సమీపంలో ఉన్న ప్రజాపాలన యంత్రాంగానికైనా కనువిప్పు కలిగేలా నన్ను మరమ్మత్తులు చేపట్టేందుకు జిల్లా అధికారులకు ఫిర్యాదులు

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

చిట్యాల రూరల్, మే 19, (ప్రభాతవార్త) గుండ్రాంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు, అంబేద్కర్ మెమోరియల్ యువజన సంఘం అధ్యక్షుడు బుస్సు మధుసూదన్ మాతృమూర్తి పార్వతమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆమె నివాసానికి వెళ్లి పార్వతమ్మ చిత్రపటానికి పూలు నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఎమ్మెల్యే వెంట కాటం వెంకటేశం, గుడిపాటి లక్ష్మీనర్సింహ, నమ్ముల విజయ్ కుమార్ గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, అద్దెల లింగారెడ్డి, బండ కిష్టయ్య, దుబ్బ కుమారస్వామి, గోవగోని నర్సింహ, దోర్నాల రామచంద్రయ్య, బొడిగె బాలరాజు, అన్నెబోయిన రమేష్, చెరుకు వెంకటేష్, రాచకొండ సత్తయ్య, రాచకొండ మల్లయ్య ఉన్నారు.

## అనాథలైన బాలలకోసం సహాయం అందించిన మల్లేష్ మిత్రులు



గట్టుప్పల్,19మే,(ప్రభాతవార్త): వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ ఇటీవల హత్యగావించబడగా, అతని భార్య నిందితురాలిగా అరెస్టు కావడంతో, వారి సంతానం ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. విషయం తెలుసుకున్న మల్లేష్ తోటి పాఠశాల మిత్రులు అనాథలైన చిన్నారులను ఆదుకోవడానికి సహృదయంతో ముందుకు వచ్చారు. పిల్లలకు సహకారం అందించడానికి మల్లేష్ స్నేహితులు భీమనపల్లి రాజు, బద్దం వెంకటేష్, కందాల నరేష్, పలమల్ల సంపత్‌రెడ్డి, వనం ప్రవీణ్, చిక్కుల వెంకన్న జెసిపి, దోటి చంద్రశేఖర్, భీమనపల్లి శేఖర్, రావుల వెంకన్న, వనం బాలకృష్ణ, కాంచనపల్లి సతీష్‌కుమార్, హరినాథ్, చిక్కుస్వామి, వల్లపు శ్రీశైలం, రావుల బాబు, తలకోల మధుకర్‌రెడ్డి, చిక్కుల వెంకటేష్, వల్మడ షేక్ చిన్నగాలబ్, కర్నాటి కిరణ్ కుమార్, షేక్ పెద్ద గాలబ్‌లు తామంతా కలిసి సమకూర్చిన 24వేల రూపాయలను చిన్నారుల పేరున అకౌంట్ ఓపెన్‌చేసి ఫిక్స్డ్ డిపాజిట్ చేసి, డిపాజిట్ పత్రాలను వారికి అందించారు. మంచి మనసుతో దాతలు ముందుకు వచ్చి ఆ చిన్నారులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. దాతలు చేసే ఏ చిన్న సహాయమైనా చిన్నారులకు ఎంతో సహకారంగా ఉంటుందని అన్నారు. పలువురు మల్లేష్ స్నేహితుల దాతృత్వాన్ని కొనియాడారు.

## ఘనంగా పుచ్చలపల్లి వర్ధంతి



మర్రిగూడ,19మే,(ప్రభాతవార్త): జాతీయ సిపిఎం పార్టీ వ్యవస్థాపక నిర్మాత, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం పూలమాలలు వేసి ఆ మహనీయునికి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరికీ విద్య, విజ్ఞానం, వైద్యం, తిండి, ఇల్లు అందినప్పుడే నిజమైన స్వాతంత్ర్యం అన్న గొప్ప నాయకుడు కామ్రేడ్ సుందరయ్య అని, ఆయన తన జీవితం ప్రజలకోసం అంకితం చేశారని కొనియాడారు. సమసమాజంపై, అంటరానితనంపై పోరాటం చేశారని, అంతేకాకుండా ప్రజా ప్రతినిధిగా తనదైన శైలిలో పాలకవర్గ ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరగని పోరాటం చేశారని అన్నారు. ఆయనను తెలుగువారు చరిత్రలో చిరస్థాయిగా నిలిపారన్నారు. వారికి మర్రిగూడ మండల కమిటీ తరుపున విప్లవ జోహార్లు అర్పిస్తూ, ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, ఆశయ సాధనకోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండలకమిటీ సభ్యులు నీలకంఠం రాములు, కొట్టం యాదయ్య, సల్వోజు రామలింగాచారి, ఏరుకొండ శంకర్, పోలగోని రాములు, మంచాల మండలం బందనేమూరు గ్రామ మాజీ సర్పంచ్ పల్లె వీరయ్య, తదితరులు పాల్గొన్నారు.

## టియుడబ్ల్యుజె(హెచ్-143) మండల నూతన కమిటీ ఎన్నిక

చండూరు,19మే,(ప్రభాతవార్త): టియుడబ్ల్యుజె(హెచ్-143) సంఘం చండూరు మండల నూతన కమిటీని ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డు సతీష్‌గౌడ్ అధ్యక్షతన మండల కేంద్రంలోని స్థానిక సాయిదుర్గా కాంప్లెక్స్‌లో సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బోయపల్లి రమేష్‌గౌడ్(దిశ), ప్రధాన కార్యదర్శిగా ఆడెపు పరమేష్(మహాన్యూస్), ఉపాధ్యక్షుడిగా చినపాక శ్రీను(రాజ్‌న్యూస్)లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనియన్ ఆదేశాలమేరకు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. కాగా పూర్తిస్థాయి కమిటీని అతిత్వరలోనే ఏర్పాటు చేయడం జరుగుతుందని సంఘం నియోజకవర్గ అధ్యక్షులు సతీష్‌గౌడ్ తెలిపారు. ఈ సమావేశంలో సీనియర్‌జర్నలిస్ట్ తండు సాగర్‌గౌడ్, జర్నలిస్టులు వరికుప్పల సురేష్, కురుపాటి శ్రవణ్ కుమార్, పిట్టల రాంబాబు, కొత్త గంగాధర్‌గౌడ్, భగవంతు, కట్ట వెంకన్న, కళ్లెం సురేందర్‌రెడ్డి, అబ్బనబోయిన రవి, గంజి రాము, ఐరిగి సుధాకర్, సంకబుడ్డి శంకర్, అన్నెపర్తి మల్లేష్, మొగుదాల శేఖర్‌గౌడ్, కల్లెట్ల శంకర్, పాల్గొన్నారు.





## ఆర్ఎంపిలపై దాడులు ఆపాలి...గ్రామీణ వైద్యులుగా గుర్తించాలి

చండూరు రూరల్,19మే,(ప్రభాతవార్త): గ్రామీణ ప్రాంత వైద్యుల(ఆర్ఎంపి)పై ప్రభుత్వం చేస్తున్న దాడులు వెంటనే ఆపాలని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు నలపరాజు రామలింగయ్య అన్నారు. సోమవారం మండల పరిధి లోని బంగారిగడ్డ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో పేద ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ, వారి ఆరోగ్య పరిరక్షణకు తమవంతుగా కృషి చేస్తూ జీవనోపాధి పొందుతున్న ఆర్ఎంపిలపై ప్రభుత్వం చేపడుతున్న అక్రమ దాడులను తక్షణమే ఆపాలని, వారిని గ్రామీణ వైద్యులను గుర్తించి ప్రభుత్వం గుర్తింపుకార్డులు జారీ చేయాలన్నారు. లేనిపక్షంలో జిల్లాలోని ఆర్ఎంపిలను సమీకరించి పెద్ద ఎత్తున నిరసన, ధర్నాలు చేపట్టి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి మండల అధ్యక్షుడు దోటి వెంకన్న, ప్రధాన కార్యదర్శి జెల్లా శ్రీను, ఆర్ఎంపి వైద్యులు సంగెపు మల్లేష్, నాగిళ్ల శంకర్, వెంకటరెడ్డి, పగిళ్ల నారాయణ, దూదిమెట్ల బాలరాజు, తదితరులు పాల్గొన్నారు.

# దేశ రక్షణలో ఆర్మీ చూపిన తెగువ అభినందనీయం

చిట్యాల, మే 19, ప్రభాతవార్త

చిట్యాలలో సోమవారం టీయూడబ్ల్యూజే ఐజేయు మండల కమిటీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ నిర్వహించారు. సిఐ కె నాగరాజు హాజరై పహెల్గాం దాడి అనంతరం భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ పోరులో అమరుడైన వీర జవాన్ మురళి నాయక్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ దేశ రక్షణలో ఆర్మీ చూపిన తెగువ అభినందనీయమని ప్రతి ఒక్కరు ఒక సైనికుడిలా మారి దేశ



సమగ్రతను, సమైక్యతను కాపాడేలా జాతీయ భావాన్ని చాటాలన్నారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే ఐజేయు జిల్లా ఉపాధ్యక్షుడు ఏళ్ల బయన్న జిల్లా సహాయ కార్యదర్శి పెద్ది నరేందర్, మండల అధ్యక్షుడు మెండే వెంకన్న, ప్రధాన కార్యదర్శి పోకల కరుణాకర్, కోశాధికారి చెరుపల్లి శ్రీను, మాజీ మున్సిపల్ ఛైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మాజీ ఏఎంసీ ఛైర్మన్ క్యాట వెంకటేశం, నాయకులు పోకల దేవదాస్, జిట్టా నగేష్, జడల ఆది మల్లయ్య, కనకదుర్గ ఆలయ ఛైర్మన్ మారగోని ఆంజనేయులు, మాస శ్రీనివాస్, ఎస్కె షరీఫ్, గ్యార మారయ్య, జడల చిన్న మల్లయ్య, పందిరి శ్రీనివాస్ పొన్నం లక్ష్మయ్య ఆగు అశోక్, తెరటిపల్లి హనుమంతు, వనమా వెంకటేశ్వర్లు, గ్యార శేఖర్ తదితరులు పాల్గొన్నారు.




## అస్తవ్యస్తంగా ధాన్యం కొనుగోలు : చిరుమర్తి

చిట్యాల, మే 19, ప్రభాతవార్త

జిల్లాలో ధాన్యం కొనుగోలు అస్తవ్యస్తంగా మారాయని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య విమర్శించారు. సోమవారం చిట్యాల మాట్లాడుతూ రైతులు ధాన్యం కేంద్రాల వద్ద రోజుల తరబడి కొనుగోలు కోసమే ఎదురు చూడవలసి వస్తుందని అన్నారు. కొన్ని కేంద్రాలలో సుమారు నెలరోజులు దాటిన ధాన్యం కొనడం లేదని భూభారతి ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాల పేరుతో అధికారులు రైతులను గాలికి వదిలేసారని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్నీ తరలించేందుకు లారీలను సమకూర్చలేదని లారీ కాంట్రాక్టర్ సైతం అధికార పార్టీల అండతో నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. రైస్ మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి కోసం రెండు నుండి మూడు కిలోల వరకు ధాన్యాన్ని దోచుకుంటున్నారని లేదంటే దిగుమతి జాప్యం చేస్తున్నారని విమర్శించారు. సన్నం ధాన్యం కొనుగోలు లేదు, బోనస్ లేదని విమర్శించారు. ఇది అదనుగా కొందరు అధికార పార్టీ నాయకులు పక్క రాష్ట్రాల నుండి సన్న బియ్యం తీసుకువచ్చి బోనస్ కోసం కేంద్రాల ద్వారా విక్రయిస్తున్నారని, దానికి నిదర్శనం పెద్దఊర మండలంలో కాంగ్రెస్ నాయకుల అరెస్టు అని వివరించారు. ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన వరి, నిమ్మ, బత్తాయి



తోటలు ఎండి పంట నష్ట పోయిన రైతులకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. మూసి ప్రక్షాళన అంటూ గొప్ప గొప్ప మాటలు చెప్పి, పేదల కూల్చారే తప్ప ప్రక్షాళన ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదని విమర్శించారు. ఈ సమావేశంలో ఆవుల ఐలయ్య యాదవ్, సుంకరి యాదగిరి గౌడ్, రుద్రారం బిక్షం, వెంకటేష్ గౌడ్, జిట్టా శేఖర్ తదితరులు ఉన్నారు.

## టీఈఎంజేయూ అధ్యక్షుడిగా శ్రీకాంత్

చిట్యాల, మే 19, ప్రభాతవార్త



టీయూడబ్ల్యూజె హెచ్143 అనుబంధ సంఘం టీఈఎంజేయూ తెలంగాణ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్ యూనియన్ సంఘం నకిరేకల్ నియోజకవర్గ నూతన కమిటీ ని ఎన్నుకున్నట్లు నకిరేకల్ నియోజకవర్గ టీయూడబ్ల్యూజె హెచ్143 ఇంచార్జ్ కొమ్ము యాదగిరి ఒక ప్రకటనలో తెలిపారు. టీఈఎంజేయూ నియోజకవర్గ అధ్యక్షుడుగా కోల్లోజు శ్రీకాంత్, ఉపాధ్యాకులుగా మారగోని శ్రవణ్, బంటు రమేష్, ప్రధానకార్యదర్శిగా గూడపురి లవకుశ, కార్యదర్శులుగా బందారు చంద్రశేఖర్, కందుల వెంకట్, కోశాధికారిగా దోరేపల్లి శంకర్, సంయుక్త కార్యదర్శులుగా అంతటి నాగరాజు, కదిరి వీరేందర్, ప్రచార కార్యదర్శులుగా గునగుంట్ల లింగస్వామి, బోస్కా వెంకట్ యాకూబ్, కార్యవర్గ సభ్యులుగా సంతోష్, కొమిదాల మహేందర్రెడ్డి, కోల్లోజు వెంకటేశ్వర్లు, హరీష్ సల్మేడలతో పాటు సలహాదారుడుగా కందిమళ్ళ గోపాల్ రెడ్డి లు ఎంపికయ్యారు. ఎన్నికైన సభ్యులు మాట్లాడుతూ తమ ఎన్నికకు సహకరించిన టియుడబ్ల్యూజే హెచ్ 143 జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వీరస్వామి, జిల్లా ఉపాధ్యక్షుడు బుస్సా శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు మూడ వేణు, చిరబోయిన మల్లేష్, నకిరేకల్ నియోజకవర్గం అధ్యక్షుడు కొమ్ము యాదగిరి లకు కృతజ్ఞతలు తెలిపారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ప్రసన్న రాజ్



ప్రభాతవార్త నకిరేకల్ మే 18

ఈరోజు నకిరేకల్ మున్సిపాలిటీకి చెందిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు మెంబర్ వంటపాక సుందర్ కూతురి వివాహా రిసెప్షన్లో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నలగాటి ప్రసన్న రాజ్ గ నల్లగొండ జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, నార్కట్పల్లి మాజీ ఎంపీపీసూది రెడ్డి నరేందర్ రెడ్డి,నకిరేకల్ మాజీ మార్కెట్ చైర్మన్ చల్లాకృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పుల్లెంల ముత్తయ్య ,మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, మాజీ పిఎసిఎస్ చైర్మన్ నూక సైదులు, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎల్లపురెడ్డి సైదిరెడ్డి, చెరుకు వెంకటాద్రి, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మరువలేనివి



చిట్యాల రూరల్, మే 19, ప్రభాతవార్త :

పుచ్చలపల్లి సుందరయ్య సేవలు మవువలేనివని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు మల్లం మహేష్ అన్నారు. ఉద్యమమే ఊపిరిగా పోరాటం చేసిన పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతిని సోమవారం చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సుందరయ్య జీవిత చరిత్రలోని కొన్ని అంశాలను గుర్తు చేశారు. ఆయన చేసిన సేవలు, త్యాగాలు మారువలేనివని కొనియాడారు. ఈకార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు అరూరి శ్రీను, పంది నరేష్, వివిధ ప్రజా సంఘాల నాయకులు దేశబోయిన నర్సింహా, లింగస్వామి, నాతి వెంకటరామయ్య, అరూరి శంభయ్య, దుర్గయ్య, చిర్రగోని లింగయ్య, అరూరి నర్సింహా, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాలింగేశ్వర స్వామి కళ్యాణం

చిట్యాల, మే 19, ప్రభాతవార్త



చిట్యాల మున్సిపల్ పరిధిలోని శివనేనిగూడెం గ్రామంలో గల శ్రీ పార్వతి సమేత మహా లింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా కనుల పండగ నిర్వహించారు. సోమవారం జరిగిన కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్యఅతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జడల చిన్నమల్ల యాదవ్, కనకదుర్గ దేవాలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్, పాల్గొన్నారు.

## ఘనంగా సుందరయ్య వర్ధంతి వేడుకలు

కట్టంగూర్ ఏప్రిల్ 19, ప్రభాతవార్త



నవ సమాజ స్థాపన లక్ష్యంగా పనిచేసిన మహా నాయకుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం మండల పార్టీ కార్యదర్శి పెంజర్ల సైదులు అన్నారు. సోమవారం కట్టంగూరు మండల కేంద్రంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పెంజర్ల సైదులు మాట్లాడుతూ ఉన్నత కుటుంబంలో జన్మించినప్పటికీ పేదలు దోపిడీకి గురవుతున్న తీరును పరిశీలించి దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మించిన నాయకుడు అని కొనియాడారు. కుల వివక్షకు వ్యతిరేకంగా ఆనాడు సహపంక్తి భోజనాలు ఏర్పాటు చేసి మానవులంతా సమానమే అని చాటినాడని అన్నారు. పేదల కోసం చౌక దుకాణాలు నడిపిన మహానేత అని ,అసెంబ్లీకి పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి నిరాడంబర జీవితాన్ని గడిపిన సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శప్రాయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు గుడుగుంట్ల రామకృష్ణ, చిలుకూరు సైదులు, శాఖ సభ్యులు కంచర్ల సాగర్ రెడ్డి, ముస్కు రవీందర్, గొలుసుల సత్తయ్య పాల్గొన్నారు.

## అధికారులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు

చిట్యాల రూరల్, మే 19, ప్రభాతవార్త



:వెలిమినేడు వీ ఏ సీ ఎ స్ అధికారులు, నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎం ఆర్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి ఫిర్యాదు చేశారు. వెలిమినేడు పీఏసీఎస్ పరిధిలోని వెలిమినేడు, పెద్దకాపర్తి గ్రామాల్లో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాల్లో ఒకే రకమైన ధాన్యానికి ఏ గ్రేడ్, బి గ్రేడ్లు రాస్తున్నారని, వీటితో పాటుగా క్వింటాలుకు 3 నుంచి 5 కిలోలు వరకు తరుగు అధికంగా తీస్తూ రైతులకు రసీదులు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## సుందరయ్య 40 వర్ధంతి.



ప్రభాతవార్త కేతేపల్లి మే 19

కేతేపల్లి మండల కేంద్రంలోని ఎన్ఎస్ఆర్ భవన్ లో సిపిఎం పార్టీ కేతేపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40 వర్ధంతి కార్యక్రమాన్ని జరుపుకున్నారు,ఈ సందర్భంగా సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు, కార్యకర్తలను ఉద్దేశించి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొజ్జ చిన్న వెంకులు మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత ప్రజల కోసం తన జీవితాన్నే ధార పోసిన మహనుభావుడు సుందరయ్య అని అన్నారు, నేటి రాజకీయ నాయకులకు నేటి యువతరానికి సుందరయ్య మార్గదర్శి అని అన్నారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి లూర్దు మారయ్య, మండల కమిటీ సభ్యులు చెరుకు సత్య, చౌగోని నాగయ్య ,వంగూరి వెంకన్న ,పేరిక మల్లయ్య, సిపిఎం పార్టీ నాయకులు వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హరితహారం చెట్లు నరికివేత అధికారులకు సమన్వయం ఉంటే పచ్చదనం ఉండేది

*మే 19 ప్రభాతవార్త తిప్పర్తి*



విద్యుత్ తీగలపై వేలాడుతున్న చెట్లు కొమ్మలు తొలగింపు పేరుతో విద్యుత్ సిబ్బంది వాటిని నరికి వేస్తున్నారు హరితహారం పథకంలో భాగంగా మండలంలోని అద్దంకి నార్కట్పల్లి రాష్ట్రీయ రహదారికి రెండు వైపులా మొక్కలు నాటారు ప్రస్తుతం అవి ఏపుగా పెరిగి చెట్లుగా మారాయి తిప్పర్తి నుంచి నలగొండ కి వెళ్లే రహదారిలో విద్యుత్ తీగల చెట్లకు తాకుతున్నాయని విద్యుత్ సిబ్బంది కొమ్మలతోపాటు చెట్లను కూడా నరికి వేస్తున్నారు



అదేవిధంగా తిప్పర్తి మండల కేంద్రంలోని గత 50 సంవత్సరాలుగా ఉన్న చెట్టును కూడా ఇటీవల పూర్తిగా తొలగించారు పల్లె ప్రకృతి వనాలలోనూ విద్యుత్ తీగలు కొమ్మలకు తగులుతున్నాయని చెట్లను నేలకుర్చారు. లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు ముందు చూపు లేకుండా విద్యుత్తు లైన్ల కింద మొక్కలు నాటడంతో క్షేత్రస్థాయిలో ఈ దుస్థితి నెలకొందిని పలువురు వాపోతున్నారు పంచాయతీ విద్యుత్ శాఖల అధికారుల మధ్య సమన్వయం ఉంటే ఇలా పచ్చదనం కనుమరుగ అయ్యే పరిస్థితి వచ్చేది కాదని స్థానికులు అభిప్రాయపడుతున్నారు

## చిల్కాపురం గ్రామం లో ఇండ్ల స్థలాల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి

*తిరుమలగిరి సాగర్ ప్రభాతవార్త మే 19:*

మండల పరిధి చిల్కాపురం గ్రామం లో నాగార్జున సాగర్ శాసనసభ్యులు కుందూరు జైవీర్ రెడ్డి ఎమ్మెల్సీ శంకర్ నాయక్ కలిసి సోమవారం సుమారు 130 మంది పేద కుటుంబాలకు ఇండ్ల స్థలాల పంపిణీ చేశారుఈ సందర్భంగా జైవీర్ మాట్లాడుతూ పేదల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష ్యం అని గత ప్రభుత్వం పేదలకి చేసింది ఏమి లేదు అని ఈ రోజు దాదాపు నాలుగు ఎకరాల స్థలంలో పేదలకి ఇండ్ల స్థలాలు పంపిణీ చేసి పేద వర్గాల అభివృద్దే మా లక్ష ్యం అని నిరూపించాము అని అన్నారు.ఎమ్మెల్సీ శంకర్ నాయక్ మాట్లాడుతూ ఆనాడు ప్రతి ఊరికి ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని ఈ రోజు ప్రతి బీద కుటుంబనికి సన్నం బియ్యం పంపిణీ చేసి వారి జీవితాలలో వెలుగులు చూస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ అనిల్ కుమార్,మండల ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శి వినోద్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ కాసాని చంద్రశేఖర్ యాదవ్, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణ నాయక్,తి.రీ ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్



కుమార్, మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్, సీనియర్ నాయకులు సాగర్ రెడ్డి, వల్లందాస్ వెంకటేశ్వర్లు గౌడ్, కమ్మంపాటి శ్రీను, ప్రభాకర్ రెడ్డి చంద్రకళ, శాగం రాఘవ రెడ్డి , ముని నాయక్, భాను రెడ్డి, లాలు నాయక్,మన్నెం శ్రీను,తూటిపల్లి లక్ష్మి ్మ నారాయణ, ఖమ్మంపాటి యల్లయ్య, పుల్లయ్య, బుచ్చిబాబు,లింగయ్య,చిన్న పాపయ్య, కొత్త నాగేశ్వర్ రావు,వల్లందాస్ సైదులు గౌడ్,చిట్టి, ద్రోనా చారి,లచ్చయ్య,మన్నెం కోటి,ఎస్ కే ఖలీల్, కొర్రపిడత మల్లయ్య గ్రామ యువత, మహిళ సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## అనాథలైన బాలలకోసం సహాయం అందించిన

### మల్లేష్ మిత్రులు

*గట్టుప్పల్,19మే,ప్రభాతవార్త:*

వెల్మకన్నె గ్రామానికి చెందిన వల్లపు మల్లేష్ ఇటీవల హత్యగావించబడగా,అతని భార్య నిందితురాలిగా అరెస్టు కావడంతో,వారి సంతానం ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు.విషయం తెలుసుకున్న మల్లేష్ తోటి పాఠశాల మిత్రులు అనాథలైన చిన్నారులను ఆదుకోవడానికి సహృదయంతో ముందుకు వచ్చారు.పిల్లలకు సహకారం అందించడానికి మల్లేష్ స్నేహితులు భీమనపల్లి రాజు,బద్దం వెంకటేష్,కందాల నరేష్,చలమల్ల సంపత్‌రెడ్డి, వనం ప్రవీణ్,చిక్కుల వెంకన్న జెసిపి,దోటి చంద్రశేఖర్,భీమనపల్లి శేఖర్,రావుల వెంకన్న, వనం బాలకృష్ణ,కాంచనపల్లి సతీష్‌కుమార్,హరినాథ్,చిక్కుల స్వామి,వల్లపు శ్రీశైలం,రావుల బాబు,తలకోల మధుకర్‌రెడ్డి,చిక్కుల వెంకటేష్,చల్మడ షేక్ చిన్నగాలబ్,కర్నాటి కిరణ్ కుమార్,షేక్ పెద ్దగాలబ్‌లు తామంతా కలిసి సమకూర్చిన 24వేల రూపాయలను చిన్నారుల పేరున అకౌంట్ ఓపెన్‌చేసి ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి,డిపాజిట్ పత్రాలను వారికి అందించారు.మంచి మనసుతో దాతలు ముందుకు వచ్చి ఆ చిన్నారులను ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.దాతలు చేసే ఏ చిన్న సహాయమైనా చిన్నారులకు ఎంతో సహకారంగా ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా పలువురు మల్లేష్ స్నేహితుల దాతృత్వాన్ని కొనియాడారు.



## హత్య కేసులో నిందితులకు పీడి యాక్ట్ కేసు నమోదు

*నూతనకల్... మే 19 ప్రభాతవార్త..*




మండల పరిధిలోని మిరియాల గ్రామంలో మార్చి 17వ తేదీన జరిగిన మ్నే చు చక్రయ హత్య కేసులో ఇద్దరి వ్యక్తులపై పిడి యాక్ట్ కేసు నమోదు అయినట్లు తుంగతుర్తి సీఐ నరసింహా తెలిపారు సోమవారం నిందితులను హైదరాబాదులోని చంచల్గూడా జైలుకు తరలించినట్లు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతలకు ఆటంకం కలిగించిన ఇద్దరూ కనకటి వెంకన్న కనకటి శ్రావణ్ పై పిడి యాక్ట్ పెట్టినట్లు తెలిపారు ఎవరైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించినట్లయితే వారి పైన కూడా కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు నిందితులను చంచల్గూడా సెంట్రల్ జైలు నందు అధికారులకు అప్పగించినట్లు వారు తెలిపారు

## నారీ శక్తిని ప్రపంచానికి చాటాలి

### బీజేపీ నాయకురాలు బండారుశైలజ

*..జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:*

భారతదేశంలోని మరాఠా మాల్వా రాజ్యానికి చెందిన అహల్యబాయి రాణి హోల్కర్ న్యాయమైన పాలకురాలుగా, నైపుణ్యం కలిగిన పరిపాలనాధికారిణిగా , గొప్ప నిర్మాణకర్త, దాతగాఆమె జీవితం ప్రజా సంక్షేమానికి అంకితం చేశారని ముఖ్య అతిథి బండారు శైలజ అన్నారు.




## ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

*హాలియా, ప్రభాతవార్త, మే19:*



పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి ్మ షాదీ ముబారక్ ఉన్నధని అనుముల మండల ఇంచార్జ్ తహసిల్దార్ రఘు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి అన్నారు. సోమవారం అనుముల మండల పరిధిలోని కొత్తపల్లి రైతు వేదికలో 132 మంది లబ్ధిదారులకు రూ.1కోటి 32 లక్షల కళ్యాణ లక్ష్మి ్మ, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల ప్రభుత్వమని పేదింటి ఆడబిడ్డల పెళ్ళిళ్లకు ఇబ్బందులు పడవద్దని ప్రభుత్వం ప్రతి ఆడపిల్ల పెళ్లికి కానుకగా అందజేస్తుందని తెలిపారు. మహిళలు ఈ డబ్బులను వృధా చేయకుండా అవసరాలకు వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆర్ ఐ నవీన్ తక్కెళ్ళపల్లి సైదులు, మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్, చేరుపల్లి ముత్యాలు, పాండు నాయక్, సజ్జల రఘుపతి రెడ్డి, యాచారం గ్రామ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, బూడిద విజయ్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్యం వికటించి మహిళ మృతి

*.సూర్యాపేట టౌన్, మే19, ప్రభాతవార్త:*

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి గత 20 రోజుల క్రితం జిల్లా కేంద్రంలో నివాసముండే ఓ మహిళ గర్భసంచి సమస్య ఉందని వెళ్లింది. అయితే పరీక్షి ంచిన వైద్యులు గర్భసంచిలో బుడిగలు వచ్చాయని, వెంటనే ఆపరేషన్ చేయాలని చెప్పడంతో ఆ మహిళ కుటుంబ సభ్యులు ల్యాప్రోస్కోపి ద్వారా ఆపరేషన్ చేయాలని కోరడంతో వెంటనే వైద్యులు ల్యాప్రోస్కోపి ద్వారా ఆపరేషన్ చేస్తుండగా కడుపులో పేగు కట్టయింది. ఆ విషయం కుటుంబ సభ్యులకు చెప్పి నార్మల్ ఆపరేషన్ చేస్తే సెట్ అవుతుందని చెప్పి వైద్యులు ఆరు గంటల పాటు వైద్యం చేశారు. అయినా ఆ మహిళకు బ్లడ్ బీడింగ్ అవుతూనే ఉన్నా వారం రోజుల పాటు అలాగే ఆ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ చేశారు. తీరా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ఆసుపత్రికి ఆసుపత్రి యాజమాన్యమే తరలించి చికిత్స అందించారు. కాగా హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అయితే ఇదే ఆసుపత్రిలో పని చేస్తున్న ఓ డాక్టర్ చైనా ఎంబీబీఎస్‌తో ఎండీగా చెలామణి అవుతూ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం సభ్యుల తనిఖీలో బయటపడింది. సదరు నకిలీ డాక్టర్‌పై సైతం కేసు నమోదు అయినా ఆ ఆసుపత్రి యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాగా ఒక ప్రాణం పోయాక జిల్లా వైద్యాదికారి సోమవారం శ్రీసాయిగణేష్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని సీజ్ చేయడం గమనార్హం.






# ప్రైవేట్ ఆసుపత్రుల, పాఠశాలల్లో అధిక ఫీజులపై పోరాటాలు

## డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నవీన్

*హుజూర్ నగర్ టౌన్, , ప్రభాతవార్త :*

జిల్లాలోని ప్రైవేట్ ఆసుపత్రుల, పాఠశాలల అధిక ఫీజుల దోపిడీపై పోరాటాలు సాగిస్తామని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య( డివైఎఫ్ఐ) జిల్లా కార్యదర్శి బోయిళ్ళ నవీన్ అన్నారు. సోమవారం హుజూర్ నగర్ పట్టణంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో డివైఎఫ్ఐ 18వ పట్టణ సభలో ముఖ్య అతిథిగా ఆయ న పాల్గొని మాట్లాడుతూ జిల్లాలో కొంతమంది వైద్యాధికారుల అవినీతి వల్ల ప్రైవేట్ ఆస్పత్రుల్లో అనుమ తులు లేకుండానే మెడికల్ షాపులు, రక్త పరీక్ష కేంద్రాలు నడుపుతున్నారని, అనేక ప్రైవేట్ ఆసుపత్రిలో పనిచేస్తు న్న వైద్యులు లాభార్జన ధ్యేయంగా




దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలలో చదువులకన్నా ఫీజులు ఎక్కువయ్యాయని, పుస్తకాలు, పెన్నులు, టైలు పాఠశా లలో అనుమతులు లేకుండా అమ్ముతున్న విద్యాధికారుల నియంత్రణ లేకుండా పోయిందని అన్నారు. అధికారుల అవినీతి వల్ల ప్రైవేట్ మెడికల్ విద్యా మాఫియా రెచ్చిపోతుందన్నారు. ఈ విషయంలో భవిష్యత్తు పోరాటాలు నిర్వహిస్తామ ని అన్నారు. ఈ సందర్భంగా నూతన డివైఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడిగా ఇందిరాల నరేష్, ఉపాధ్యక్షుడిగా రామాల అనిల్ ప్రధాన కార్యదర్శిగా మీసాల వీరబాబు, సహాయ కార్యద ర్శిగా గొబ్బి అబ్రహం, కోశాధికారిగా నకిన బోయిన శంకర్ తో పాటు 15 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకు న్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డివిజన్ అధ్యక్షుడు పల్లె వెంకట్ రెడ్డి , రైతు సంఘం నాయకులు దుగ్గి. బ్రహ్మం, సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను, రైతు సంఘం నాయకులు రేపాకుల మురళి డివైఎఫ్ఐ నాయకులు పాలపాటి నరసింహా రావు, ఇందిరాల శివ, ఇందిరాల ప్రేమ్ కుమార్, గూడె పు వీరేష్, నర్సి ంగ్ వంశీ, దుగ్గి రేణుక, తురక వినయ్, ఉపతల రాము, ఇంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు...

# నియోజకవర్గ సర్వతో ముఖాభివృద్ధికి కృషి..

*కోదాడ, మే 19, ప్రభాతవార్త:*

కోదాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరిచేందుకు కృషి చేస్తున్నామని స్థానిక శాసన సభ్యురాలు నలమాధపద్మావతి రెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలకు కావలసిన మౌలిక సదుపాయాల కల్పన సాగునీరు ఏర్పాటు తదితర అంశాలలో ఎప్పటికప్పుడు ప్రజల నుండి అభిప్రాయాలను సేకరిస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామన్నారు సోమవారం ఆమె మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి పనులపై సమీక్ష నూతన నిర్మాణాల శంకుస్థాపన కార్యక్రమాలలో పాల్గొన్నారు. మండల పరిధిలోని రెడ్ల కుంట సమీపంలో రూ 38.31 కోట్లతో నిర్మాణం చేస్తున్న రెడ్ల కుంట ఎత్తిపోతల పథకం పనులపై సంబంధిత అధికారులు , కాంట్రాక్టర్ , రైతులతో సమీక్షా సమావేశం నిర్వహించి సెప్టెంబర్ నాటికి రెడ్ల కుంట ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేసి వినియోగం లోకి తీసుకు రావాలని అధికారులను, సంబంధిత కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ ఎత్తిపోతల పథకం ద్వార సుమారు 4460 ఎకరాలకు సాగునీరు అంద నుందన్నారు. మండల పరిధిలోని, కూచిపూడి లో రూ 12 కోట్లతో 5.5 కిలోమీటర్ల మేర కూచిపూడి నుండి తొగర్రాయి వరకు నిర్మాణం చేయనున్న ఆర్ అండ్ బి డబుల్ రోడ్డు కు శంకుస్థాపన చేసి రోడ్డు ను ఆరు నెలల్లో పూర్తి చేయాలని అధికారులను ,కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం పట్టణంలోని బస్టాండ్ లో బస్టాండ్ ఆధునీకరణ పనులను పరిశీలించి



డిఎం, ఇతర సిబ్బందితో జరుగుతున్న పనులపై సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ తండా లో రూ 2.50 కోట్లతో నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ శాసనసభ్యులు వేనేపల్లి చందర్రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తూ మాటి వరప్రసాదరెడ్డి, మండలపు శేషు, బాల్రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వివిధ శాఖల సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు

## హజ్ యాత్ర ద్వారా మక్కా సందర్శన ప్రతి ముస్లిం చేయాలి



*హుజూర్‌నగర్‌టౌన్ మే 19 ప్రభాతవార్త*

ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర ద్వారా మక్కాను సందర్శించాలని ముఫ్తీ మహ్మద్‌గౌసుద్దీన్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణం నుం చి హజ్ యాత్రకు వెళుతున్న హెడ్ కానిస్టేబుల్ షేక్ రఫీని పలువురు ముస్లిం నాయకులు ఎండి. అజీజ్ పాషా ఆధ్వర్యంలో ఉస్మానియా మజీద్‌లో ఘనంగా పూల మాలలతో సత్కరించారు. ఈ సందర్భంగా ముఫ్తీ మహ్మద్ గౌసుద్దీన్ మాట్లాడుతూ ముస్లింలు మక్కా యాత్ర ద్వారా కాబా సందర్శనతోపాటు ఆరాఫత్ మైదానం లో అల్లాను తమ పాపాల విషయంలో క్షమాపణ కోరుకుంటారని, అలాగే జైమ్లు పవిత్ర స్థలాన్ని స ందర్శించడంతోపాటు పవిత్రమైన నీటితో స్నానం చేస్తారని, మ క్కా మసీదులో ప్రార్థన అనంతరం మదీనా వెళ్లి మహ్మద్ ప్రవక్త సమాధిని సందర్శించి యాత్రను పూర్తి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనార్టీ నాయకులు హాజీ అబ్దుల్ మజీద్, మౌలానా మకూ స్ద్ సాహెబ్, రషీద్ భాయ్, మజార్ ఖాన్, సిరాజ్, లతీఫ్, నయిం, బాషా, రజాలి బాబా, సుభానీ, మీరా, జానిమియా, ఖా జావలి, మొయిన్, రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదమ్మ మృతదేహానికి వేముల ఘన నివాళి

*చిట్యాల రూరల్, మే 19, ప్రభాతవార్త*

మండలంలోని గుండ్రాపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ రాచకొండ శ్రీనివాస్ మాతృమూర్తి రాచకొండ యాదమ్మ రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆదివారం మృతి చెందింది. ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం ఆగ్రామంలోని యాదమ్మ నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు.

## అక్రమంగా తరలిస్తున్న గోవుల లారీ పట్టివేత

*చింతపల్లి,19మే,ప్రభాతవార్త:*



కొండ మల్లేపల్లి నుండి హైద్రాబాద్‌కు అశోక్ లేల్యాండ్ వాహనంలో అక్రమంగా తరలిస్తున్న 3 ఆవులను, 3లేగదూడలను పోలీసులు పట్టుకున్నారు. చింతపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చింతపల్లి మండల కేంద్రంలో ఆదివారం రాత్రి సాయిబాబా దేవాలయ సమీపంలో వాహనాల తనిఖీలో భాగంగా ఒక వాహనంలో ఆవులను ఒకదానిపై ఒకటి వేసి హింసిస్తూ కబేళాలకు తరలిస్తుండగా, వాటికి ఎలాంటి అనుమతి లేదని గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకొని, కారకులైన దేవరకొండ మండలం ఎర్రగుంటపల్లి గ్రామానికి చెందిన డ్రైవర్ ముచ్చర్ల కొండలును నిందితులుగా గుర్తించినట్లు తెలిపారు. పట్టుబడి చేసిన కోడె దూడలను వెటర్నరీ డాక్టర్ వద్ద పరీక్షలు నిర్వహించి, గురునానక్ గోశాల వెల్దండకు తరలించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

*వలిగొండ మే 19 ప్రభాతవార్త :*

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని పొద్దుటూరు ఏదుళ్ళగూడెం గ్రామాల మధ్య ఆదివారం రాత్రి పొద్దుపోయిన తర్వాత చోటుచేసుకుంది. వివరాలు నల్గొండ జిల్లా చిట్యాల మండలం వెలిమినేడు గ్రామానికి చెందిన అంతటి అంజయ్య భార్య పద్మ కుమారుడు అంతటి అజయ్ కుమార్ (26 )బంధువుల వివాహ వేడుకలకు మండలంలోని పొద్దుటూరు గ్రామానికి వచ్చారు. ఆదివారం వివాహ అనంతరం రాత్రి భోజనం చేసిన తరువాత బంధువైన పల్చం బాలచందర్ బైక్ తీసుకొని ఆ లైఫ్ సైన్స్ స్ లో ఉద్యోగ నిమిత్తం బయలుదేరి అతివేగంగా అజాగ్రత్తగా బైక్ నడుపుతూ వెళ్లి చెన్నేరు కల్వర్టుకు ఢీకొని ఢీకొనగా తలకు తీవ్ర గాయాలై నీటిలో పడిపోయి మృతి చెందాడు. మృతుని తండ్రి అంజయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై యుగంధర్ గౌడ్ సోమవారం తెలిపారు.

# ఆదర్శ కమ్యూనిస్టు నేత సుందరయ్య



*హుజూర్ నగర్ టౌన్, మే19, ప్రభాత వార్త :*

ఆదర్శ కమ్యూనిస్టు నేత దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్క సోమయ్య గౌడ్ అన్నారు. సోమవారం దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందర య్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి భవన నిర్మాణ కార్మికులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యం ప్రజా సమస్యల పోరా టంలో ముందు బాగానే ఉండి పోరాడి నేటి తరాలకు ఆదర్శ ప్రాయుడుగా పుచ్చలపల్లి సుందరయ్య ఉన్నారన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య ఆలోచన, ఆచరణ మనకో అద్భుతమైన మార్గం చూపెడుతుందని ఆయన స్ఫూర్తిగా కార్మిక వ్యతిరేక విధానాలపై ప్రభుత్వాలపై పోరాటం కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరెకంటి అంజయ్య ప్రధాన కార్యదర్శి కొమర రాజు, కోశాధి కారి కంచుపాటి రాంబాబు ఉపాధ్యక్షులు పల్లపు రామకృష్ణ ఉప్పతల నరేష్, పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, దారా శ్యామ్ ఉపతల్ల రామకృష్ణ, కస్తాల శాంతయ్య, నందిపాటి సైదులు రామాంజనేయులు, వెంకటేశ్వర్లు శ్రీను కుమార్ తదితరులు పాల్గొ న్నారు.

## నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలి

*హుజూర్‌నగర్ రూరల్,మే19,పభాతవార్త:*



ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన లబ్దిదారులు ప్రభుత్వ నిబందనల ప్రకారం నిర్మించుకోవాలని ఎంపీడీవో లావణ్య సూచించారు. సోమవారం హౌసింగ్ డిపార్ట్మెంట్ ప్రత్యేక సెక్రటరీ గౌతమ్ లబ్దిదారులతో నిర్వహించిన జూమ్ మీటింగ్ లో ఎంపీడీవో ఆఫీస్ లో పాల్గొన్నారు . ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు 600 చ.గ లోపు ఇంటిని నెలలోపు పూర్తిగా నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇళ్లు కి సంబంధించి బిల్లులు ప్రతి సోమవారం విడుదల చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో హౌసింగ్ డిఈ జగన్ ,హౌసింగ్ ఏఈ యోగి ,పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## పీడిత పేద ప్రజల గొంతుక పుచ్చలపల్లి



*హుజూర్‌నగర్‌టౌన్ మే 19 ప్రభాతవార్త*

ఉమ్మడి ఆంధ్ర రాష్ట్రంలో పీడిత, పేద ప్రజల గొంతుకగా ఉద్యమించిన ఆదర్శ కమ్యూనిస్ట్ నేత దివంగత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య అని సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి పల్లె వెంకటరెడ్డి అన్నారు. సోమవారం సిపిఎం పార్టీ కార్యాలయంలో పార్టీ ఆధ్వర్యంలో దివంగత పుచ్చలపల్లి సుందరయ య్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించి మాట్లాడుతూ భూస్వాముల కుటుంబంలో పుట్టిన సుందరయ్య నిత్యం బడుగు, బలహీన వర్గాలు, పేదప్రజల సమస్యలపై, కుల వివక్షతపై పోరాడారన్నారు. అందరికీ కూడు, గూడు, గుడ్డ, విద్య అందాలని పోరాడిన గొప్ప వ్యక్తి అన్నారు. ఆయన చూపిన మార్గం నేటి తరాలకు ఎంతో ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు దుగ్గి బ్రహ్మం, మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్, శీలంశ్రీను, తుమ్మకొమ్మ యోనా, ఎలక సోమయ్యగౌడ్, తురక వీరయ్య, రేపాకుల మురళి, జక్కుల వెంకయ్య, రేపాకుల వీరస్వామి, ఇందిరాల త్రివేణి, ఇందిరాల లక్ష్మి, గణపవరపు శ్రీను, శీలం వెంకన్న, పాశం వీరబాబు, దుగ్గి వేణు, మీసాల వీరబాబు, పంగ వెంకటి, చింతకాయల పర్వతాలు, మల్లయ్య, ఇంటి తిరపయ్య, ముసిని శంభయ య్య, వెంకటే ష్ నాయక్, రామాల అనిల్, నకినబోయిన శంకర్, ఇందిరాల నర్సయ్య




# బడ్జెట్‌లో నిధులు మంజూరు పనులు మాత్రం పాతర

**-మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్**

*మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త*



మిర్యాలగూడ పట్టణ పారిశుద్ధ్య నిర్వహణలో గత పాలకుల అలసత్వంతో పారిశుద్ధ్య నిర్వహణకు బడ్జెట్‌లోనిధులు కేటాయిస్తున్నప్పటికీ ఎక్కడికి అక్కడే డ్రైనేజీలు పూడిపోయి చెట్లు చెదారంతో నిండిపోవడంతోడ్రైనేజీ కాలువల వ్యవస్థ పూర్తిగా బ్లాక్ అయిందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్) అన్నారు.రానున్న వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని పట్టణంలోని ప్రధాన కాలనీలో వివిధ డ్రైన్ల అనుసంధాని. ప్రధానమైనడ్రైనేజీలలో దీర్ఘకాలికంగా పేరుకపోయిన చెత్తాచెదారాలు వ్యర్థాలతో పాటు చెట్లను తొలగించే ప్రక్రియనుసోమవారం అయన జెసిబితో ప్రారంభించి స్వయంగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూప్రతి ఏటా మున్సిపల్ బడ్జెట్‌లో డ్రైనేజీల పూడికతీత తదితర పనులు చేపడుతున్నామంటూ మున్సిపల్ అధికారులుచెబుతున్నప్పటికీ వాస్తవ రూపంలో అవి అమలు కాకపోవడంతో పట్టణ పరిసర ప్రాంతాల్లోని కాలనీలు, వార్డుల్లో ప్రధాన డ్రైనేజీలు స్లమ్ ఏరియాను తలపిస్తూ ప్రజల అవస్థల పాలువుతున్నారన్నారు.ఈ సమస్య నిర్మూలనకు మున్సిపల్ అధికారులు, కార్మికుల సహకారంతో జెసిబిలతో యుద్ధ ప్రాతిపదికన వాటినితొలగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్అర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయం

*మద్దిరాల/ మే 19: ప్రభాత వార్త:*



గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ధ్యేయమని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు సోమవారం మండల పరిధిలోని జి కొత్తపల్లి గ్రామంలో సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో గ్రామాల్లో ఉన్నవి ఇందిరమ్మ ఇండ్లేనని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలలో ఇందిరమ్మ ఇండ్లు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ నిరుపేదలకు సన్న బియ్యం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం రెండు లక్షల రుణమాఫీ సబ్సిడీ గ్యాస్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ఉందని ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని గత ప్రభుత్వం ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదని అన్నారు గ్రామస్తులు మా ఊరికి బస్సు సౌకర్యం లేదు అనడంతో వెంటనే బస్సు సౌకర్యం కల్పిస్తానని హామీ ఇచ్చారు ఇది ప్రజా పాలన ప్రజా ప్రభుత్వమని అన్నారు ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి జన్నారెడ్డి వివేక్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కాల ఆవిల మల్లు యాదవ్ బొబ్బిలి వెంకన్న పులిగిల్ల లింగన్న పచ్చిపాల సుమతి వెంకన్న చింతల వెంకటేశ్వరరావు భాస్కర్ తాసిల్దార్ అమీన్ సింగ్ ఎంపీడీవో సత్యనారాయణరెడ్డి మండల వ్యవసాయ అధికారి అనిషారుహి అధికారులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# పేద ప్రజల సమస్యల పరిష్కారం కోసం సుందరయ్య నిరంతరం పోరాటం

*మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త*



పేద ప్రజల సమ్యల పరిష్కారం కోసం సుందరయ్య నిరంతరం పోరాటం చేశారని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం పుచ్చపల్లి సుందరయ్య 40వ వర్ధంతిసందర్భంగా పట్టణంలోని ఈదులగూడెం వద్ద ఉన్న సుందరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారువిగ్రహం వద్ద పార్టీ జెండాను సీనియర్ నాయకులు పారేపల్లి సత్యనారాయరావు అవిష్కరించారు. అనంతరం ఈదులగూడెంనుండి రాజీవ్‌చౌక్ మీదుగా సిపిఎం కార్యాలయం వరకు భారీ ద్విచక్రవాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగాసిపిఎం కార్యాలయంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా 35మంది యువకులు రక్తదానం చేశారు. అనంతరం అయన మాట్లాడుతూధనిక కుటుంబంలో పుట్టినప్పటికీ చిన్నప్పుడు నుండి పేద ప్రజల కోసం ఉద్యమాలు పోరాటాలు సాగించారని చెప్పారు. దక్షిణ భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాతగా నిలిచారని కొనియాడారు. ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యుడిగాఉండి సైకిల్‌పై పార్లమెంట్‌కి వెళ్లి ప్రజా సమస్యలను ప్రస్తావించి పలు సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారన్నారు. అయన భారత దేశానికి అదర్శనీయుడుగా నిలిచారని, అశయాలను సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యపర్చాలన్నారు. జ్యోతి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మువ్వా రామారావు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి సుందరయ్యప్రాణం పోశారని, పేదలు ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటి సభ్యులు డబ్బీకార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, జగదీష్‌చంద్ర, డాక్టర్ మల్లు గౌతమ్‌రెడ్డి,పాండు, రవినాయక్, పరుశురాములు, పోలేబోయిన వరలక్ష్మి, సీతారాములు, వినోద్, శశిధర్‌రెడ్డి, అయూబ్, దేశిరాంనాయక్, అరుణ, ఊర్మిళ, సైదమ్మ, పిల్లుట సైదులు, శ్రీనివాస్, ఉన్నం వెంకటేశ్వర్లు, బాబునాయక్, శ్రీనివా స్,జగన్‌నా యక్,సైదానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందచేత

*.మాడుగులపల్లి, మే 19ప్రభాత వార్త*



తోపుచర్ల గ్రామానికి చెందిన నిమ్మల మల్లయ్య, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డి ప్రైవేట్ హాస్పిటల్లో గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ప్రయివేటు ఆసుపత్రి లో చికిత్స పొందుతూ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి నిమ్మల మల్లయ్యకు 36,000 వేల రూపాయలుచెక్కును, ఎరెడ్ల శ్రీనివాస్ రెడ్డికి 26,500 రూపాయల చెక్కను గ్రామ శాఖ అధ్యక్షులు గౌని నిరంజన్ చేతుల మీదగా అందచేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సీఎం సహాయనిధి పథకం ఎంతో ఉపయోగపడుతుందని ఆన్నారు. కార్యక్రమంలో, కట్ట శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి, అశోక్ తదితరులున్నారు.

# రైతులు ఏరువులు, విత్తనాలను వినియోగించుకోవాలి

*మాడుగులపల్లి, మే 19ప్రభాత వార్త*

పిఎసిఎస్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వేములపల్లి నందు 19తారీకు వరకు అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలను, యూరియ, జిప్సం, జీలుగు, జనుము, విత్తనాలను రైతులు తమ యొక్క ఆధార్ కార్డు, భూమి పాస్ పుస్తకాలను తీసుకొని వచ్చి విత్తనాలను తీసుకోవాల్సిందిగా పిఎసిఎస్ చైర్మన్ జడ రాములు యాదవ్ పరిసర ప్రాంత రైతులకు పత్రిక ప్రకటనలో తెలిపారు.

# సబ్ స్టేషన్ లో భారీ శబ్దాలు, మంటలు,

## కాలిపోయిన ఎలక్ట్రానిక్ వస్తువులు.








*మాడుగులపల్లి, మే 19ప్రభాత వార్త*

మండల కేంద్రంలో ని విద్యుత్ కేంద్రంలో, భారీ శబ్దాలు రావడం తో, పరిసర ఇండ్లలోని ఎలక్ట్రానిక్ వస్తువులైన, టీ వి లు, ఫ్రీజ్ లు, కూలర్ లు, స్విచ్ బోర్డు లు, పూర్తిగా ధ్వంసం అయినట్లు బాధితులు తెలిపారు. అయితే విద్యుత్ అధికారుల నిరక్ష ్యం కారనం గానే ఇలాంటి ఘటనలు చోటు చేసుకు ంటున్నాయని, వారికి నష్ట పరిహారం అందించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. కార్యక్రమం లో ఆయన వెంట సీపీఎం నాయకులు, శ్రీకర్, దేవి రెడ్డి మల్లా రెడ్డి తదితరులున్నారు.

# సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శం

*త్రిపురారం.ప్రభాతవార్త:*

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్ ) మేనుదీరుడు, పీడిత తాడిత ప్రజల ఆశాజీవి, పోరాటయోధుడు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం నేటి యువతకు ఆదర్శమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దైద శీను అన్నారు. పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా సోమవారం మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీడిత ప్రజల విము క్తి, హక్కులకొరకు ఐక్య ఉద్యమాలు నడిపి ఆదర్శనీయమైన త్యాగధనులన్నారు. ప్రజా సేవే పరమావధిగా భావించి వ్యక్తిగత జీవితాన్ని సైతం త్యాగం చేసి ప్రజల కొరకు చట్టసభల్లో తన వాణి వినిపించి ఎందరికో ఆదర్శనీయుడైనరన్నారు. తన ఆస్తి అంత ప్రజలకు దా ర పోసిన మహనీయుడ న్నారు ఈ కార్యక్రమంలో పాలూరి కృష్ణ మధు, పడిశే ల లచ్చయ్య, వెంకన్న,సైదులు, అంజయ్య ముత్తయ్య తదితరులున్నారు.



# నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు : సిఐ

*గరిడేపల్లి, మే 19 (ప్రభాతవార్త) :*
రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు నకిలీ విత్తనాల విక్రయంపై కఠినంగా వ్యవహరిస్తామని హుజూర్నగర్ సీఐ చరమంద రాజు హెచ్చరించారు. సోమవారం గరిడేపల్లి మండలం గడ్డిపల్లి గ్రామంలోని వరి విత్తన తయారీ కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వానాకాలపు సాగు సీజన్ ప్రారంభానికి ముందు నుంచే ముందస్తు జాగ్రత్త చర్యలుగా విత్తన కేంద్రాలను తనిఖీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులకు నకిలీ విత్తనాలు విక్రయించినట్లయితే చర్యలు తప్పవని, అలాంటి కంపెనీలపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. విత్తన తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే, చర్యలు తప్పవని హెచ్చరించారు. విత్తన తయారీదారులు రైతుల భవిష్యత్తుతో ఆడుకుంటే సహించేది లేదన్నారు. త్వరలో మరింత విస్తృతంగా తనిఖీలు చేపట్టబోతున్నామని, ప్రతి విత్తన కేంద్రాన్ని సరిచూడనున్నామని ఆయన తెలిపారు. ప్రతి వరి విత్తన రకం పై వ్యవసాయాధికారులతో సర్టిఫికేషన్ తప్పనిసరని, వ్యవసాయ అధికారుల సర్టిఫికేషన్ లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు. విత్తనాల నిల్వలు,



లాట్ లు, స్టాకు రిజిస్టర్లు, లైసెన్స్ లు తదితర వాటిని పరిశీలించారు. రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ యంత్రాంగం ముందస్తు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు. ఈ తనిఖీలలో గరిడేపల్లి వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్, ఎస్సై చలికంటి నరేష్, శాఖ సిబ్బంది పాల్గొన్నారు.




## ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి



*నేరేడుచర్ల మే 19 (ప్రభాతవార్త)*
దక్షిణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, స్వతంత్ర సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని సోమవారం స్థానిక సిపిఎం కార్యాలయం అరిబండి భవన్ లో ఘనంగా నిర్వహించారు.సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు మాజీ జెడ్పిటిసి ముషం నరసింహ సిపిఎం పార్టీ పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్ లు పుచ్చలపల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1913 మే 1న అలగానిపాడు గ్రామంలో భూస్వామ్య కుటుంబంలో జన్మించిన సుందరయ్య పేదల పక్షపాతిగా నిలబడి, వ్యవసాయ కార్మిక సంఘాన్ని నెలకొల్పారన్నారు.చిన్నతనం నుండి కుల వివక్షకు వ్యతిరేకంగా, దోపిడికి వ్యతిరేకంగా గ్రామంలో సంఘం పెట్టి పేదలను చైతన్య వరచారన్నారు. ఉత్తమ పార్లమెంటేరియన్ గా పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి ప్రజా సమస్యలను చట్టసభల్లో వినిపించిన గొప్ప నాయకుడన్నారు.ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ నీలా రామ్మూర్తి ,అనగంటి మీనయ్య, పాతూరి శ్రీనివాసరావు, సట్టు వెంకన్న, గుర్రం ఏసు, సట్టు శ్రీను,సట్టు కోటయ్య, కొండ లింగయ్య ఎస్కే అబ్బాస్ పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ నిల్వల పై జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు

*నేరేడుచర్ల మే 19 (ప్రభాతవార్త)*
నేరేడుచర్ల మున్సిపల్ పరిధిలో ఇసుక అక్రమ నిల్వలపై ఫిర్యాదు చేసినా పట్టించుకోని నేరేడుచర్ల తహసీల్దార్ ఎస్సై లపై చర్యలు తీసుకోవాలని సోమవారం జిల్లా కలెక్టర్ కు నేరేడుచర్లకు చెందిన గుండ్ర శ్రీనివాసరెడ్డి సోమవారం వినతి పత్రంలో ఫిర్యాదు చేశారు. నేరేడుచర్ల మున్సిపల్ పరిధి లోని పద్మావతి వెంచర్ నందు పెద్ద మొత్తం లో నిల్వ చేయబడిన అక్రమ ఇసుక నిల్వలు గుర్తించి, వాటి పైన విచారణ మరియు చర్యల నిమిత్తం నేరేడుచర్ల తహశీల్దార్ కు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కానీ తహసీల్దార్ ఎటువంటి చర్యలకు ఉపక్రమించక పోగా, ఇసుక అక్రమ నిల్వల విచారణ నా పరిధి కాదని తెలిపారు. విషయం ఇసుక అక్రమ నిల్వదారుడికి తెలిసి అక్కడ నుండి తరలించే ప్రయత్నం చేయగా తాను 100 కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చానన్నారు. పోలీస్ సిబ్బంది ఇసుక నిల్వల వద్దకు వచ్చి ఫోటోలు తీసుకున్నట్లు వివరించారు. నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో లిఖిత పూర్వక ఫిర్యాదు ఇచ్చుటకు ప్రయత్నం చేయగా ఫిర్యాదు పత్రం స్వీకరించుట కు ఎస్సై నిరాకరించినట్లు తెలిపారు.

అక్రమ ఇసుక నిల్వలు అక్కడ నుండి తరలించే ప్రమాదం ఉన్నందున,విధుల పట్ల నిర్లక్ష్య వైఖరి అవలంబించిన అధికారుల పైన శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని, అలాగే సోమారం చిల్లేపల్లి గ్రామాల నుండి ప్రతి నిత్యం ఎటువంటి అనుమతులు లేకుండా 100 నుండి 120 ట్రాక్టర్ ట్రిప్పుల ఇసుక కొందరు వ్యక్తులు అక్రమంగా తరలిస్తున్నారని ఫిర్యాదు పత్రంలో పేర్కొన్నారు.

## సుందరయ్య ఆశయాలు సాధించాలి



*గరిడేపల్లి, మే 19, (ప్రభాతవార్త) :*
కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత వ్యవస్థాపకులు స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య ఆశయాలు సాధించాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకుబ్ అన్నారు. మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామంలో సుందరి భిక్షమయ్య భవన్ లో సోమవారం జరిగిన స్వర్గీయ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమ్యూనిస్టు ఉద్యమానికి మారుపేరైన స్వర్గీయ సుందరయ్య ఆశయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. సిపిఎం పార్టీ వ్యవస్థాపకులైన స్వర్గీయ సుందరయ్య ఆదర్శవంతమైన జీవితాన్ని భావితరాలు స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. మొదట సుందరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో తుమ్మల సైదయ్య ఐదవ జిల్లా కమిటీ సభ్యురాలు సుందరి రమాదేవి, మండల నాయకులు యానాల సమయం పటాన్ మై బెల్లీ, దోసపాటి బిక్షం మీసాల మట్టయ్య, బోయిన అర్జున్, రావిరాల శ్రీను, సుందరి వీరరాఘవయ్య, బొల్లేపల్లి శ్రీనివాసు, ఎల్లావుల నారాయణ, జుట్టు కొండ మట్టయ్య, తుమ్మల వెంకటేశ్వర్లు, పెండెం ధనమూర్తి, పాలెల్లి జంగయ్య, భూతం నాగరాజు, సైదులు, సూరయ్య, గురవయ్య, సరిత, పిచ్చమ్మ, జ్యోతి, లింగయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు

## సాధనతో సర్వతో ముఖాభివృద్ధి



*నేరేడుచర్ల మే 19 (ప్రభాతవార్త)*
వేసవి శిక్షణా శిబిరాలలో నేర్చుకున్న అంశాలపై సాధన చేసి విద్యార్థిని విద్యార్థులు సామర్థ్యం మెరుగు పరచుకోవాలని నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ యడవెల్లి అశోక్ రెడ్డి, మండల విద్యాధికారి పుట్టూరు సత్యనారాయణ రెడ్డి లు సూచించారు.మండలంలోని నేరేడుచర్ల పెంచికల్ దిన్నె పిఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాలు సోమవారంతో ముగిసాయి. ఈ సందర్భంగా నేరేడుచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు బట్టు మధు అధ్యక్షతన జరిగిన ముగింపు సమావేశంలో పాల్గొని మాట్లాడారు. శిబిరంలో క్రీడలు,సాంస్కృతిక ప్రదర్శనలలో నేర్చుకున్న మెళకువలు ఇక ముందు నిత్యం సాధన చేస్తూ చదువుతో పాటు క్రీడల లో రాణించాలన్నారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి సాంస్కృతిక ప్రగతి సాధన ఎంతో అవసరం అన్నారు.

అనంతరం విద్యార్థులకు అల్పాహారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో శిక్షకులు ఎం యాదగిరి, ఎం బాలు, నాగేష్ ఉపాధ్యాయులు ఎం సైదులు ఎన్ నరసింహారావు ఎం నాగమణి ఆర్పీలు పి శ్రీధర్, వై సత్యనారాయణ రెడ్డి, ఆర్ శ్రీనయ్య, ఎం వెంకటరెడ్డి, ప్రసాద్, లాల్ సాహెబ్, శ్రీనివాసరెడ్డి, ప్రవీణ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేటితరం పుచ్చలపల్లి సుందరయ్య మార్గంలో నడవాలి



*హుజూర్‌నగర్ రూరల్,మే 19 ,(ప్రభాతవార్త):*
స్వతంత్ర సమరయోధులు తెలంగాణ రైతంగ పోరాట యోధులు పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శమని సిపిఎం మండల కార్యదర్శి పోసనబోయిన హుస్సేన్ అన్నారు.సుందరయ్య 40 వర్ధంతి సందర్భంగా సోమవారం మండల పరిధిలోని అమరవరం,గోపాలపురం గ్రామల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య భూస్వామి కుటుంబంలో పుట్టి చిన్ననాటి నుంచి అంటరానితనం, కులవివక్ష అసమానతలను రూపుమాపాలని పోరాడాడని చెప్పారు. అందుకు ఆయన తల్లిదండ్రులు పెట్టిన సుందర రామిరెడ్డి అనే పేరును కుల సూచికగా ఉన్న పేరును సుందరయ్యగా మార్చుకున్న గొప్ప నాయకులని కొనియాడారు. ఆయన ఆశయాలను ఆదర్శంగా తీసుకొని నేటి తరం కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలకమిటీ సభ్యులు చందాల బిక్షం,పిన్నపురెడ్డి వెంకటరెడ్డి,ఆవుల సైదులు,షేక్ ఖాసిం,షేక్ సైదా,చికూరి తిరపయ్య,అనంతుల వెంకటనారాయణ,తేనే సీతారాములు, బాల సైదులు,జిట్టబోయిన అరవింద్,పోసనబోయిన వెంకటేశ్వర్లు,తేనె సీతయ్య,కట్లసీతయ్య,ఆవులమంద రాములు,బుచ్చయ్య,నలికంటి పున్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు మే 19 (ప్రభాతవార్త)*



స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీ స్వయంభు శంభులింగేశ్వరస్వామి వారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా ఏకాదశ మహన్యాస పూర్వక రుద్రాభిషేకములు, బిల్వ అర్చనలు, మంగళహారతులు, దైవనామ స్మరణ భజనలు, కీర్తనలు, అన్నప్రసాద వితరణ, గుడిసేవలు,విశేష అర్చనలు, పూజలు అత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి,కార్యనిర్వహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి,కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ,శివధనుంజయశర్మ,కూన్‌రెడ్డి కొండారెడ్డి,లంకెల నర్సింహారెడ్డి,ధర్మకర్తలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు శిక్షణలో శ్రద్ధగా పాల్గొనాలి

*మేళ్లచెరువు మే 19 (ప్రభాతవార్త)*
స్థానిక మండల విద్యాకార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మండల విద్యాధికారి, కోర్సు డైరెక్టర్ కాకుమాను వెంకటరెడ్డి మాట్లాడుతూ మండలంలో ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల, సెకండరి గ్రేడ్ ఉపాధ్యాయులు మరియు ఎల్ఎఫ్ఎల్ ప్రధానోపాధ్యాయులు ఈనెల 20వ తేది మంగళవారం ఉదయం నుంచి 24వ తేది శనివారం సాయంత్రం వరకు కోదాడ బాలికల ఉన్నత పాఠశాలలో జరుగు వృత్యంతర శిక్షణ సదస్సులో శ్రద్ధగా పాల్గొనాలని కోరారు. ఇంగ్లీష్,గణితం, సామాన్య, తెలుగు, పరిసరాల విజ్ఞానం పట్ల 5 రోజులు శిక్షణలో అనేక ముఖ్య విషయములు తెలుసుకోవాలని, నేర్చుకోవాలని మరల విద్యార్థులకు బో ధించాలని కోరారు. జిల్లా అధికారులు శిక్షణ కార్యక్రమాలను పరిశీలిస్తారని, ఉపాధ్యాయులంతా బాధ్యతగా పాల్గొనాలని, శిక్షణ పూర్తి అయిన తర్వాత ఆన్‌లైన్ సర్టిఫికెట్లను అందజేస్తామని వివరించారు. ఈ సమావేశంలో మండల రీసోర్స్ పర్సన్లు, ప్రధానోపాధ్యాయులు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లైసెన్స్ డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలి

*రాజాపేట, మే 19 ప్రభాతవార్త*

వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్ల వద్దనుండే విత్తనాలు కొనుగోలు చేయాలని వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. సోమవారం రాజపేట విలేకరులకు వివరాలు చెప్పారు. వర్షాకాలం సమీపిస్తున్న సందర్భంగా రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు వహించాలని తెలిపారు. తెలియని డీలర్ల వద్ద విత్తనాలు కొనుగోలు చేయొద్దని బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని అట్టి బిల్ పై డీలర్ రైతు సంతకాలు ఉండాలన్నారు. బిల్లును పంట కాలం పూర్తయ్యేంతవరకు భద్రపరుచుకోవాలని అవసరమైనప్పుడు ఆధారంగా ఉపయోగపడుతుందన్నారు. స్థానిక పరిస్థితులకు అనుకూలమైన మంచి దిగుబడి ఇచ్చే మార్కెట్లో పేరుపొందిన కంపెనీల విత్తనాలను మాత్రమే ఎంచుకోవాలని పద్మజ రైతులకు సూచించారు. గ్రామాలలో తిరుగుతూ విత్తనాలు విక్రయించే బిల్లులు ఇవ్వని వ్యాపారస్తులను చూసిన వెంటనే వ్యవసాయ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని, వాటిని కొనుగోలు చేయడం ద్వారా రైతులు మోసపోయే అవకాశం ఉందని ఏవో పద్మజ అన్నారు..... 50!! సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు : 50!! సబ్సిడీపై పచ్చి రొట్టె విత్తనాలు రైతులకు అందుబాటులో రాజపేటలో ఉన్నాయని వ్యవసాయ అధికారిని పద్మజ తెలిపారు. జీలుగు 30 కిలోల బ్యాగు 4300 రూపాయలకు బదులు 2150 చెల్లించాలని, జనుము 40 కిలోల సంచి 5020 రూపాయలకు బదులు 2510 చెల్లించి



పచ్చి రొట్ట విత్తనాలు తీసుకోవచ్చని వివరించారు. రాజపేటలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో అందుబాటులో ఉన్నాయని అవసరమైన రైతులు ఆధార్, పట్టాదారు పాస్ పుస్తకాలు జిరాక్స్ వెంట తీసుకొని రావాలని ఆమె కోరారు. మండల ప్రత్యేక అధికారిని శాంతి నిర్మల ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## పాము కుంటలో రోడ్డుపై పారుతున్న మురికి నీరు దుర్గంధం, దోమలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

*రాజపేట మే 19 ప్రభాతవార్త*



రాజపేట మండలం పాముకుంట గ్రామంలో వీరభద్రుని గుడికి వెళ్ళేదారిలో డ్రైనేజీ నీళ్ల రోడ్డుమీదికి రావడంతో నివాసితులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. దుర్వాసన దోమలతో అవస్థలు పడుతున్నట్లు ప్రజలు చెబుతున్నారు. రాబోయేది వర్షాకాలం కావడంతో దీనివల్ల వ్యాధులు సోకే అవకాశం ఉందని భయపడుతున్నారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని, గ్రామపంచాయతీ కార్యదర్శికి ఎన్నిసార్లు సమస్యను విన్నవించుకున్న నిధులు లేవని నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరిస్తున్నారని, సమస్యను అర్థం చేసుకొని వెంటనే మరమ్మతులు చేపట్టాలని బిజెపి మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులు కాకల్ల నవీన్ డిమాండ్ చేశారు.

## 22న, ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు

*రాజాపేట, మే 19 ప్రభాతవార్త*



రాజపేట మండల కేంద్రంలోని మహిమాన్విత సకల దేవతా నిలయమైన శ్రీ రామకృష్ణ సాయి మందిరం (భజన మందిరం)లో ఈనెల 22వ తేదీ గురువారం రోజు శ్రీ ఆంజనేయ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు నిర్వాహకులు తగు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయాన్ని పూలమాలలో విద్యుత్తు దీపాలు పచ్చని తోరణాలతో అలంకరిస్తున్నారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో, శాశ్వత బియ్యం దాత పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతుల సహకారంతో, ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజలు నిర్వహిస్తారని చెప్పారు. ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు దాతలు భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు ప్రత్యేకంగా విశేష కార్యక్రమాలు జరుగుతాయని వివరించారు. గణపతి పూజ, స్వస్తివాచనం, కలశ స్థాపన, శ్రీ ఆంజనేయ స్వామి వారికి పంచామృతాభిషేకములు, మాన్య సూక్త అభిషేకములు, సింధూర లేపనం, అష్టోత్తర శత నాగవల్లి దలార్చన, వడమాల సమర్పణ, మంగళహారతి, మంత్రపుష్పం, సామూహిక హనుమాన్ చాలీసా పారాయణం, మన్యు హోమం, పూర్ణాహుతి, మహా నైవేద్య నివేదన, మహదాశీర్వచనము, పల్లకి సేవ ప్రత్యేక భజన కార్యక్రమాలు ఉంటాయని భక్తుల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## నేటి నుండి ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణలు

*రాజాపేట, మే 19 ప్రభాతవార్త*

ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు నేటి నుండి 5 రోజులు కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ నిమిత్తం మండల కేంద్రం లో గల ఉన్నత పాఠశాలలో ఏర్పాట్లు పూర్తి అయినట్లు ఎంఈఓ చందా రమేష్ తెలిపారు. సోమవారం ఆయన విలేకరులకు వివరాలు చెప్పారు. ఈ శిక్షణలో మండలము లో ఉన్న అన్ని ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొంటారని ఈ శిక్షణలో ఉపాధ్యాయులకు మౌలిక భాషా, గణిత సామర్థ్యాల సాధన పై మండల విషయ నిపుణులు అవగాహన కల్పిస్తారన్నారు.

## వార్త " ప్రభావం..... రాజపేట హైస్కూల్ ప్రధానోపాధ్యాయులుగా రవీందర్ రెడ్డి నియామకం.

*రాజపేట, మే 19 ప్రభాతవార్త*



రాజపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా రవీందర్ రెడ్డిని నియమిస్తూ జిల్లా విద్యాధికారి ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం బాధ్యతను స్వీకరించారు. గత నెల 26వ తేదీన " పిఎంసి నిధులతో పాటు పలు ఉన్నత పాఠశాల స్కూల్ గ్రాండ్స్ మాయం " అనే వార్తకు జిల్లా విద్యాశాఖ స్పందించి ఇటీవల అయ్యంగార్ అనే అధికారిని విచారణ నిమిత్తం పంపారు. ఎంఈఓ చందా రమేష్ సమక్షంలో ఉపాధ్యాయ సిబ్బంది విచారణలో పాల్గొన్నారు. వార్త దినపత్రికలో వచ్చిన సమాచారం పూర్తిగా నిజమేనని, ఇంచార్జ ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్న సట్టు జయంత తోటి ఉపాధ్యాయులకు గౌరవం ఇవ్వకుండా, 9 లక్షల రూపాయలకు పైగా వచ్చిన సంవత్సర గ్రాంట్లో 7 లక్షల రూపాయల వరకు మాత్రమే ఖర్చు చేశారని, ప్రధానోపాధ్యాయురాలుగా జయంత వద్దంటూ దాదాపు అందరూ తమ బాధను వెళ్ళబ్బుతూ లిఖితపూర్వకంగా డీఈఓ కు ఫిర్యాదు చేశారు. సంబంధిత చెక్ పవర్ ఇప్ప సంజీవులుకు నిధుల దుర్వినియోగంలో ఎలాంటి సంబంధం లేదని ఉపాధ్యాయులు తెలిపారు. దాదాపు 2 లక్షల రూపాయలు ఖర్చు చేయకుండా జయంత వాడుకున్నట్లు నిరూపణ కావడంతో అట్టి డబ్బులు వచ్చే విద్యా సంవత్సరంలో ఇవ్వనున్నట్లు జయంత తెలిపారు. గత విద్యా సంవత్సరం 23 చెక్కులు డ్రా చేయగా అందులో 22 చెక్కులు బాసాని యాదగిరి పేరున డబ్బులు డ్రా అయినట్లు తేలడంతో జిల్లా అధికారి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. పూర్తి నివేదికను అధికారి అయ్యంగార్, ఎంఈఓ రమేష్ లు జిల్లా విద్యాధికారికి సమర్పించిన అనంతరం ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులుగా కొనసాగుతున్న జయంతను తొలగిస్తూ, సింగారం ఉన్నత పాఠశాలకు చెందిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డికి పూర్తి బాధ్యతలను అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం ఆయన బాధ్యతలు తీసుకున్నారు.

## రిజిస్ట్రేషన్ చేయకుండా నిరాకరించిన నాయబ్ తాశీల్దార్ పై కలెక్టర్ కు ఫిర్యాదు

*రాజాపేట ,మే 19 ప్రభాతవార్త*

రాజపేట మండలంలోని నర్సాపూర్ గ్రామానికి చెందిన మెదినిపూరం మహేశ్వరి సోమవారం రోజున కలెక్టర్ గ్రీవెన్స్ లో రాజాపేట డిప్యూటీ తాశీల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి పై ఫిర్యాదు చేశారు. గతంలో ఆమె అత్త మెదినిపూరం లక్షి ్మ, 15/6/1974 లో కాసుల అన్నపూర్ణమ్మ నుండి కొనుగోలు చేసిన నర్సాపూర్ రెవిన్యూ పరిధిలో నేటి సర్వే నంబర్.11/ఎ, లో 2 ఎకరాలు, సర్వే నంబర్.16/అ.లో 18 గుంటలు , సర్వే నంబర్.17/అ.లో , ఎకరాలు 3150 . మొత్తం.62250 కొనుగోలు చెసిందని. తన భర్త మెదినిపూరం రంగయ్య తన బావ మెదినిపూరం సత్యనారాయణ లు మరణించడంతో కోడండ్లైన మెదినిపూరం లావణ్య, మెదినిపూరం మహేశ్వరి.లకు అట్టి భూమిని విరికి విలునామ వ్రాసి ఇచ్చింది. లక్షి ్మ మరణించిన అనంతరం ఇట్టి భూమి ని వారి పేరుల మీద పౌతి మార్పిడికై దరఖాస్తు చేయడంతో డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి ఆడపడుచుల స్టేట్మెంట్ రికార్డ్ చేసుకున్న అనంతరం ఎలాంటి అభ్యంతరం లేదని పౌతి మార్పిడి చేసినారు,

తమకి పాసుబుక్కులు కూడా వచ్చినవని ,రైతుబంధు కూడా వస్తున్నదని ,తాను రాజాపేట మండల కేంద్రంలో వుంటూ కొడుకు బిడ్డలను చదివిపించుకుంటున్నానన్నారు ,కొన్ని అనివార్య కారణాలతో ఆర్థిక ఇబ్బందుల వల్ల వేరే వారికి రెండు ఎకరాల భూమి విక్రయించనీకి స్లాట్ బుక్ చేసినాను బావ కుమారుడైన మెదినిపూరం మహేష్ గొడవ పెట్టుకొని, అట్టి స్లాట్ రద్దు చేయించడంతో అట్టి భూమిని మహేష్ కి అగ్రిమెంట్ చెసి. తేదీ.21/03/2025 రోజున మహేష్ పేరు మీద స్లాట్ బుక్ చేసినట్లు చెప్పారు. రాజాపేట తహసిల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేయమని వెళ్ళితే డిప్యూటీ తహసిల్దార్ వెంకటేశ్వర రెడ్డి రిజిస్ట్రేషన్ నిరాకరించినట్లు ఈ భూమిపై ఆడపడుచులు ఫిర్యాదు చేశారు అని తెలిపారు.

తన బావ కుమారుడైన మహేష్ డబ్బులు ఇవ్వాలని, లేదంటే భూమి రిజిస్ట్రేషన్ చేయమని ఇబ్బందులు పెట్టడంతో,దీనికి కారణం డిప్యూటీ తాసిల్దార్ వెంకటేశ్వర్ రెడ్డి, మహేష్ లంటూ రిజిస్ట్రేషన్ అమలుచేసి, నిరాకరించిన అధికారి పై చట్ట పరమైన చర్య తీసుకొని న్యాయం చేయగలరని కోరుతు జిల్లా కలెక్టర్ కు గ్రీవెన్స్ లో వినతిపత్రం సమర్పించామన్నారు.




## గోషాలకు గడ్డిని అందజే

*తుర్కపల్లి ,మే 19 ప్రభాతవార్త*



తుర్కపల్లి మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి తన వ్యవసాయ బావి వద్ద నుండి యాదగిరిగుట్ట దేవస్థానం గోశాలకు రెండు ట్రాక్టర్ల ,సుమారు 150 కట్టల గడ్డిని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చాలామంది వరి చేనుల్లో కోసిన అనంతరం గడ్డిని చేన్లలో తగలబెట్టకుండా ఆ గడ్డిని సేకరించి గోశాలకు పంపించినచో గోవులకు ఆహారాన్ని అందించిన వారమవుతామని, ఆపుణ్యం దక్కుతుందని అన్నారు

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శిని సన్మానించిన గ్రామస్తులు



*తుర్కపల్లి, మే 19 ప్రభాత వార్త*

త్తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలో గత మూడు సంవత్సరాల ఏడు నెలల పాటు గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సేవలందించిన శ్రీనివాస్ బదిలీపై బొమ్మలరామారం మండలానికి వెళ్తున్న సందర్భంగా గ్రామస్తులు సోమవారం ఆయనను ఘనంగా సన్మానించారు. గ్రామంలో మూడున్నర సంవత్సరాల పాటు గ్రామ అభివృద్ధికి సహకరించి బదిలీపై వెళ్లడంపై పలువురు బాధను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కారోబర్ పలుగుల ప్రశాంతి, ఫీల్డ్ అసిస్టెంట్ రవి, వాటర్ మెన్స్ మల్లేష్, రాములు, గ్రామపంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు చంద్రమ్మ ,ఎల్లమ్మ, భాగ్యమ్మ ,నరసింహ, మల్లేష్ పాల్గొన్నారు

## సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

*తుర్కపల్లి ,మే 19 ప్రభాతవార్త*




తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుడు పుచ్చలపల్లి సుందరయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని సిపిఎం పార్టీ కార్యాలయంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొక్కొండ లింగయ్య, గడ్డమీది నరసింహ, తుటి వెంకటేశం, జేరిపోతుల కర్ణాకర్, ఆవుల కలమ్మ, సిఐటియు నాయకులు కట్కూరి వెంకటేష్, శ్రీపతి ఆంజనేయులు, రాజు పాల్గొన్నారు

# పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శంగా తీసుకుని నేటి యువత ముందుకు పోవాలి

తుంగతుర్తి. మే 19. ప్రభాతవార్త,

ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు పోవాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ అన్నారు సోమవారంమండల కేంద్రంలో వి ఎన్ భవన్ లో సుందరయ్య గారి 40 వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారున అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుందరయ్య గారు దక్షి ణ భారతదేశంలో కమ్యూనిస్టు నిర్మించి పేద పీడిత ప్రజల కోసం నిరంతరం తపిస్తూ వారికోసం కూలి సంఘాలను ఏర్పాటు చేసి వారి జీవిత విధానాలను మార్చాడని అన్నారు. ఒక ధనిక కుటుంబంలో పుట్టి దళిత వర్గాల కోసం నిరంతరం పాటుపడ్డాడని అన్నారు. పార్లమెంట్ సభ్యునిగా పార్లమెంటుకు సైకిల్ పై వెళ్లి ఆయన నిరాడంబరతను చాటుకున్నాడని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి ఇక్కడున్న భూస్వాములకు జమీందారులకు వ్యతిరేకంగా పోరాటం చేసే దాంట్లో ప్రజలను చైతన్య పరచాడని అన్నారు. ప్రస్తుతం ఉన్న రాజకీయాల్లో కుటుంబ సభ్యులందరికీ ప్రజాప్రతినిధులుగా చేసే విధానాలకు స్వస్తి చెప్పి



ఆయన పిల్లలు పుట్టకుండా పెళ్లికి ముందే భార్యకు కుటుంబ నియంత్రణ చేయించాడని ఒక గొప్ప మహా వ్యక్తి అని అన్నారు. ప్రపంచ కమ్యూనిస్టులలో ఒక వ్యక్తిగా పుచ్చలపల్లిసుందరయ్య గుర్తింపు తెచ్చాడు అంటే ఎంత గొప్ప త్యాగాలు మంచి పనులు చేశాడో గుర్తు చేసుకోవాలని అన్నారు ఆయన ఆదర్శాలను తీసుకొని నేటి యువత రాజ్యాంగ సూత్రాలను కాపాడుటకు మన దేశ సార్వభౌమత్వాన్ని కాపాడాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు తాటి విజయమ్మ .పళ్ళ సుదర్శన్. గడ్డం ఎల్లయ్య. ముత్తయ్య సత్తయ్య. నారాయణ. సోమయ్య చంద్రయ్య. తదితరులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలు అమలు చేయాలి



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట,)

గొర్రెల మేకల పెంపకందారుల సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో చేతి వృత్తిదారుల భవనం సూర్యాపేట లో సోమవారం జిల్లా అధ్యక్షులు కడం లింగయ్య అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉడత రవీందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు గొల్లకురుమలకు గొర్రెలు కొనుగోలు చేయడానికి ఒక్కరికి రెండు లక్షల రూపాయలు నగదు బదిలీ చేస్తాను అని పశుసంవర్ధక శాఖలో ఖాళీ పోస్టులు భర్తీ చేస్తామని చేయలేదన్నారు. గొర్రెల మేకలకు పశువుల హాస్పిటల్ అన్ని రకాల రోగాలకు సంబందించిన వాక్సిన్. నట్టల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. గొర్రెలు ప్రమాద వశాత్తు చనిపోయిన గొర్రెలకు ఇన్సూరెన్స్ ఉచితంగా చేపిస్తామని. ప్రమాద వైశ్యాత్ చనిపోయిన గొర్రెల కాపరులకు 10 లక్షలు ఎక్స్ గ్రేసియా చెల్లిస్తామని అన్నారు. ఇప్పటికి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న గొల్లకురుమల సమస్యలు పరిస్కారంలో ప్రభుత్వం ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉన్నదని అన్నారు. రెండు సంవత్సరాలనుండి గొర్రెలకు నట్టల నివారణ మందులు సరఫరా చేయడం లేదు. గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణి కోసం డిడి లు కట్టిన వారు చాలా మంది ఉన్నారని అన్నారు. వారందరికీ వెంటనే గొర్రెల పంపిణి చేపట్టాలని అన్నారు. సొసైటీ ఎన్నికలు నిర్వహించడంలో అధికారుల ఆలసత్వం వీడాలని గొల్లకురుమలు ఐక్యంగా ప్రభుత్వంపైన ఉద్యమాలకు సీద్ధంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పోరంబోకు భూములు సొసైటీ లకు ఇవ్వాలని. 559 జీవో. ప్రభుత్వ పోరంబోకు. రోడ్ల చెరువులు కుంటల వెంట ఉన్న తుమ్మ. రావి కొమ్మలు కొట్టుకోవడం కోసం 1016 జీవో లు ఉన్నప్పటికీ అమలులో విఫలమయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వీరబోయిన రవి జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య వజ్జ వినయ్ కంచు కోట్ల శ్రీనివాస్ రాజుల నాగరాజు గుండాల లింగయ్య వీరబోయిన సైదులు చిట్లింగి యాదగిరి కుక్కల సాంబయ్య ఎం. సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శతఘటాభిషేకం

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ భక్తాంజనేయ స్వామి దేవస్థానంలో శ్రీ హనుమ జయంతి పంచాహ్నిక ఉత్సవములలో బాగంగా 2 వ రోజు సోమవారం వేద పండితులు ఫణి కుమారాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా శతఘటా భిషేకం నిర్వహించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి వారికి ప్రత్యేకము గా పంచామృత అభిషేకం తో పాటు హోమం నిర్వహించారు. హనుమ జయంతి వేడుకల సందర్భంగా ధరూరి శ్రీనాథచార్యుల ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం నిర్వహించారు. దేవాలయ ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ కొత్త ఆంజనేయులు మాట్లాడుతూ శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ఐదు రోజులపాటు జరుగు హనుమాన్ జయంతి వేడుకలలో బాగంగా 3 వ రోజు మంగళవారం లక్ష మల్లె పుష్పార్చన ఈనెల 21 బుధవారం 4 వ రోజు లక్ష నాగవల్లి దళార్చన( తమలపాకులతో) ఈనెల 22 గురువారం 5 వ రోజు హనుమ జయంతి సందర్భంగా తెల్లవారుజామున మూడు గంటల నుండి 108 పర్యాయములు హనుమాన్ చాలీసా పారాయణం, స్వామివారికి నిత్య ఆరాధన, ప్రత్యేక సుగంధ పరిమళ ద్రవ్యాలతో అభిషేకం, నాగవల్లి దళార్చన, వెండి తమలపాకులతో అర్చన, స్వామికి ప్రత్యేక అలంకరణ నిర్వహించి పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించబడుననీ తెలిపారు. తదుపరి ఆరగింపు మంగళాశాసనం, తీర్థప్రసాద వినియోగంతో పాటు భక్తులందరికీ అన్నప్రసాద వితరణ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి అనుగ్రహం పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాహణాధికారి ఎం.పీ లక్ష్మణరావు, అర్చకులు దరూరి రామానుజ చార్యులు, దరూరీ శ్రీధరాచార్యులు, ధరూరి పవన్ కుమార చార్యులు దరూరి కార్తీకా చార్యులు భక్తులు వెంపటి సురేష్ పబ్బా ప్రకాష్, పబ్బా రామమూర్తి, పురం నాగరాజు, దేవేంద్ర చారి, తొనుకునూరి వెంకటేశ్వర్లు, గుండా గోపికృష్ణ, నోముల శ్రీనివాస్, కొత్త రజిని, గుండా భవాని, నోముల విమల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంభ ల కళ్యాణ వేడుకలు

నాగారం మే 19 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామములోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 30 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ మాత గోవిందమాంభ ల కళ్యాణ వేడుకలను డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా పొరోహితులు శ్రీ గణేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర గోవిందమాంభ ల ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం 900 మంది కి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమములో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు దేవాలయ చైర్మన్ మేడోజు పోతులురాచారి ఆకుల వెంకటయ్య బొల్లు వీరయ్య మేడోజు రామబ్రహ్మం మేడోజు ఆంజనేయులు ఆకుల శ్రీనివాస్ మామిడి సత్యనారాయణ మేడోజు పోతులూరాచారి బుర్రకథ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## సూర్యాపేట వార్త



# టయోటా షోరూం ను ప్రారంభించిన జిల్లా ఎస్పీ

సూర్యాపేట టౌన్, మే 19, ప్రభాతవార్త:



అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండే విధంగా టాయోట కార్ల కంపెనీ సేవలను అందించాలని జిల్లా ఎస్పీ కె, నరసింహ అన్నారు. జిల్లా కేంద్రంలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన టయోటా కార్ల షోరూం ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అన్ని రకాల టయోటా కంపెనీ కార్లు మధ్యతరగతి ప్రజలకు సరసమైన ధరలకు అందుబాటులో ఉండే విధంగా వాయిదా పద్ధతిలో ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణలో 11వ బ్రాంచిని ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. వాహన యజమానులు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ రాజశేఖర్, ఎస్సై ఆంజనేయులు, జిల్లా కాంగ్రెస్ కార్యనిర్వహక అధ్యక్షుడు దామిడి రమేష్ రెడ్డి, టయోటా కంపెనీ సిబ్బంది, వివిధ ఫైనాన్స్ కంపెనీల ప్రతినిధులు, వాహన వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు


# ఘనంగా శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి గోవిందమాంభ ల కళ్యాణ వేడుకలు

నాగారం మే 19 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామములోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి 30 వ వార్షికోత్సవం సందర్భంగా సోమవారం శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి శ్రీ మాత గోవిందమాంభ ల కళ్యాణ వేడుకలను డప్పు వాయిద్యాల మధ్య అంగరంగ వైభవంగా పొరోహితులు శ్రీ గణేష్ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శ్రీ శ్రీశ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర గోవిందమాంభ ల ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. అనంతరం 900 మంది కి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమములో తిరుమలగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎల్సోజు చామంతి నరేష్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు దేవాలయ చైర్మన్ మేడోజు పోతులురాచారి ఆకుల వెంకటయ్య బొల్లు వీరయ్య మేడోజు రామబ్రహ్మం మేడోజు ఆంజనేయులు ఆకుల శ్రీనివాస్ మామిడి సత్యనారాయణ మేడోజు పోతులూరాచారి బుర్రకథ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.


# బొడ్రాయి మహోత్సవంలో శాంతి కళ్యాణం

నాగారం మే 19 ప్రభాతవార్త

నాగారం మండల పరిధిలోని ఈటూరు గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో భాగంగా సోమవారం శాంతి కళ్యాణ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా ఏకధాటిపై బొడ్రాయి (నాభి శిల) ప్రతిష్టాపనకు వైదికంగా బ్రహ్మశ్రీ కొండగడప హరిప్రసాద్ శర్మ పురోహితులు కాశీ లక్ష్మణ శర్మ ఆధ్వర్యంలో మూడవ రోజు గణపతి పూజ పుణ్యాహవాచనం బీజనాస్యం యంత్ర స్థాపన నాభిశిలా ప్రతిష్ట ప్రాణ ప్రతిష్ట హోమము బలి పూర్ణాహు తి కుంబాభిషేకములు శాంతి కళ్యాణం ఆశీర్వచనం గ్రామ దేవతకు పంచా బోనాలు ధూప దీప నైవేద్యాలు ప్రత్యేక పూజాకార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆచార్యులు శేషగిరి కాశివేణు శాస్త్రి గ్రామ పెద్దలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూమిలో కరిగిపోయే సంచులను ప్రోత్సహించాలి

## బ్రిటీష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ విన్ ఓవెన్

చౌటుప్పల్, మే 19 (ప్రభాతవార్త

పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ రహిత కవర్ల తయారీని ప్రోత్సహించాలని బ్రిటీష్ డిప్యూటీ కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని హరిత పారిశ్రామిక పార్కులోని రమణీ బయో కాంపోస్టికా పరిశ్రమ ఉత్పత్తులను ఆయన సోమవారం సందర్శించి పరిశీలించారు. డిఆర్‌డిఎ శాస్త్రవేత్తలు అందించిన సాంకేతిక సహకారంతో రమణి, డాక్టర్ ప్రసాదులు నెలకొల్పిన రమణి ఇండస్ట్రీస్‌లో బయో డి గ్రేడబుల్ సంచులను తయారు చేసే ప్రక్రియను ఆయన సందర్శించి పరిశీలించారు. మొక్కజొన్న పొట్టుతో తయారు చేసే గ్రాన్యూల్స్‌ను ఉపయోగించి వివిధ రకాల క్యారీ బ్యాగులను, రైతులు ఉపయోగించే మల్చింగ్ షీట్లను తయారు చేసే యంత్రాలను, వాటి నుంచి తయారు చేసిన సంచులను పరిశీలించారు. సంచులపై సంస్థల పేర్లను ముద్రించే విధానాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. వ్యాపారం కోసం కాకుండా సమాజానికి పర్యావరణానికి తమవంతుగా కృషి చేయాలన్న సంకల్పంతో ఈ పరిశ్రమను స్థాపించడమని రమణి, డా॥ప్రసాద్‌లు ఈ సందర్భంగా బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్‌కు వివరించారు. ఈ సంచులను ఉపయోగించి భూమిపై ఎక్కడ పడేసినా 90 రోజుల్లో అవి మట్టిలో కలిసి భూమికి ఎరువుగా ఉపయోగపడుతాయని వివరించారు. తమ పరిశ్రమ ఏర్పాటుతో తాము స్వచం ఉపాధి పొందడంతో పాటు ఈ ప్రాంతంలోని కొంత మందికి ఉపాధి కల్పించడం జరుగుతుందన్నారు. బయో డిగ్రేడబుల్ ఉత్పత్తులను ప్రోత్సహించి తమకు సహకారం అందించాలని కోరారు.

**పర్యావరణ రక్షణ అందరి బాధ్యత..**




: బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్‌దండుమల్కాపురంలోని రమణీ బయో కాంపోస్టికా పరిశ్రమలో తయారు అవుతున్న బయో డీ గ్రేడబుల్ సంచులను ప్రత్యహించి ఎగుమతులు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గారెత్ విన్ ఓవెన్ అన్నారు. సింగిల్ యూస్ ప్లాస్టిక్‌ను విరివిగా వాడుకుని పడవేస్తే అవి భూమిలో కరగడానికి వందల సం.రాలు సమయం పడుతుందని, దీని ఫలితంగా పర్యావరణంకు హాని కలుగుతుందన్నారు. వాటికి ప్రత్యామ్నయంగా కొన్ని రోజుల్లోనే భూమిలో కరిగిపోయే ఇలాంటి బయో డీగ్రేడబుల్ బ్యాగులు ఉత్పత్తి, వినియోగం జరగాలన్నారు. సామాజిక సేవా దృక్పదంతో బయో డ్రిగ్రేడబుల్ బ్యాగుల తయారీ పరిశ్రమను నెలకొల్పిన రమణి, డా॥ప్రసాద్‌లను ఆయన అభినందించారు. ఈ బ్యాగులకు మార్కెటింగ్‌కు ఎగుమతులకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. టిఫ్ కార్యాలయానికి వెళ్లి హరిత పారిశ్రామిక పార్కు విశేషాలను తెలుసుకున్నారు. టిఫ్ మేనేజర్ శ్రీకాంత్ హరిత పారిశ్రామిక పార్కు ప్రగతిని వివరించారు.




## ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేస్తాం

చౌటుప్పల్, మే 19 (ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడం కోసం ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు సాగుతుందని మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్‌లు అన్నారు. స్థానిక 10వ వార్డులోని బిసి కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను వారు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని సౌకర్యాలతో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ఆదరించి ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ కౌన్సిలర్ బొడిగె అరుణ బాలకృష్ణగౌడ్, ఎంఇఒ గురువారావు, పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు కంచర్ల హర్షవర్ధన్‌రెడ్డి, ఎఈ నితీష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బోయ దేవేందర్, పట్టణ అధ్యక్షులు సుర్వి నర్సింహ, శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు బొబ్బిళ్ల మురళి, షాదీఖానా చైర్మన్ కరీం, మాజీ కౌన్సిలర్లు కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కొయ్యడ సైదులుగౌడ్, పబ్బు శ్రీకాంత్, చింతల సాయిలు, ఎం.ఎ.ఖయ్యూం, ఆవుల ఏసు, ఎండి.ఎజాస్, చాంద్‌పాషా, దేవ రాజు, పోలోజు శ్రీనివాసచారి, బత్తుల విప్లవ్‌కుమార్, మలిగె మల్లేశం, మహేష్, బండమీది వెంటకేశం, చింతకింది గణేష్, ముత్యాల గణేష్ తదితరులున్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉండేలా నిత్యవసర వస్తువులను విక్రయించాలి

చౌటుప్పల్, మే 19 (ప్రభాతవార్త




వ్యాపార దృక్పదంతో కాకుండా ప్రజలకు అందుబాటులో ఉండేలా నిత్యవసర వస్తువుల ధరలను ఉంచుతూ సేవలు అందించాలని పలువురు వక్తలు కోరారు. చౌటుప్పల్ కిరాణా, జనరల్ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకరణ మహోత్సవాన్ని సోమవారం అసోసియేషన్ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. అధ్యక్షునిగా కాంసెట్టి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా లింగాల లింగస్వామి, ఉపాధ్యక్షులుగా కైరంకొండ వెంకటనర్సయ్య, ఊర కృష్ణమూర్తి, కోశాధికారిగా తడకమల్ల శ్రీనివాస్‌గుప్తా, ఆర్గనైజింగ్ కార్యదర్శులుగా గుత్తా సురేందర్‌రెడ్డి, బి.వీరేశ్, సహాయ కార్యదర్శులుగా చల్లా మహేందర్‌రెడ్డి, సముద్రాల శ్రీనివాస్‌గుప్తా, సంయుక్త కార్యదర్శిగా గోరంటి నరసింహరాజు, కార్యవర్గ సభ్యులుగా ఉప్పల కృష్ణగుప్తా, ఎర్ర వెంకటేశం, గట్టు సాయికిరణ్‌గుప్తా, గుడుగుంట్ల వెంకటేశం, మంచికంటి శంకర్‌గుప్తాలతో గౌరవ అధ్యక్షులుగా ఢిల్లీ శంకర్‌రెడ్డి ప్రమణ స్వీకారం చేయించారు. గౌరవ సలహాదారులుగా వీసం చంద్రారెడ్డి, కాంసెట్టి చంద్రశేఖర్‌గుప్తా, గోశిక సత్యనారాయణ, గట్టు ప్రభాకర్‌లతో పాటు ముతిధులుగా మార్కెట్ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎన్నికల సమన్వయకర్త పబ్బు రాజుగౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, మాజీ జెడ్పీటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహా, బొబ్బిళ్ల మురళి, బత్తుల శ్రీశైలం, మాజీ కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్, కొయ్యడ సైదులు, బొడిగె బాలకృష్ణ, చింతల సాయిలు, ఆవుల ఏసు, పబ్బు శ్రీకాంత్, చాంద్‌పాషా, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు మల్లేశం, మంచికంటి భాస్కర్‌గుప్తా, కదారి కల్పన తదితరులున్నారు

## భారతీయ హస్తకళలు అద్భుతం

## బ్రిటీష్ డిప్యూటీ హై కమిషనర్ గానెత్ విన్ ఓవెన్

చౌటుప్పల్, మే 19 (ప్రభాతవార్త



భారతీయ హస్తకళలు అద్భుతమని బ్రిటీష్ హై కమిషనర్ గానెత్ విన్ ఓవెన్ కితాబిచ్చారు. చౌటుప్పల్ మండలం దండుమల్కాపురంలోని టెక్స్‌టైల్స్ పార్కులోని మిమీ క్రాఫ్ట్ హస్తకలల కేంద్రాన్ని ఆయన సోమవారం సందర్శించారు. అక్కడ గిరిజన కళతో తయారు చేసిన అలంకరణ వస్తువులను పరిశీలించారు. ప్రాచీనమైన బాతిక్ పద్ధతితో వస్త్రాలకు మైనాన్ని పూసి వివిధ రకాల ఆకృతులతో రంగులు అద్ది ఫ్యాషన్ వస్త్రాలు తయారు చేసే పద్ధతిని ఆయన తిలకించారు. భారతీయులు పూర్వకాలం నాటి పద్ధతితో పత్తితో నేసిన నూలుపై టై అండ్ డై స్క్రీన్, బ్లాక్ ప్రింటింగ్ చేసి చీరెలు, డ్రెస్సు మెటీరియల్స్ తయారు చేస్తున్న హస్త కళాకారుల పనితీరును ఆయన పరిశీలించారు. తాము స్వయంగా బ్లాక్‌ను చేత పట్టుకుని రంగులో ముంచి వస్త్రాలపై ప్రింటింగ్ చేసి భారతీయ హస్తకళలపై తమ అభిమానాన్ని చాటుకున్నారు. హస్త కళాకారులను, ప్రాచీన హస్తకలలను గుర్తించి తెచ్చేందుకు కృషి చేస్తున్న కృష్ణమూర్తి, పుష్పలతలను ఆయన అభినందించారు. భారతీయ హస్తకళల గురించి తనకు పరిచయ చేసినందుకు, అవి అంతరించిపోకుండా కాపాడేందుకు ప్రాచీనతకు, ఆధునికతను జోడించి తమ వంతు కృషి చేస్తున్నామన్నామన్నారు. ఈ సందర్భంగా బ్రిటీష్ హై కమిషనర్‌ను హస్తకళ శాలువాతో ఘనంగా సత్కరించారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం

### డా॥చినుకని శివప్రసాద్

సంస్థాన్‌నారాయణపురం, మే 19 (ప్రభాతవార్త

క్రీడలు మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దారుడ్యం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని సహ్రస ఫౌండేషన్ చైర్మన్, తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా॥చినుకాని శివప్రసాద్ అన్నారు. సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలో జిల్లా యువజన, క్రీడల శాఖ, స్పోర్ట్స్ క్లబ్ నారాయణపురం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిక్షణ శిబిరంను ఆయన సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా పిల్లలకు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం నుంచే ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. ఆరోగ్యంగా ఉన్నప్పుడే క్రీడల్లో, చదువుల్లో సైతం రాణించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు సిలివేరు సైదులు, మార్నింగ్ వాకర్స్ శ్రావణ్, సికిలమెట్ల ప్రభాకర్ తదితరులున్నారు.



## ఎమ్మెల్యే సహకారంతో 25వ వార్డును రోల్‌మోడల్ చేయడమే ధ్యేయం

### -25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి

మిర్యాలగూడ, మే 19 (ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని 25వ వార్డును స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సహకారంతోరోల్‌మోడల్ చేయడమే తమ ధ్యేయమని 25వ వార్డు ఇంచార్జి గోదాల జానకీరామ్‌రెడ్డి అన్నారు. సోమవారం వార్డులో అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగావెంటనే స్పందించి స్పెషల్‌టీమ్‌ను పంపించి సత్వరమే పరిష్కారం చూపినట్లు తెలిపారు. వార్డులో నెలకొన్నవిద్యుత్, తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు మురుగు నీరు, కంపచెట్ల తొలగింపు వంటి సమస్యలను పరిష్కరించడంతోదీంతో ఎమ్మెల్యేకు వార్డు ప్రజలు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాథోడ్ శ్రీనివాస్, సైదిరెడ్డి, ఉపేందర్, కాలనీవాసులు,బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య జీవితం ఆదర్శప్రాయం

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట*

)నేటితరం రాజకీయాలకు సుందరయ్య జీవితం ఎంతో ఆదర్శమని, నీతి,నిజాయితీ, ఆదర్శ విలువలకు సుందరయ్య గారు నిలువెత్తు రూపం అని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి అన్నారు. సోమవారం ఎం వి ఎన్ భవన్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు అధ్యక్షతన 40వ వర్ధంతి సభ జరిగింది. సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనం లోని కరుడుగట్టిన భూస్వామ్య విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారని తెలిపారు.దళితులు, వ్యవసాయ కూలీలు జరుగుతున్న దోపిడీ వ్యతిరేకంగా కూలీ పోరాటాలు నిర్వహించి వ్యవసాయ కార్మిక సంఘాన్ని స్థాపించాడని అన్నారు.స్వాతంత్ర ఉద్యమంలో సైమన్ కమిషన్, సహాయ నిరాకరణ ఉద్యమాల్లో పాల్గొన్నాడని అన్నారు. దొరలు భూస్వాములు జమీందారులకు వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ సాయిధ రైతాంగ పోరాటానికి నేతృత్వం వహించి పేదలకు భూములు పంపిణీ చేయడంలో సుందరయ్య పాత్ర మరువలేనిదని అన్నారు. అమీర్ హైదర్ ఖాన్ పిలుపునందుకొని దక్షి ణ భారతదేశమంతటా కమ్యూనిస్టు పార్టీని నిర్మాణం చేశాడని తెలిపారు. మార్క్సిస్ట్ పార్టీ నిర్మాతల్లో ఒకరిగా ఉండి నాయకత్వాన్ని తయారు చేయడంలో,తర్ఫీదు ఇవ్వడంలో సుందరయ్య అగ్రభాగంలో ఉన్నాడని అన్నారు. పార్లమెంట్ సభ్యునిగా శాసనసభ్యులుగా పనిచేసి చట్టసభలకు సైకిల్ మీద వెళ్లిన నిరాడంబర నాయకుడు సుందరయ్య అని పేర్కొన్నారు. చట్టసభలలో ప్రజా సమస్యలపై అనర్గళంగా మాట్లాడి ప్రభుత్వాలకు కనువిప్పు కలిగే విధంగా మాట్లాడే తీరు సుందరయ్యదని తెలిపారు. నీతి నిజాయితీ ఆదర్శ విలువలకు నిలువెత్తు సాక్షం సుందరయ్య అని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీపై మమకారంతో, సమసమాజ స్థాపన కోసం పిల్లలు



లేకుండా కుటుంబ నియంత్రణ పాటించి తన జీవితాన్ని పార్టీ కోసం త్యాగం చేశాడని తెలిపారు. నిరాడంబరత,ఆదర్శ విలువలు,నీతి,నిజాయితీ కొరవడుతున్న నేటి రాజకీయ నాయకులు సుందరయ్య జీవితాన్ని ఆదర్శవంతంగా తీసుకోవాలని అన్నారు. సుందరయ్య స్ఫూర్తితో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మనువాద మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర పోరాట యోధుడిగా, తెలంగాణ సాయుధ పోరాట సారధిగా,ఉత్తమ పార్లమెంటేరియన్గా,ఆదర్శ జీవిగా, మార్క్సిస్ట్ పార్టీ నిర్మాణ దక్షకుడిగా ఉన్న సుందరయ్య జీవితం ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. స్ఫూర్తితో ప్రజా సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు,ఉడుత రవీందర్ సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి,చెరుకు యాకలక్షి మ్మ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా వెంకటరెడ్డి,జే నరసింహారావు,వీరబోయిన రవి,మేకనబోయిన శేఖర్, మద్దెల జ్యోతి,దనియకుల శ్రీకాంత్ నాయకులు సాయికుమార్,పిండిగ నాగమణి,చిట్లెంకి యాదగిరి, వజ్జే శ్రీను,రణపంగ కృష్ణ,మేకనబోయిన సైదమ్మ, షేక్ జహంగీర్,అక్కినపల్లి వినయ్, కడెం లింగయ్య కామ్రేడ్ శ్రీనివాస్, కంచుగట్ల శ్రీనివాస్, నాగేందర్ రెడ్డి, కామ్రేడ్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

*ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)*

అకాలపు వర్షాలు వచ్చే ప్రమాదం ఉన్నందున వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్నటువంటి ధాన్యం కొనుగోలు ,కాటాలు వేయడం వేగవంతం చేయాలని తెలంగాణ రైతు జన సమితి జిల్లా అధ్యక్షులు కొల్లు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తెలంగాణ రైతు జన సమితి జిల్లా నాయకులతో కలిసి ప్రజావాణిలో ఈ మేరకు అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కాటాలు వెంట వెంటనే వేయకపోవడం మూలంగా కల్లాలలో దాన్యం తడుస్తూ రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆయన ఆవేదన వెలిబుచ్చారు. నిత్యం ఉరుములు మెరుపులతో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు.ఇదే అ అదునుగా భావించి వివిధ కారణాలు చూపించి లోడింగ్ చార్జీలు పెంచడం , ధాన్యం తరుదల పేరుతో బస్తాలను కటింగ్ చేయడం ట్రాన్స్పోర్ట్ వెయిటింగ్ చార్జీలు అంటూ రైతుల మీద అదనంబారం మోపుతున్నారని అన్నారు. వీటిపై వెంటనే ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు జాటోత్ శ్రీను నాయక్, తండు రాములు గౌడ్, సుమన్ యాకూబ్, చింతా నాగమోహన్ ,మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

*తిరుమలగిరి మే 19 ప్రభాతవార్త*



దక్షి ణ భారత కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట సారధి పీడిత ప్రజల నాయకులు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి ని తిరుమలగిరి మండల కేంద్రంలోని తెలంగాణ చౌరస్తా సోమవారం నిర్వహించారు. సుందరయ్య చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి ఈ సందర్భంగా సి పి ఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొలిశెట్టి యాదగిరి రావు మాట్లాడుతూ సుందరయ్య స్ఫూర్తితో యువత మతోన్మాదానికి వ్యతిరేకంగా పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పోరాడాలని పిలుపు ఇచ్చారు. బ్రిటీష్ వలస పాలనకు వ్యతిరేకంగా సాగిన స్వాతంత్ర ఉద్యమంలో కామ్రేడ్ సుందరయ్య గాంధీజీ పిలుపును అందుకొని పాల్గొన్నారని, నైజాం దేశముకుల జాగీర్దార్ల పీడనకు వ్యతిరేకంగా వెట్టి చాకిరీ రద్దుకై కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని కామ్రేడ్ సుందరయ్య పర్యవేక్షి స్తూ ముందుండి నడిపించారని పేర్కొన్నారు. భూస్వామ్య కుటుంబంలో పుట్టి తన యావదాస్తిని పేదలకు పార్టీ కోసం త్యాగం చేసిన ధన్యజీవి సుందరయ్య రని, తన జీవితాంతం దళితుల పీడుతుల వ్యవసాయ కార్మికుల హక్కుల కోసం పోరాడినారని తెలిపారు. నేడు పాలకులు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను సుందరయ్య చూపిన సిద్ధాంత పటిమతో ఎదుర్కోవాలని సుందరయ్య స్ఫూర్తితో మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజలు యువత పోరాడాలని సుందరయ్య ఆదర్శాలను పునికిపుచ్చుకొని వారి ఆశయ సాధనకు అంకితం కావాలని కోరినారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి గుమ్మడవెల్లి ఉప్పలయ్య, మండల కమిటీ సభ్యులు కడెం లింగయ్య, చిత్తలూరు సోమయ్య,వనం సోమయ్య, నాయకులు కొత్తగట్టు మల్లయ్య, నిర్మాలయాకయ్య, పరిమిరాల సోమయ్య, పనమటి నగేష్,, పానుగంటి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*తుంగతుర్తి . మే 19. ప్రభాతవార్త,*



వెలుగు పల్లి గ్రామంలో నిక్షయ క్యాంపును నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి లింగమూర్తి మాట్లాడుతూ ఈ క్యాంపు ద్వారా 24 మంది నుండి స్పూటము నమూనాలను సేకరించి సి బి ఎన్ ఏ ఏ టి ల్యాబ్ కు పంపడం జరిగింది అన్నారు. 45 మందికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించి ఎక్స్ !!రే తీయడం జరిగిందని తెలిపారు. క్షయ వ్యాధిగ్రస్తులు తప్పనిసరిగా వైద్యుల సలహాలను పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం ఎల్ హెచ్ పీ డాక్టర్ విజయ్ కుమార్ ,ఎం పి హెచ్ ఈ ఓ కె .రవికుమార్ ,ఎస్ టి ఎస్ సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ ఎం కిరణ్ ,హెల్త్ అసిస్టెంట్స్ గాజుల సోమన్న, యాదగిరి ,నరసింహ చారి ,ఏఎన్ఎంలు స్వప్న , అఫ్రీన్,రవి ,ఆశాలు జయమ్మ, పద్మ, సుజాత ,కమలమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతమాజీ ఎమ్మెల్యే కిషోర్ కుమార్

*నూతనకల్.. మే 19 ప్రభాతవార్త.*



. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని తాళ్లసింగారం గ్రామంలో జరుగుతున్న చౌడమ్మ జాతరకు హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావాలు కలిగి ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్ గౌడ్, నాయకులు నర్సింగ్ నాయక్, మందడి సోమిరెడ్డి చూడి లింగారెడ్డి, సురేందర్ నాయక్,తాడూరు సైదులు , కొచ్చర్ల బాబు గాజుల తిరుమల్ రావు గాడులదు లింగరాజు వెంకన్న ఉప్పుల వీర్ యాదవ్ యాదగిరి మహేష్ తదితరులు ఉన్నారు

# విద్యుత్ కార్మికుల సమస్యల పరిష్కారమే

*మిర్యాలగూడ, మే 19 ప్రభాతవార్త*

విద్యుత్ ఉద్యోగుల కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు ఐఎన్టియుసి అలుపెరగని పోరాటంచేస్తుందని ఐఎన్టియుసి 327 యూనియన్ కంపెనీ కార్యదర్శి సురేష్కుమార్,జిల్లా అధ్యక్షులు జె.అమర్కుమార్రెడ్డి, జిల్లా చీఫ్ అడ్వైజయర్ జి.ముత్తయ్య, డివిజన్ కార్యదర్శి పి.రాజేశ్వరరావులు అన్నారు. సంఘం అధ్వర్యంలో డివిజన్ పరిధిలోని డివిజన్ కార్యదర్శి పి.రాజేశ్వరరావు అధ్వర్యంలో మేడే వేడుకలలో భాగంగా సోమవారం నిడమనూరు, త్రిపురారం, మాడ్గులపల్లి మండలాల్లో సంఘం జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన సేవలు







అందించేందుకు అనునిత్యం కృషి చేస్తున్న విద్యుత్ ఉద్యోగులు కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా వారి హక్కుల పరిరక్షణ కొరకుఐక్యంగా ఉద్యమించి కార్మికుల పక్షాన పోరాడుతుందన్నారు. విద్యుత్ ఉన్నతోద్యోగులు, అధికారుల సమన్వయసహకారంతో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అవిశ్రాంత పోరాటం చేస్తున్నామన్నారు. ఉద్యోగుల ఉద్యోగభద్రతతో పాటు విద్యుత్ సంస్థను లాభాల బాట పట్టించేందుకు పనిచేస్తామన్నారు. సంఘం డివిజన్ నాయకు లుఅంజనేయులు, రవినాయక్, రమణారెడ్డి, శ్రీహరి, ఎల్లయ్యచారి, కోటిరెడ్డి, సోమశేఖర్, శ్రీను, మధుస ూదన్రెడ్డి,జ్ఞానప్రకాష్, పాండురంగ, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సంఘం నాయకులను ఘనంగా సన్మానించారు.

# ఘనంగా పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి వేడుకలు

*నాగారం మే 19 ప్రభాత వార్త*

త్యాగశీలి సాయుధ తెలంగాణ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి వేడుకలను సోమవారం నాగారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సుందరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులుసు సత్యం సిపిఎం మండల కార్యదర్శి దేవరకొండ యాదగిరి మండల కమిటీ సభ్యులు గూడపురి వెంకటేశ్వర్లు వీణ లక్షి మ్మ నరసమ్మ ప్రవీణ్ వెంకటయ్య యాదమ్మ మల్లయ్య రవి తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం దిగుమతి, ఎగుమతిల్లో జాప్యం చేయొద్దు

**జిల్లా కలెక్టర్ హన్మంతరావు**

*చౌటుప్పల్, మే 19 ప్రభాతవార్త*



ధాన్యం కొనుగోలు కేంద్రాలకు సరిపడ లారీలను ఏర్పాటు చేయాలని, ధాన్యం తరలింపుల్లో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ వి.హన్మంతరావు అన్నారు. చౌటుప్పల్ పిఎసిఎస్ ఆధ్వర్యంలో నేలపట్ల, జైకేసారంలోని ఎఫ్‌పిఓ, చౌటుప్పల్ ఎఎంసిలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన కొనుగోళ్లను మరింత వేగవంతం చేయాలన్నారు. సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి కేంద్రాల్లో నెలకొన్న సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. రవాణా సమస్య ప్రధానంగా ఉందన్నారు. మిల్లుల వద్దకు వెళ్లిన లారీలు రెండు, మూడు రోజులు అయినా దిగుమతి కావడం లేదని తెలిపారు. వెంటనే డిసిఎస్‌ఓకు ఫోన్‌లో కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. మిల్లుల వద్ద సరిపడ హామాలీలను ఏర్పాటు చేసి వచ్చిన లారీనీ వెంటనే దిగుమతి అయ్యేలా తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు వచ్చే అవకాశం ఉన్న దృష్టా తార్పాలిన్స్ అందుబాటులో ఉంచుకోవాలన్నారు. కొనుగోలు చేసే విషయంలో ఎమైన ఇబ్బందులు ఉంటే వెంటనే రైతులు తమ దృష్టికి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డిఓ శేఖర్‌రెడ్డి, తమశీల్దార్ హరిక్రిష్ణ, సిఇఓ రమేష్, ఎఈఓ శంకరయ్య, నాయకులు గిర్కాటి నిరంజన్‌గౌడ్, ఢిల్లీ మాధవరెడ్డి, చిన్నం బాలరాజు, రైతులు తదితరులున్నారు.

# లబ్ధిదారుల దరఖాస్తుల స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు**

*భువనగిరి, మే 19 ప్రభాతవార్త :*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాములైన రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ ఇండ్లు పథకాలకు చేసుకున్న లబ్ధిదారుల దరఖాస్తు స్క్రూటీని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో గ్రీవెన్స్ అనంతరం ఫ్లాగ్ షిప్ ప్రోగ్రాం లపై సంబంధిత శాఖల అధికారులతో దరఖాస్తుల స్క్రూటీని ప్రక్రియపై కలెక్టర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ రెండవ తేదీన రాజీవ్ యువ వికాస పథకం ఖిఇందిరమ్మ ఇండ్ల పథకాలను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను జారీ చేయవలసి ఉన్నందున స్క్రూటిని ప్రక్రియను వేగవంతంగా చేపట్టాలన్నారు. బ్యాంకుల్లో దరఖాస్తులు పెండింగ్ లేకుండా 95 శాతం పూర్తయిందన్నారు. 4314 దరఖాస్తులు మాత్రమే పెండింగ్ లో ఉన్నందున అందుకు కారణాలను విశ్లేషించి తగిన ధ్రువీకరణ పత్రాలు సమర్పించని లబ్ధిదారుల దరఖాస్తులను నోటీసులు ఇచ్చి తెలపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో భాగంగా 160 ఇండ్లు బేస్మెంట్ పూర్తి చేసు కున్న లబ్ధిదారులకు లక్ష రూపాయలు వారి ఖాతాలలో వేయడం జరిగిందన్నారు. ఇప్పటికీ మొదలు పెట్టని లబ్ధిదారులను ఎంపీడీవోల ద్వారా గుర్తించి డి ఆర్ డి ఓ ద్వారా చేయూతని ఇప్పించాలన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున పునాది చేపట్టి బేస్మెంట్ త్వరితగతిన పూర్తి చేసుకోవాల్సి న అవసరం ఉందని, వర్షాలు పడుతుండగా గోడలు నిర్మించుకోవచ్చునని క్యూరింగ్ కు అవకాశం ఉంట ందన్నారు. పునాదిగుంటలలో నీళ్లు నిలిచి ఇంటి నిర్మాణం చేపట్టలేని పరిస్థితిలుఉత్పన్నమవుతాయన్నారు. ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తుల పరిష్కారంలో జాప్యం తగదనిసత్వరమేపరిష్కరించాలని, అలాగే ప్రజా పాలనలో కూడా సుమారు 30 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. అకాల వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యపు రాశులు నిలువ ఉండకుండా చర్యలు తీసుకోవాలన్నారు. లారీల కొరత సృష్టిస్తే సదరు కాంట్రాక్టర్లను బ్లాక్లి లిస్టులో పెడతామన్నారు. వారం రోజులపాటు అధికారులు అశ్రద్ధ చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టి రైతులకు అండగా నిలవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ జి. వీరారెడ్డి ,జెడ్పిసిఈఓ శోభారాణి ,డిఆర్డిఓ నాగిరెడ్డి ,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య

*నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 19*

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నార్కట్ పల్లి సిపిఐ(ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ. స్వాతంత్ర సమరయోధుడు , గొప్ప పార్లమెంటు నేత, త్యాగశీలి ఆదర్శమూర్తి పీడత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని అన్నారు. జమిందారి కుటుంబంలో పుట్టిన సుందరయ్య అట్టడుగు వర్గాల పేద ప్రజల కోసం అనునిత్యం పనిచేశారని తెలిపారు. వందల ఎకరాల తన భూమిని పేదలకు పంచి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అంతేగాక పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించి కుటుంబ నియంత్రణ చేసుకొని ఈ దేశ ప్రజలందరికీ సేవ చేశారని గొప్ప త్యాగమూర్తులన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి రూపకర్తగా ఉంటూ అనేక దళాలకు నాయకునిగా పనిచేశారని వివరించారు. ఉత్తమ పార్లమెంటు నేతగా సేవలందించి పేద ప్రజల సమస్యలను పార్లమెంటులో వినిపించారన్నారు. అలాంటి మహనీయుని త్యాగాన్ని మర్చిపోకుండా స్మరించుకోవాలని కోరారు. నేటి యువతరం సుందరయ్య ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, ఆమనగంటి ఐలయ్య, కొప్పు శ్రవణ్, దండు రవి, నాయకులు అర్థం శ్రీను, మహమ్మద్ అలీ, దండు నాగరాజు ఆమనగంటి గోపీనాథ్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 19*



పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్స వాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటి చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్ష్మిల ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రోచ్ఛరణలమధ్య ఉత్స వాలు ఆద్యంతం ఆధ్యాత్మికతతో భక్తి పారవశ్యంతో కొనసాగినవి. కార్యక్రమాలలో భాగంగా తెల్లవారుఝామున సుప్రభాత సేవ, నిత్య కైంకర్యాలు, అభిషేకములు, ఉదయం 10గం"లకు విష్ణు, లలిత భజన కార్యక్రమం, ఉదయం 11:30 గం" నిమిషాలకు వార్షిక బ్రహ్మోత్స వ కళ్యాణ మహోత్స వం, అనంతరం స్వామివారి వాహనసేవ, తీర్థప్రసాద గోష్టి నిర్వహింపబడినవి. పట్టణ ప్రముఖులు యాద వెంకన్న సునిత దంపతుల చేతుల మీదుగా కళ్యాణ మహోత్స వం నిర్వహించారు. ఉత్స వాలలో గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు, భక్తులు మహిళలు, ఆలయ అభజవృద్ధి కమిటి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# హనుమాన్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 19*



ఈ నెల 22 గురువారం రోజున హనుమాన్ జయంతి సందర్భంగా నార్కట్పల్లి పట్టణంలోని శ్రీ ప్రసన్నంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాత సేవ, సింధూర పూజ, ఆకు పూజ హనుమత్ గాయత్రీ యజ్ఞంను ఆలయ అర్చకులు గుండేపూడి జానకి రామ శర్మ చే ఘనంగా నిర్వహించబడును. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం స్వామి వారి ఊరేగింపు నిర్వహించ బడును. పట్టణ భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు గుండెపూడి జానకి రామశర్మ, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కోరారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..నెత్తురోడిన రహదారి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 19*

ఏమాయో, ఏమరపాటో కానీ ఒక్క వాహనం 4 వాహనాలను ఢీకొట్టి పలువురికి గాయాలకు కారణమయ్యేలా చేసింది. కారు తన ముందు ఉన్న బైక్‌ను ఢీకొట్టడంతో పాటు ఆగి ఉన్న మరో మూడు కార్లను ఢీకొట్టిన దుర్ఘటన సోమవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని

యల్లారెడ్డిగూడెం గ్రామం వద్ద ఫ్లైఓవర్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నల్గొండ నుండి నార్కెట్‌పల్లి వైపు వెళ్తున్న బలెనో కారు (టిఎస్ 11ఇజి 5679) డ్రైవర్, వెనుక నుండి యాక్టివా బైక్ (టిఎస్05ఇఎక్స్ 2561)ను ఢీకొట్టగా, బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కెనపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి సునీల్ సంఘటనా స్థలంలోనే మరణించాడు. అనంతరం బలెనో కారు డ్రైవర్ రోడ్డుపక్కన నిలిపి ఉంచిన మరో మూడు వాహనాలను ఢీకొట్టగా, ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. మృతుని పార్థివ దేహాన్ని నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి మోర్చరీకి తరలించగా, గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు. దుర్ఘటన వల్ల ఏర్పడిన ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# నేటి రాజకీయాలకు సుందరయ్య స్ఫూర్తి అవసరం: మల్లారెడ్డి

*గట్టుప్పల్,19మే,ప్రభాతవార్త:*

నేటి రాజకీయాలకు పుచ్చలపల్లి సుందరయ్య స్ఫూర్తి ఎంతో అవసరమని రైతు సంఘం జాతీయ ఉపాధ్యక్షులు సారంపల్లి మల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం గట్టుప్పల్ మండలంలో సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశ కమ్యూనిస్టు ఉద్యమానికి మేధావిగా, నాయకుడిగా సుందరయ్య నిలిచారన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ఆయన కీలక పాత్ర పోషించారని 1934లో నెల్లూరు జిల్లా అలగానిపాడు గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం స్థాపించి, ఉద్యమానికి నాంది పలికారని గుర్తు చేశారు. నేటి పరిస్థితుల్లో బిజెపి అవలంభిస్తున్న విధానాలను ప్రతిఘటించేందుకు సిపిఎం పార్టీ మరింత బలోపేతం కావాలన్నారు. సుందరయ్య ఆదర్శాలను అనుసరించి, పార్టీ విస్తరణకు కృషి



చేయడమే ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం రాష్ట్ర నాయకులు బండ శ్రీశైలం, ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, రైతుసంఘం జిల్లా నాయకులు చాపల మారయ్య, కర్నాటి మల్లేశం, సాగర్ల మల్లేష్, జెర్రిపోతుల ధనుంజయ, మిర్యాల భరత్, కర్నాటి సుధాకర్, ఎండి రబ్బాని, వరికుప్పల ముత్యాలు, పగిళ్ల శ్రీనివాస్, ఏరుకొండ రాఘవేంద్ర, వేముల లింగస్వామి, కర్నాటి వెంకటేశం, ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ, ముసుకు బుచ్చిరెడ్డి, పబ్బు మారయ్య, బండారి కృష్ణయ్య, ఈరటి వెంకటయ్య, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



*చండూరు,19మే,ప్రభాతవార్త:*

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సహకారంతో మంజూరు అయిన సిఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను సోమవారం మున్సిపాలిటీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో లబ్దిదారులకు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధినుండి చండూరుకు చెందిన ఐదుగురు లబ్దిదారులు పాలకూరి దివ్యకు రూ.15,500, మర్రి రామస్వామికి రూ.16వేలు, వెంకన్నకు 50వేలు, నెల్లూరు శ్రీనివాసులుకు 60వేలు, చిలుకూరు మల్లేష్‌కు 60వేలు మంజూరుకాగా, మొత్తం 2,01,500 విలువగల చెక్కులను గెస్ట్‌హౌస్‌వద్ద పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, మాజీ సర్పంచ్‌లు కోడి గిరిబాబు, నల్లగంటి మల్లేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మంచుకొండ సంజయ్, సంకోజు బ్రహ్మం, ముజ్జు, భూతరాజు వేణు, గండూరి జనార్ధన్, భీమనపల్లి శేఖర్, పున్న ధర్మేందర్, కల్లెట్ల మారయ్య, గజ్జెల కృష్ణారెడ్డి, ఖలీల్, జూలూరు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యార్థులకు వృత్తి నైపుణ్య శిక్షణ

*కొండమల్లేపల్లి,19మే,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయంలో చదివి, ఉపాధిలేనివారు ఇన్ఫోసిస్ సౌజన్యంతో నిర్వహించే వృత్తి నైపుణ్య శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ శౌరీ సూచించారు. 2017-20 మధ్య చదివిన 19నుండి25 ఏళ్ల వయసు కలిగిన గురుకుల పూర్వ విద్యార్థులకు రాష్ట్ర సంక్షేమ గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో వృత్తి శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగలవారు కొండమల్లేపల్లిలోని కళాశాలలో మూడురోజుల్లో ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## డిజిటల్ మీడియా నూతన కమిటీ ఎన్నిక




*చండూరు,19మే,ప్రభాతవార్త:*

చండూరులో డిజిటల్ మీడియా అసోసియేషన్(సిడిఎంఏ) నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా నియామకం చేశారు. గౌరవాధ్యక్షుడిగా రాపోలు ప్రభాకర్, అధ్యక్షుడిగా మోగుదాల శేఖర్, ఉపాధ్యక్షులుగా అబ్బరబోయిన రవి, సంకబుడ్డి శంకర్‌నాథ్, ప్రధాన కార్యదర్శిగా అన్నేపర్తి మల్లేష్, సహాయ కార్యదర్శులుగా ఇరిగి సుధాకర్, గంజి రాము, కోశాధికారిగా కల్లెట్ల శంకర్, మరికొంతమందిని సభ్యులుగా నియామకం చేశారు.

## మున్సిపాలిటీశాఖ బిజెపి నూతన కమిటీ

*చండూరు,19మే,ప్రభాతవార్త:*

చండూరు మున్సిపాలిటీశాఖ నూతన కమిటీని సోమవారం మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా కోమటి ఓంకారంనేత, చెనగాని శేఖర్ గౌడ్, పల్లెగోని చంద్రమౌళియాదవ్, పులకరం నాగరాజు ముదిరాజ్, ప్రధాన కార్యదర్శులుగా భూతరాజు స్వామి రజక, సోమశంకర్ ముదిరాజ్, కార్యదర్శులుగా భూతరాజు వేణు రజక, తిరందాసు సుధాశ్రీను నేత, ఇరిగి లక్ష్మయ్య మాదిగ, దాసోజు ఉపేంద్రచారి, కోశాధికారిగా మంచుకొండ సాగర్, కార్యవర్గ సభ్యులుగా వీరమళ్ల రాంశెట్టి, తలారి మల్లిఖార్జున్, బిజిలి సాలమ్మ, కటకం ధనలక్ష్మి, ముష్టిపల్లి జీవన్, కారింగు రాజు, కళ్లెం మహేందర్‌రెడ్డి, గంట వెంకన్న, మర్రి నరేష్, దోటి లింగస్వామిలు ఎన్నికయ్యారు.



## వైద్యం వికటించి మహిళ మృతి

*.సూర్యాపేట టౌన్, మే19, ప్రభాతవార్త:*



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీసాయి గణేష్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రికి గత 20 రోజుల క్రితం జిల్లా కేంద్రంలో నివాసముండే ఓ మహిళ గర్బసంచి సమస్య ఉందని వెళ్లింది. అయితే పరీక్షి ంచిన వైద్యులు గర్బసంచిలో బుడిగలు వచ్చాయని, వెంటనే ఆపరేషన్ చేయాలని




చెప్పడంతో ఆ మహిళ కుటుంబ సభ్యులు ల్యాప్రోస్కోపి ద్వారా ఆపరేషన్ చేయాలని కోరడంతో వెంటనే వైద్యులు ల్యాప్రోస్కోపి ద్వారా ఆపరేషన్ చేస్తుండగా కడుపులో పేగు కట్టయింది. ఆ విషయం కుటుంబ సభ్యులకు చెప్పి నార్మల్ ఆపరేషన్ చేస్తే సెట్ అవుతుందని చెప్పి వైద్యులు ఆరు గంటల పాటు వైద్యం చేశారు. అయినా ఆ మహిళకు బ్లడ్ బీడింగ్ అవుతూనే ఉన్నా వారం రోజుల పాటు అలాగే ఆ ఆసుపత్రిలో ట్రీట్‌మెంట్ చేశారు. తీరా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌లోని ఓ ప్రముఖ ఆసుపత్రికి ఆసుపత్రి యాజమాన్యమే తరలించి చికిత్స అందించారు. కాగా హైదరాబాద్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. అయితే ఇదే ఆసుపత్రిలో పని చేస్తున్న ఓ డాక్టర్ చైనా ఎంబీబీఎస్‌తో ఎండీగా చెలామణి అవుతూ తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం సభ్యుల తనిఖీలో బయటపడింది. సదరు నకిలీ డాక్టర్‌పై సైతం కేసు నమోదు అయినా ఆ ఆసుపత్రి యాజమాన్యంపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కాగా ఒక ప్రాణం పోయాక జిల్లా వైద్యాదికారి సోమవారం శ్రీసాయిగణేష్ మల్టీస్పెషాలిటీ ఆసుపత్రిని సీజ్ చేయడం గమనార్హం.

## హనుమాన్ జయంతి వేడుకలను విజయవంతం చేయండి

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 19*

ఈ నెల 22న హనుమాన్ జయంతి సందర్భంగా పట్టణంలోని శ్రీ ప్రసన్నంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాత సేవ, సింధూర పూజ, ఆకు పూజ హనుమత్ గాయత్రీ యజ్ఞంను ఆలయ అర్చకులు గుండేపూడి జానకి రామశర్మ చే ఘనంగా నిర్వహించబడును. మధ్యాహ్నం అన్న ప్రసాద వితరణ, సాయంత్రం స్వామి వారి ఊరేగింపు కలదు. పట్టణ భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ అర్చకులు గుండెపూడి జానకి రామశర్మ, ఆలయ అభివృద్ధి కమిటి సభ్యులు కోరారు.

## పనులు వేగవంతం చేయాలి

*చండూరు,19మే,ప్రభాతవార్త:*



చండూరు మున్సిపాలిటీ పరిధిలో రోడ్డు వెడల్పు పనులకు సంబంధించి టిపివో, డిఈ మున్సిపల్ కమీషనర్ ఆధ్వర్యంలో సోమవారం పర్యవేక్షించి పనులను వేగవంతం చేయాలని రోడ్డు వెంబడి ఉన్న షాప్ యజమానులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చండూరు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు: ఎస్ఐ

*చింతపల్లి,19మే,ప్రభాతవార్త:*



శాంతిభద్రతలకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవని చింతపల్లి ఎస్ఐ రామ్మూర్తి అన్నారు. చింతపల్లి ఎస్ఐగా ఆయన సోమవారం నూతనంగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకకు ముందు ఇక్కడ విధులు నిర్వహించిన ఎస్ఐ యాదయ్య హైద్రాబాద్‌కు బదిలీపై వెళ్లారు. చింతపల్లి పోలీస్ స్టేషన్‌ను ఎస్ఐ రామ్మూర్తి సందర్శించి, విలేకరులతో మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రత పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటివారినైనా సహించేది లేదని, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం పోలీస్ సిబ్బంది నూతన ఎస్ఐకి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన అజ్మీర రమేష్

*కొండమల్లేపల్లి,19మే,ప్రభాతవార్త:*



కొండమల్లేపల్లి నూతన ఎస్ఐగా సోమవారం అజ్మీర రమేష్ బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇంతకుముందు దేవరకొండ టౌన్ ఎస్ఐగా విధులు నిర్వహించారు. ఇక్కడ ఎస్ఐగా ఉన్న ముత్యాల రామ్మూర్తి చింతపల్లి ఎస్ఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ మండలంలోని ప్రజలందరికీ అందుబాటులో ఉంటూ పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదులకు సమన్వయం అందిస్తామన్నారు. సమస్యలు పరిష్కరిస్తూ మండలంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా కృషి చేస్తానని, అదేవిదంగా మండలంలోని ప్రజలంతా పోలీసువారికి సహకరించాలని, చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించేవారిపై చట్టరీత్యా కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని అన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం..నెత్తురోడిన రహదారి

### 4 వాహనాలను ఢీకొట్టిన కారు

### ఒకరు మృతి, ఇద్దరికి గాయాలు

*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 19*

ఏమాయో, ఏమరపాటో కానీ ఒక్క వాహనం 4 వాహనాలను ఢీకొట్టి పలువురికి గాయాలకు కారణమయ్యేలా చేసింది.కారు తన ముందు ఉన్న బైక్‌ను ఢీకొట్టడంతో పాటు ఆగి ఉన్న మరో మూడు కార్లను ఢీకొట్టిన దుర్ఘటన సోమవారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోనియల్లారెడ్డిగూడెం గ్రామం వద్ద ఫ్లైఓవర్ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో నల్గొండ నుండి నార్కెట్‌పల్లి వైపు వెళ్తున్న బలెనో కారు (టిఎస్ 11ఇజి 5679) డ్రైవర్, వెనుక నుండి యాక్టివా బైక్



(టిఎస్05ఇఎక్స్ 2561)ను ఢీకొట్టగా, బైక్‌పై ఉన్న వ్యక్తి అక్కెనపల్లి గ్రామానికి చెందిన అక్కెనపల్లి సునీల్ సంఘటనా స్థలంలోనే మరణించాడు.అనంతరం బలెనో కారు డ్రైవర్ రోడ్డుపక్కన నిలిపి ఉంచిన మరో మూడు వాహనాలను ఢీకొట్టగా, ఈ ఘటనలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. మృతుని పార్థివ దేహాన్ని



నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రి మోర్చరీకి తరలించగా, గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.నార్కట్‌పల్లి ఎస్సై క్రాంతి కుమార్ ఘటనా స్థలికి చేరుకుని సహాయక చర్యలను చేపట్టారు.దుర్ఘటన వల్ల ఏర్పడిన ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.

# పీడిత ప్రజల ఆశాజ్యోతి పుచ్చలపల్లి సుందరయ్య

*నార్కెట్ పల్లి ప్రభాతవార్త మే 19*

కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతి నార్కట్ పల్లి సిపిఐ( ఎం) పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో చిత్రపటానికి పూలమాలవేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి చింతపల్లి బయన్న మాట్లాడుతూ.స్వాతంత్ర సమరయోధుడు , గొప్ప పార్లమెంటు నేత, త్యాగశీలి ఆదర్శమూర్తి పీడత ప్రజల ఆశాజ్యోతి కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శప్రాయమని అన్నారు.జమిందారి కుటుంబంలో పుట్టిన సుందరయ్య అట్టడుగు వర్గాల పేద ప్రజల కోసం అనునిత్యం పనిచేశారని తెలిపారు. వందల ఎకరాల తన భూమిని పేదలకు పంచి ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. అంతేగాక పిల్లలు ఉంటే సమాజానికి సేవ చేయలేమని భావించి కుటుంబ నియంత్రణ చేసుకొని ఈ



దేశ ప్రజలందరికీ సేవ చేశారని గొప్ప త్యాగమూర్తులన్నారు. తెలంగాణ రైతంగ సాయుధ పోరాటానికి రూపకర్తగా ఉంటూ అనేక దళాలకు నాయకునిగా పనిచేశారని వివరించారు. ఉత్తమ పార్లమెంటు నేతగా సేవలందించి పేద ప్రజల సమస్యలను పార్లమెంటులో వినిపించారన్నారు. అలాంటి మహనీయుని త్యాగాన్ని మర్చిపోకుండా స్మరించుకోవాలని కోరారు. నేటి యువతరం సుందరయ్య ను స్ఫూర్తిగా తీసుకొని రాజకీయాల్లోకి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు మాజీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కుమ్మరి శంకర్, ఆమనగంటి ఐలయ్య,కొప్పు శ్రవణ్,దండు రవి, నాయకులు అర్థం శ్రీను,మహమ్మద్ అలీ, దండు నాగరాజు ఆమనగంటి గోపీనాథ్, హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విధానాలపై మరిన్ని పోరాటాలకు సిద్ధం కండి: జాన్‌వెస్లి

### పుచ్చలపల్లి ఆశయ సాధన కోసం

### కార్యకర్తలు సిద్ధంగా ఉండండి

*తల్లాడ, మే 19, ప్రభాతవార్త*

చిన్నతనం నుండే పుచ్చలపల్లి సుందరయ్య దళితులతో స్నేహభావంగా ఉంటూ వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డారని ప్రజా సమస్యల పరిష్కారం కోసం సిపిఎం ఆధ్వర్యంలో త్వరలో గ్రామ గ్రామాన తిరిగి ఎంతకైనా ప్రభుత్వ విధానాలపై తిరగబడతామని తెలంగాణ సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లి హెచ్చరించారు. సోమవారం రాత్రి కుర్నవల్లిలో పుచ్చలపల్లి 20వ వర్ధంతి సభలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో కాంగ్రెస్ మొన్నటి వరకు పనిచేసిన బీఆర్ఎస్ ప్రభుత్వంపై సిపిఎం



ఆధ్వర్యంలోనే ఉద్యమాలు చేశామని, భవిష్యత్తులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ఎర్ర జెండా ఆధ్వర్యంలో పోరాటాలు చేసేందుకు కార్యరూపం చేయడం జరుగుతుందని గుర్తు చేశారు. పేద వాడు పేదవాడిగానే ఉంటున్నాడని, ప్రభుత్వ విద్య పేదలకు, దళితులకు ఉచితంగా అందివ్వాలని సిపిఎం డిమాండ్ చేస్తుందని, పేదవాడికి ఉచిత విద్య, వైద్యం, ఉన్నత చదువులు కావాలనే కోరుకునేది ఒక్క సిపిఎం పార్టీయేనని గుర్తు చేశారు. విద్య వ్యాపారంగా మారిందని, సామాన్యుడు ఇంటర్ చదవాలన్నా లక్షలు ఖర్చు చేయాల్సి వస్తుందని, పేదవాడు ఉన్నత చదువులు చదివేది ఎన్నడని ప్రశ్నించారు. పేద వాడికో వైద్యం, ధనవంతులకు ఓ రకమైన వైద్యం అందిస్తున్నారని ఆదివాసీల పరిస్థితి మరింత దయనీయంగా మారిందని గుర్తు చేశారు. పుచ్చలపల్లి ఆశయ సాధన కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వెస్లికి ఘన స్వాగతం

*తల్లాడ, మే 19, ప్రభాతవార్త*

సిపిఎం సిద్ధాంత కర్త, వ్యవస్థాపకుల్లో ఒకరైన పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర సిపిఎం కార్యదర్శి జాన్‌వెస్లికి కార్యకర్తలు అపూర్వ స్వాగతం పలికారు. సోమవారం రాత్రి కుర్నవల్లిలోని తూర్పులోకారం నుండి దాదాపు వేదిక వద్దకు ఓపెన్ టాప్ వాహనంపై జాన్‌వెస్లితో పాటు మాచర్ల భారతి,



కళ్యాణం వెంకటేశ్వరరావు, నియోజకవర్గ కార్యదర్శి శీలం సత్యనారాయణరెడ్డి, సీనియర్ నేత తాతా భాస్కరరావు ప్రదర్శనలో అగ్రభాగాన ఉండగా మహిళా కార్యకర్తలు కోలాట డప్పులు, ఎర్ర జెండాలు చేతబట్టి ర్యాలీలో పాల్గొన్నారు.



దాదాపు గంటకు పైగా ర్యాలీ కొనసాగింది. మహిళా సంఘంతో పాటు కోలాట మహిళలు ఎర్రచీరలు, టోపీలు ధరించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ర్యాలీకు పార్టీ మండల కార్యదర్శి రామలింగేశ్వరరావు, శీలం ఫకీరమ్మ, నల్లమోతు మోహన్‌రావు, సత్తెనపల్లి నరేష్, షేక్ మస్తాన్, చల్లా నాగేశ్వరరావు నాయకత్వం వహించారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు



*నార్కట్‌పల్లి ప్రభాతవార్త మే 19*

పట్టణ కేంద్రంలోని శ్రీశ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవాలయంలో స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఆలయ కమిటి చైర్మన్ దోసపాటి ప్రసాద్ విశాలాక్ష్మిల ఆధ్వర్యంలో అర్చకుల వేదమంత్రోచ్చరణలమధ్య ఉత్సవాలు ఆద్యంతం ఆధ్యాత్మికతతో భక్తి పారవశ్యంతో కొనసాగినవి.కార్యక్రమాలలో భాగంగా



తెల్లవారుఝామున సుప్రభాత సేవ, నిత్య కైంకర్యాలు, అభిషేకములు,ఉదయం 10గం“లకు విష్ణు, లలిత భజన కార్యక్రమం, ఉదయం 11:30 గం“ నిమిషాలకు వార్షిక బ్రహ్మోత్సవ కళ్యాణ మహోత్సవం,అనంతరం స్వామివారి వాహనసేవ, తీర్థప్రసాద గోష్టి నిర్వహింపబడినవి.పట్టణ ప్రముఖులు యాద వెంకన్న సునిత దంపతుల చేతుల మీదుగా కళ్యాణ మహోత్సవం నిర్వహించారు.ఉత్సవాలలో గ్రామ ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో హాజరయి స్వామి అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు,భక్తులు మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్త వహించాలి

### ఏఓ ఎండి. తాజుద్దీన్

*తల్లాడ, మే 19, ప్రభాతవార్త*



వర్షాకాలం సమీపిస్తున్న తరుణంలో రైతులు నాణ్యమైన విత్తనాల ఎంపికలో జాగ్రత్తలు వహించాలని మండల వ్యవసాయ అధికారి ఎండి. తాజుద్దీన్ సోమవారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. లైసెన్స్ గల డీలర్ల వద్ద నుంచే కొనుగోలు చేయాలని, వ్యవసాయ శాఖ ద్వారా అనుమతి పొందిన అధికారిక డీలర్స్ వద్దనుంచే విత్తనాలు కొనుగోలు చేయాలని, బిల్లు తీసుకోవడం తప్పనిసరి అన్నారు. బిల్లును పంట కాలం పూర్తయేవ్వరకు భద్రపరచుకోవాలని, లైసెన్సు లేని వ్యాపారుల నుండి కొనవద్దని, గ్రామాల్లో తిరుగుతూ విత్తనాలు విక్రయించే, బిల్లులు ఇవ్వని వ్యాపారులను చూసిన వెంటనే వ్యవసాయ అధికారులకు సమాచారమివ్వాలని సూచించారు. బిటి 3 పత్తి విత్తనాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, గడ్డిమందు తట్టుకునే రకాలు అంటూ బిసి 3 విత్తనాలు అమ్ముతున్నా గాని గుర్తించినప్పుడు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు.